ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 96 పేజీలు : 10+4 వెల : 8.00

హైదరాబాద్‌లో బిఎస్‌పి అధినేత్రి మాయావతి 3లో
మణిపూర్ ఘర్షణల్లో 54 మంది మృతి 5లో

# సింహాసనంపై ఛార్లెస్

## అంగరంగ వైభవంగా బ్రిటన్ రాజు పట్టాభిషేకం


వెస్ట్‌మినిస్టర్ అబేలో శనివారం బ్రిటన్ రాజుగా రాజకిరీటాన్ని ధరిస్తున్న కింగ్ ఛార్లెస్3

**రాజమకుటాన్ని ధరించిన మూడో ఛార్లెస్**

**శతాబ్దాలనాటి సింహాసనంపై ఆశీనులైన రాజదంపతులు**

**రాణి కిరీటం ధరించిన ఛార్లెస్ సతీమణి కెమెల్లా**

**దేశవిదేశాల నుంచి 2వేల మందికిపైగా హాజరైన అతిథులు**

**న్యాయపాలన సాగిస్తానని ప్రమాణం చేసిన ఛార్లెస్**

**లండన్, మే 6:** బ్రిటన్ రాజదంపతుల పట్టాభిషేకం అత్యంత ఘనంగా జరిగింది. కింగ్ ఛార్లెస్3 రాజకిరీటాన్ని ధరించి సింహాసనాన్ని అధిష్టించారు. వెస్ట్‌మినిస్టర్ అబ్బేలో జరిగిన ఈ పట్టాభిషేకం వేడుకలు అత్యంతఘనంగాజరిగాయి. బ్రిటన్ సామ్రాజ్యంలో సుమారు 70 ఏళ్ల తర్వాత తొలిపట్టాభిషేకంవ జరిగింది. బ్రిటన్‌రాజుగా ఇప్పటికే అధికారికంగా నియమితులయిన మూడో ఛార్లెస్ సాంప్రదాయాలను అనుసరించి కిరీటాన్ని ధరించారు. రెండువేలమందికిపైగా అతిథులు రాజకుటుంబీకులు, విదేశీప్రముఖలసమక్షంలో కింగ్‌ఛార్లెస్3 సింహాసనాన్ని ≫2


శనివారం బ్రిటన్ రాజుగా కింగ్ ఛార్లెస్3 ప్రమాణం అనంతరం ప్యాలెస్ వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం


శనివారం బెంగళూరులో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మెగా ర్యాలీ

## బెంగళూరులో 26 కి.మీ రోడ్‌షో..

**12 అసెంబ్లీ నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించిన ప్రధాని**

**బెంగళూరు, మే 6:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎన్నికల ప్రచారాలు ఊపందుకున్నాయి. పతాకస్థాయిలో పార్టీలుప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఎవరికి వారు హామీలు కుమ్మరిస్తున్నారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రధాని నరేంద్రమోడీ మెగా రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. శనివారం 26 కిలోమీటర్లమేర రోడ్‌షోను నిర్వహించారు. ఆర్‌బిఐ గ్రౌండ్‌లోని సోమేశ్వర్ భవన్‌నుంచి దక్షిణ బెంగళూరు మల్లేశ్వరం శాంకీచెరువు వరకూ ర్యాలీని నిర్వహించారు. సుమారు మూడు గంటలపాటు ఈరోడ్‌షో కొనసాగింది. దక్షిణ, మధ్యబెంగళూరు ప్రాంతం మొత్తం కవర్‌చేస్తూ ర్యాలీని కొనసాగించారు. సుమారు 12 అసెంబ్లీనియోజకవర్గాలపరిధిలో ఈర్యాలీ నిర్వహించారు. బెంగళూరు సౌత్ ఎంపి తేజస్విసూర్య, బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసిమోహన్‌లు ప్రధాని వెంటన ర్యాలీలోఉన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వాహనంలోప్రధానిమోడీ రోడ్లకిరువైపులా నిలిచిన ప్రజలకు అభివాదంచేస్తూ ముందుకుసాగారు. రోడ్లకిరువైపులా ఉన్న భవనాలపైనుంచి కూడా మోడీ మోడీ, జైభజరంగబలి, ≫2

# నాడు మైగ్రేషన్..

# నేడు ఇరిగేషన్



**పాలమూరులో నీళ్లు రాని నియోజకవర్గం ఉన్నదా?**

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఈ యేడాదిలోనే పూర్తి**

**10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది: మంత్రి కెటిఆర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త:** ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన, అభివృద్ధికి ఎన్నిఅడ్డంకులు సృష్టించిన పట్టించుకోకుండా ముందుకు సాగడమే తమ అభిమతమని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామరావు అన్నారు. అభివృద్ధి తమ కులమని సంక్షేమమే తమ మతమని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. తెలంగాణ వచ్చాక మహబూబ్‌నగర్ దశ దిశ మారిందన్నారు. దివిటిపల్లి వద్ద నేడు శంకుస్థాపన చేసిన అమర్‌రాజా బ్యాటరీ కంపెనీతో ఈ ప్రాంతం రూపురేఖలే మారుతాయన్నారు. గతంలో పాలమూరు అంటే మైగ్రేషన్ గుర్తొచ్చేదని, ఇప్పుడు ఇరిగేషన్ గుర్తొస్తుందన్నారు.ఎటుచూసినా పచ్చని పొలలతో పాలమూరు పచ్చని పైటను కప్పుకున్నట్లుకనిపిస్తుందన్నారు. నాడు కవులు పల్లెపల్లెనా పల్లెలు మొలిచే పాలమూరులోన అంటూ కవితలు రావారని, నేడు అదే కవులు పాలమూరు పచ్చబడ్డదని రాస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీళ్లు రాని నియోజకవర్గం ఏయినా ఉందో చెప్పాన్నారు. ఈఏడాదిలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేస్తే పది లక్షల ఎకరాలకు సాగునీరందుతుందని స్పష్టం చేశారు. ఇంటిజాగా ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పేరిట రూ. 3 లక్షలు డబ్బులు అందజేస్తామన్నారు. ప్రజల హితమే మా అభిమతం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి ఒక్కఛాన్స్ ఇవ్వండని సభలు పెట్టి మరీ అడుగుతున్నారని 55ఏళ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 11 చాన్సెస్ ఇచ్చారు కదా అప్పుడు చేయనోళ్లు ఇప్పుడేం చేస్తారని విమర్శించారు. తెలంగాణలో కుల మతాల పేరుతో చిచ్చుపెట్టేందుకు బిజెపి నేతలు చూస్తున్నారని ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ కోసం ఉద్యోగ సంఘాలు ఏర్పాటు చేసి కొట్లాడిన చరిత్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అని, పాలమూరులో ఇంత అభివృద్ధి చేసిన కూడా విమర్శిస్తూ థర్డ్‌క్లాస్ వెదవల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నేడు పాలమూరు పచ్చబడుతుంటే కొందరు కడుపు మంటతో కండ్లు ఎర్రబడుతుందన్నారు. వలస కూలీలకు ≫2

# నీట్ పరీక్ష నేడే

## మధ్యాహ్నం 2 నుంచి 5.20 గం. వరకు

## రాష్ట్రంలో 70వేల మంది దరఖాస్తు

**24 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ**

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ-2023 పరీక్ష నేడు(ఆదివారం) దేశ వ్యాప్తంగా జరగనుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) పూర్తి చేసింది. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. గంటన్నర ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించనున్నారు. తెలుగుతోపాటు మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో నీట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు వైద్య రంగానికి అనుబంధంగా ఉన్న మొత్తం 10 కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నీట్(యూజీ) పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాలతోపాటు ఇతర దేశాల్లోని 14 నగరాల్లో కలిపి మొత్తం 513 నగరాల్లోనీట్ పరీక్షను నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో మొత్తం ≫2

# ట్రై కమిషనరేట్లలో కొత్త జోన్లు, డివిజన్లు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కీలకంగావున్న హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల రూపురేఖలను మార్చే విధంగా గత జనవ రి నెలలో ఏర్పాటైన నూతన డిసిపి స్థాయి జోన్లు, ఎసిపి స్థాయి డివిజన్లు, పోలీసు స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి సర్కారు శనివారం నాడు జిఒ జారీ చేసింది. ఈ మేరకు హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పాటైన కాలనీల వల్ల పెరిగిన జనాభాను దృష్టిలో వుంచుకుని హైదరాబాద్, సైబరాబాద్‌లలో కొత్తగా రెండేసి శాంతి భద్రతల జోన్లను ఏర్పాటు చేసిన సర్కారు ఇదే సమయంలో రాచకొండ కమిషనరేట్‌లో ఒక శాంతి భద్రతల జోన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ వరకు వస్తే చాలా కాలం క్రితం అనుకున్న సౌత్, ఈస్ట్ జోన్ కల సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఆవిష్కృతమయ్యింది. ఇప్పుడున్న తూర్పు, దక్షిణ మండలాల నుంచి కొన్ని పోలీసు స్టేషన్లను విడదీసి కొత్త జోన్‌ను ఏర్పాటు చేశారు. పాత బస్తీలోని ఐఎస్ సదన్ కేంద్రంగా ఈ జోన్ పనిచేసే వీలుంది. పాతబస్తీలో శాంతి భద్రతల పరంగా ఈ ప్రాంతం ఎంతో ≫2

# రైతు పిలిస్తే వస్తా..

**వారికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తా**

**రైతు గోస కెసిఆర్‌కు తగులుతుంది: పొంగులేటి**

**ఖమ్మంలో పొంగులేటి రైతుభరోసా యాత్ర ఉద్రిక్తం**


ఖమ్మంలో శనివారం నిర్వహించిన రైతుభరోసా యాత్రలో మాజీ ఎంపి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** రాష్ట్రంలో ఏ రైతుకు కష్టం వచ్చినా తాను అక్కడ ఉంటానని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిఅన్నారు. రైతుల పక్షాన జరుగుతున్న ఈ పోరాటంలో ఒక్కఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి అండగానిలుస్తానని అన్నారు. రైతుభరోసా యాత్రకు పొంగులేటి పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగం శనివారం ఖమ్మం తరలివచ్చింది. ఈ క్రమంలో రైతులు, అనుచరులతో కలిసి పొంగులేటి కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ అమ్మకు బువ్వ పెట్టలేనోడు పిన తల్లికి బంగారు గాజులు కొనిస్తానని చెప్పినట్లు కేసీఆర్ మాయమాటలను తెలంగాణ ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేశారని చెప్పారు. రైతుల గోస కేసీఆర్‌కు తగులుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ ఏ రైతుకు కష్టమొచ్చిన తాను అక్కడ ఉంటానని, తన వంతు మద్ధతు అందజేస్తానని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదలా ఉండగా రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు భారీ ర్యాలీగా పొంగులేటి వెళ్లిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు పొంగులేటి అనుచరులను అడ్డుకున్నారు. కలెక్టరేట్ గేట్లను క్లోజ్ చేశారు. అయితే పొంగులేటి అనుచరులు కొందరు గేట్లు తోసుకొని కలెక్టరేట్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులకు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పొంగులేటితో కూడిన ప్రతినిధి బృందాన్ని కలెక్టరేట్‌లోకి అనుమతించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయ్ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, విజయ్‌భాయి, కోటా రాంబాబు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, ఊకంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



**ఆదివాసీల అస్తిత్వానికి**

# ఆర్‌ఎస్‌ఎస్ ముప్పు

**జనగణన సర్వేపత్రంలో ఆదివాసీ పదం చేర్చాలి**

**మేడారం పూజల్లోను హిందూ సంప్రదాయానికి యత్నం**

**ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్**

**భద్రాచలం, ప్రభాతవార్త:** అస్థిత్వ రాజకీయాలు బీఆర్‌ఎస్ చేతిలో ఆయుధంగా మారాయని, హింధుత్వ ఎజెండాతో ఆదివాసీల్లోకి విరుద్ధ భావాలు చూప్పించి ఆదివాసీ అస్థిత్వానికి ఆర్‌ఎస్‌ఎస్ ముప్పుగా పరిణమించిందని ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. జనాభా కుల గణనలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలకు మతంతో సంబంధం లేకుండా ప్రత్యేక కాలమ్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఆదివాసీల్లోకి ప్రవేశించిన విరుద్ధ భావాలను సంఘం, సిద్ధాంతం, సంఘర్షణలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భద్రాచలం సమ్మక్క -సారమ్మల ఫంక్షన్‌హాల్‌లోని అమరవీరులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం - టీఏజీఎస్ మూడో మహాసభలను ఉద్దేశించి బృంధాకరత్ ప్రసంగించారు. హిందుత్వ ఎజెండాతో ఆర్‌ఆర్‌ఎస్ విరుద్ధ భావాలను ఆదివాసీల్లో చూప్పించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం అత్యంత ప్రమాదకరమని, దీనిని పోరాటాలతోనే నియంత్రించాలని సూచించారు. అస్థిత్వ రాజకీయాలు ఆరచేతిలో ఆయుధంగా మారాయని అన్నారు. జార్ఖండ్‌లోని గిరిజనుల మధ్య విభేదాలు, మణిపూర్‌లో గిరిజనులు, ఆదివాసీల మధ్య అనైక్యత, తెలంగాణ లంబాడీ, ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ ఆర్‌ఎస్‌ఎస్ పబ్బం గడుపుతోందని ఆరోపించారు. మేడారం సమ్మక్క, సారక్క జాతరలో ఆదివాసీ సంప్రదాయాన్ని రుపుమాపి హిందూ ఆచార వ్యవహారాలను ముందుకు తెచ్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసీ సంస్కృతికి బదులు హనుమంతుడు, రాముడు, దుర్గ, గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తూ ≫2

## సిసోడియా ప్రభృతులపై అనుబంధ ఛార్జిషీటు

7లో

# మణిపూర్ నుంచి తెలంగాణ విద్యార్థులు వెనక్కి

**250 మంది ఉన్నట్లు గుర్తింపు**

**విమానంలో రప్పించాలని ప్రభుత్వం నిర్ణయం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే6:** హింసాత్మక ఘటనలతో మణిపూర్ అట్టుడుకుతున్నది. ఈనెల 3న చురచందపూర్ జిల్లా టోర్‌బంగ్ ప్రాంతంలో ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ నిర్వహించిన ర్యాలీ హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఈశాన్య రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పటికే ప్రభుత్వం ఐదు రోజుల పాటు ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. హింసాత్మక ఘటనలను నివారించేందుకు పారామిలటరీ బలగాలను సైతం మోహరించింది. అల్లర్లను,ఘర్షణలను కట్టడి చేసేందుకు కనిపిస్తే కాల్చివేతకు గవర్నర్ ఆదేశించారు. ఈ క్రమంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియన ఆందోళనకర పరిస్థితులు ≫2

## తెలంగాణలో మ్యూజిక్ వర్సిటీ

**మంత్రి కెటిఆర్ వెల్లడి**

**ఆహ్వానం అంగీకరించిన ఇళయరాజా**

7లో




పట్టాభిషేక మహోత్సవానికి లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ ప్యాలెస్‌కు డైమండ్ జూబ్లీ స్టేట్ కోచ్‌లో వస్తున్న కింగ్ ఛార్లెస్-3, క్వీన్ కెమిల్లా




బ్రిటన్ రాజు ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, బ్రిటన్ ప్రధాని సునాక్

# సింహాసనంపై ఛార్లెస్

అధిష్టించగా ఆయన సతీమణి కెమిల్లాకు రాణిగా కిరీటం అలంకరించారు. పట్టాభిషేకం కోసం కింగ్‌ఛార్లెస్ దంపతులు సాంప్రదాయంగా వస్తున్న బంగారు పూతచేసిన ప్రత్యేక బగ్గీలో కాకుండా ఆధునీకరించిన డైమండ్ జూబ్లీ స్టేట్‌కోచ్ బగ్గీలో బకింగ్‌హామ్‌ప్యాలెస్‌నుంచి వెస్ట్‌మినిస్టర్ అబేకు చేరారు. ఆ తర్వాత కాంటెర్‌బరీ ఆర్చ్‌బిషప్ తొలుత ఛార్లెస్‌ను పరిచయంచేసారు. అన్నివైపులా కనిపించేలా నాలుగు దిక్కులా రాజుప్రదక్షిణచేస్తున్నట్లు తిరుగుతంటే ఈపరిచయం జరిగింది. అనంతరం చట్టాన్ని కాపాడతానని దయతో న్యాయంతోపాలన కొనసాగిస్తానని ఛార్లెస్‌ప్రమాణం చేసారు. తర్వాత చర్చిఆఫ్ ఇంగ్లండ్‌కు నమ్మకస్థుడైన క్రిస్టియన్‌గా ఉంటానని ఛార్లెస్ రెండోప్రమాణంచేసారు.
ఈ కార్యక్రమం పూర్తయ్యాక సభికులు భగవంతుడు రాజును రక్షించుగాక అంటూ ఆలపించారు. ప్రమాణం ముగియగానే సభలోప్రార్థనలుచేసారు. బ్రిటన్‌ప్రధానిరిషిసునక్ బైబిల్‌లోని కొన్ని పంక్తులను పఠించారు. ఈ సారి పట్టాభిషేకం వేడుకల్లో భిన్న మత విశ్వాసాలకు పెద్దపీట వేస్తున్నట్లు కాంటెర్‌బరీ ఆర్చ్‌బిషప్‌కార్యాలయంఇప్పటికే ప్రకటించింది. ప్రమాణం, ప్రార్థనల తర్వాత 1300వ సంవత్సరంలో కింగ్ ఎడ్వర్డ్ చేయించిన సింహాసనాన్ని కింగ్‌ఛార్లెస్3 అధిష్టించారు. కింది అరలో స్కాట్లాండ్‌నుంచి తెచ్చినపవిత్రరాయిని ఉంచారు. అనంతరం కింగ్‌ఛార్లెస్‌ను జెరూసలెంనుంచి తెచ్చిన పవిత్రనూనెతో అభిషేకించారు. చేతులు, ఛాతీ, తలపై నూనెను రాసారు. ఆదంతాతెరచాటు ప్రక్రియగాముగించారు.
తర్వాత బంగారు తాపడంతోచేసిన మహారాజ గౌన్‌ధరించి సింహాసనంపై కూర్చున్నారు. తర్వాత శిలువతో ఉన్న గోళాకారం బంగారురాజముద్ర రాజదండం ఆర్చ్‌బిషప్ ఆయనకు అందించారు. కుడిచేతినాలుగో వేలుకు ఉంగరం తొడిగిన అనంతరం కిరీటధారణజరిగింది. తర్వాత సభికులంతా గాడ్‌సేవ్‌కింగ్ అంటూ నినాదాలుచేసారు. రాజఖగ్గాన్ని చేతిలోపట్టుకుని ప్రత్యేకంగాచేయించిన సింహాసనంపై ఛార్లెస్ ఆసీనులయ్యారు. రాజు ఆసీనులయిన వెంటనే ఆర్చ్ బిషప్‌తోపాటు యువరాజు ప్రిన్స్ విలియం మోకాళ్లపై వంగి కూర్చుయని రాజుకాళ్లకు చేతిని ఆనించి ఆయన కుడిచేతిని ముద్దాడారు. అనంతరంరాణి కెమిల్లాపై పవిత్రనూనె చల్లి నిరాడంరంగా కిరీటధారణ చేసారు.
కాగా ఈ వేడుకల్లో రాజరికాన్ని వదిలివేసి రాజకుటుంబానికి దూరమైన చార్లెస్3 చిన్నకుమారుడు ప్రిన్స్‌హ్యారీకూడా హాజారయ్యారు. ఈ వేడుకలో తన కుటుంబీకులతోకలిసి నడిచిన హ్యారీ నవ్వుతూ కనిపించారు. ఈకార్యక్రమానికి హ్యారీ ఒంటరిగానే వచ్చారు. భార్య మేఘన్‌మర్కెల్, ఇద్దరుపిల్లలు అమెరికాలోనే ఉన్నారు. హ్యారీకుమారుడు ఆర్కీ ఈరోజు నాలుగోపుట్టినరోజు జరుపుకుంటున్నాడు.

## కొత్త జోన్లు, డివిజన్లు

ముఖ్యమైనది. రెండు వేల దశకంలోనే ఈ జోన్‌ను ఏర్పాటు చేయాల్సి వున్నా అనేకానేక కారణాల వల్ల ఇది వాయిదా పడి ఇప్పటికీ నెరవేరింది. ఈ జోన్ డిసిపి గా తెలంగాణకు చెందిన రాష్ట్ర కేడర్ అధికారి చెన్నూరి రూపేష్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక నగరంలోని రెండవ జోన్ సౌత్, వెస్ట్ జోన్. ఇప్పుడున్న మధ్య, పశ్చి మ మండలాల నుంచి కొన్ని పోలీసు స్టేషన్లను వేరుచేసి కొత్త జోన్‌ను ఏర్పాటు చేశారు. ఈ జోన్ డిసిపిగా కిరణ్ ఖారే బాధ్యతలు నిర్వహిస్తున్నారు, కాగా కొత్తగా ఏరా ్పటైన సౌత్, ఈస్ట్ జోన్‌లో నాలుగు డివిజన్లు 11 పోలీసు స్టేషన్లు, సౌత్ వెస్ట్ జోన్‌లో నాలుగు డివిజన్లు 12 పోలీసు స్టేషన్లను వుండేలా చూశారు. కొత్త జోన్‌ల ఏర్పా టుతో హైదరాబాద్ నగర పోలీసు విభాగంలో శాంతి భద్రతల పరంగా ఇప్పుడున్న ఐదు జోన్లకు బదులు ఏడు జోన్లుగా మారాయి. ఇదే సమయంలో కొత్తగా 10 ఎసిపి డివిజన్లు, దీంతో పాటు 11 శాంతి భద్రతలు, 13 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు కొత్తగా ఏర్పాటయ్యాయి. ఇక సైబరాబాద్ వరకు వస్తే ఈ కమిషనరేట్‌లో కొత్తగా రెండు శా ంతి భద్రతల జోన్‌లు ఏర్పాటయ్యాయి. ఇందులో మొదటిది రాజేంద్రనగర్ డివిజన్ కాగా రెండవది మేడ్చల్ డివిజన్. ఈ రెండు జోన్లకు డిసిపిలుగా నియమితులైన జగ దీశ్వర్ రెడ్డి, గోనే సందీప్‌లు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక రాచకొండ కమిషనరేట్‌లో మహేశ్వరం పేరిట కొత్తగా శాంతి భద్రతల జోన్ ఏర్పాటు కాగా ఈ జోన్ డి సిపిగా చింతమనేని శ్రీనివాస్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాచకొండ కమిషనరేట్‌కు కొత్తగా ట్రాఫిక్ విభాగానికి మరో డిసిపి పోస్టు మంజూరయ్యిం ది. ఇప్పటి వరకు ట్రాఫిక్ విభాగానికి ఒక్క పోస్టు మాత్రమే వుండగా తాజాగా మరో పోస్టు మంజూరవడంతో ఈ సంఖ్య రెండుకు చేరింది. కాగా ఇదే సమయంలో ఈ రెండు కమిషనరేట్ల లోనూ కొత్తగా ఎసిపి డివిజన్లు, శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు ఏర్పాటయ్యాయి.

## విద్యార్థులు వెనక్కి

నెలకొన్నాయి. మరోవైపు అక్కడ హింసాత్మక ఘటనల నేపథ్యంలో తెలంగాణ విద్యార్థులు సైతం బిక్కుబిక్కుమంటూ నెట్టుకు వస్తున్నారు. ఇంఫాల్ నీట్ సహా పలు విద్యాసంస్థల్లో తెలంగాణ విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగుతున్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులంతా గదులకే పరిమితమవ్వాలని పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో తల్లిదండ్రులు పిల్లల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. మణిపూర్‌లో చిక్కుకుపోయియిన తెలంగాణ విద్యార్థులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మణిపూర్‌లో రాష్ట్రానికి సంబంధించిన 250 మంది విద్యార్థులను విమానం ద్వారా రాష్ట్రానికి తరలించనున్నారు. ఆదివారం ఇంఫాల్ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానాన్ని విద్యార్థులను తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు తెలంగాణ సిఎస్ శాంతికుమారి మణిపూర్ సిఎస్‌తో మాట్లాడారు. మణిపూర్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ సమన్వయం చేస్తూ వస్తూన్నారు. ఆదివారం ఉదయం ఇంఫాల్ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానం రానున్నట్లుగా తెలుస్తున్నది. మరోవైపు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను ఏర్పాటు చేసింది.

## ఆదివాసీల అస్తిత్వానికి ఆర్ఎస్ఎస్ ముప్పు

ఆదివాసీలను హిందూ మతరాధకులుగా మార్చే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. జనగణన సర్వే పత్రంలో ఆదివాసీ అనే పదం ఎక్కడా లేదని, జార్ఖండ్ ప్రభుత్వం గిరిజనులు అనే పదాన్ని చేరాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జనగణలో ఆదివాసీ అనే పదం లేకుంటే హిందూ అనే కాలమ్‌లోనే ఆదివాసీలు నమోదు అవుతారని, తద్వారా ఆదివాసీల మధ్య వైరుధ్యం పెంచి వారి ఉనికికే అత్యంత ప్రమాదంలోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జనాభా సర్వే పట్టికలో ఆదివాసీ అనే పదం చేర్చాలని డిమాండ్ చేశారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా టీఏజీఎస్ పోరాటం హర్షనీయమని పేర్కొన్నారు. ఆదివాసీ అధికార మంచ్‌కు 15 రాష్ట్రాల్లో అనుబంధ సంఘాలు ఉన్నట్లు తెలిపారు. మంచ్ ఆధ్వర్యంలో చల్లాచెదురుగా విభజించడానికి ఆదివాసీలను సంఘటితం చేస్తున్నట్లు తెలిపారు. మంచ్‌కు అనుబంధంగా సీఏఆర్‌డీ (కార్డ్) అనే సంస్థను నెలకొల్పి ఆదివాసీ ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వర్గాల గిరిజన సమస్యలపై సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సంఘం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశయాల కోసం అమరులైన వారి స్ఫూర్తితో ముందుకెళ్ళాలని, అందుకు తాము తోడుంటామని హామీ ఇచ్చారు.

**విజయవంతంగా ముగిసిన సభలు**

సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ మహాసభలు శనివారం నాటితో విజయవంతంగా ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల నుండి 260 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరయ్యారు. మహాసభల ప్రారంభానికి ముందు మిడియం బాబురావు ముందుగా టీఏజీఎస్ పతాకాన్ని ఆవిష్కరించి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఆహ్వాన కమిటీ అధ్యక్షులు రవివర్మ కుంజాబొజ్జి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం భీమ్‌రావు, సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. గత మహాసభ నుండి నేటి వరకు మృతిచెందిన అమరవీరులకు మహాసభ సంతాపం ప్రకటించింది. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు ఈ మహాసభలకు సంఘీభావంగా మాట్లాడారు. అధ్యక్ష వర్గం మిడియం బాబురావు, కూసం సచిన్, సున్నం గంగా, నాయకులు కారం పుల్లయ్య, పీ.సోమయ్య, వజ్జా సురేష్, నగేష్, తదితరులు మొత్తం 16 తీర్మాణాలను మహాసభల్లో ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సభల్లో బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, సరియం కోటేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, ఏ.జే.రమేష్, దుగ్గి కృష్ణ, దుబ్బకట్ల లక్ష్మయ్య, ఊకే వీరస్వామి, మడివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:06/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 763443
2nd Prize Rs.7000/- 27795
3rd Prize Rs.3500/-
03329 08338 09850 31739 47451
48259 57844 77704 89914 91079
4th Prize Rs.200/-
0953 3145 3495 3498 4355 5612 5815
7952 9164 9521
5th Prize Rs.100/-
0338 1160 1651 4216 4656 6207 7162
7200 8312 9761
6th Prize Rs.50/-
0207 1794 2989 4341 5886 7467 9158
0217 1933 3112 4409 6273 7652 9310
0308 1991 3158 4489 6465 7727 9486
0480 2015 3551 4550 6540 7728 9493
0497 2035 3585 4632 6695 7838 9651
0705 2095 3713 4680 6716 7857 9672
0727 2167 3731 4804 6742 7867 9847
0741 2441 3785 5010 6960 8163 9875
0769 2459 3802 5117 7013 8430 9924
0907 2543 3805 5302 7062 8438 9936
1069 2588 3827 5421 7156 8486
1085 2615 4021 5513 7179 8491
1371 2682 4222 5672 7255 8495
1695 2755 4233 5840 7273 8697
1733 2801 4262 5842 7284 8755

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 314389
2nd Prize Rs.7000/- 76609
3rd Prize Rs.3500/-
04702 09411 16551 53565 54443
56769 58177 75727 83323 87580
4th Prize Rs.200/-
0857 1199 2268 4256 4561 6433 7350
7527 7596 9890
5th Prize Rs.100/-
0033 0387 0621 1169 1605 5090 5794
7049 8366 8491
6th Prize Rs.50/-
0181 1333 2788 4519 5960 7577 9031
0260 1479 2983 4688 5962 7635 9098
0304 1595 3036 4845 6105 7684 9121
0384 1890 3112 4916 6269 7694 9182
0403 2012 3152 5060 6456 7765 9403
0497 2021 3214 5113 6627 7987 9416
0521 2056 3266 5139 6767 8058 9438
0708 2253 3354 5145 6841 8128 9826
0722 2283 3509 5420 6899 8259 9923
0846 2400 3618 5472 6962 8456 9989
0910 2544 3827 5655 6989 8501
1011 2600 4033 5888 7127 8643
1032 2650 4180 5897 7245 8650
1062 2670 4227 5903 7400 8709
1104 2721 4470 5911 7459 8768

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:06/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 998936
2nd Prize Rs.7000/- 41847
3rd Prize Rs.3500/-
00886 05203 12963 13244 15746
32706 54559 76347 76385 94864
4th Prize Rs.200/-
1240 1842 2563 3093 6706 6914 7285
8545 8591 9261
5th Prize Rs.100/-
0262 0880 0905 1468 2436 5555 5759
6389 6690 9916
6th Prize Rs.50/-
0052 1358 2881 4672 6539 8064 9132
0087 1376 3209 4761 6649 8156 9138
0234 1408 3224 4789 6929 8166 9183
0391 1489 3233 4897 6985 8263 9191
0409 1731 3265 5058 7165 8411 9224
0482 1867 3301 5115 7303 8460 9316
0609 1935 3385 5162 7382 8649 9347
0828 2041 3470 5164 7415 8653 9482
0837 2185 3657 5236 7554 8677 9696
0929 2233 4031 5324 7604 8705 9933
0952 2434 4088 5822 7718 8718
0990 2486 4188 5847 7815 8886
1007 2732 4222 6160 7854 8910
1265 2735 4223 6249 7921 8933
1318 2774 4636 6470 7978 9058

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 845265
2nd Prize Rs.7000/- 63387
3rd Prize Rs.3500/-
23396 34410 52799 52875 60371
61115 74732 76772 81126 98957
4th Prize Rs.200/-
0209 0520 2492 4273 4523 6266 6597
6777 7732 8610
5th Prize Rs.100/-
0705 0912 3894 4675 5175 5812 5864
6837 8201 8757
6th Prize Rs.50/-
0047 1886 3394 5062 6455 7779 9013
0056 1892 3693 5082 6493 7874 9197
0173 2019 3722 5347 6588 7934 9299
0192 2144 3782 5745 6757 7974 9307
0280 2327 3865 5751 6849 8177 9441
0339 2463 3891 5856 6934 8186 9591
0486 2810 4078 5882 6942 8263 9626
0595 2969 4297 5901 7076 8320 9733
0981 2995 4496 5929 7142 8372 9805
1011 3154 4616 5941 7269 8581 9959
1351 3171 4638 5946 7526 8632
1372 3176 4654 6079 7570 8668
1508 3258 4779 6161 7618 8669
1621 3306 4789 6239 7634 8839
1783 3364 4805 6289 7778 8849

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:06/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 249847
2nd Prize Rs.7000/- 21251
3rd Prize Rs.3500/-
04748 06704 07435 14698 19145
24688 26835 38797 52188 75632
4th Prize Rs.200/-
1220 2181 2578 3233 3580 3748 4414
6788 8342 9527
5th Prize Rs.100/-
3202 3434 4197 4272 5488 7714 7910
8550 8562 8921
6th Prize Rs.50/-
0038 1662 2588 4489 6430 7421 8833
0323 1738 2848 4618 6472 7423 8861
0440 1821 2916 4654 6517 7426 8960
0457 1855 2962 4685 6532 7828 8987
0473 1881 2990 4690 6644 7853 9009
0480 1934 3078 4773 6908 7858 9314
0623 1958 3175 4884 6953 7938 9557
0837 2044 3578 4984 6965 7996 9568
0984 2183 3620 5068 7132 8079 9581
0998 2256 3641 5124 7158 8233 9593
1183 2297 3796 5316 7182 8332
1227 2377 3797 5510 7216 8370
1336 2420 3970 5521 7282 8647
1363 2489 3984 5594 7371 8664
1409 2562 4468 6148 7413 8726

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 627998
2nd Prize Rs.7000/- 10536
3rd Prize Rs.3500/-
25980 39922 45845 49457 50131
52216 69539 75222 86655 96394
4th Prize Rs.200/-
0558 1353 1506 2003 5954 5993 6152
6165 7909 8226
5th Prize Rs.100/-
1566 1850 3620 3748 4370 4479 5487
8773 9752 9885
6th Prize Rs.50/-
0035 1251 3501 4478 6593 7920 9298
0088 1296 3589 4575 6620 8124 9373
0120 1316 3593 5139 6798 8158 9413
0138 1516 3594 5245 6843 8231 9504
0394 1562 3600 5440 6914 8314 9538
0523 2146 3650 5504 7065 8386 9643
0650 2283 3685 5532 7212 8468 9770
0656 2611 3778 5850 7239 8639 9826
0738 2789 3901 5920 7439 8645 9918
0790 2928 3918 6016 7531 8701 9936
0887 3146 4181 6203 7553 8821
0908 3262 4373 6245 7589 8861
1003 3361 4377 6449 7668 9031
1028 3392 4417 6460 7690 9103
1173 3446 4429 6511 7740 9283

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:06/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 428941
2nd Prize Rs.7000/- 05853
3rd Prize Rs.3500/-
06201 24724 31546 33298 36321
46181 72151 79438 82386 83566
4th Prize Rs.200/-
0294 0621 0699 4737 5003 7085 7152
7692 8308 9523
5th Prize Rs.100/-
0332 0528 0978 1216 1580 1726 4300
6111 9691 9955
6th Prize Rs.50/-
0053 2054 3659 5002 5808 6989 8957
0241 2071 3701 5032 5874 7031 9075
0277 2147 3810 5034 6046 7095 9163
0316 2178 3849 5046 6151 7105 9232
0322 2297 3860 5146 6195 7233 9440
0539 2322 3871 5157 6335 7389 9512
0594 2338 3873 5278 6571 7608 9591
0630 2361 4015 5339 6583 7788 9878
0962 2510 4628 5365 6618 7913 9915
1139 2725 4647 5390 6743 8095 9988
1339 3003 4788 5397 6783 8100
1401 3040 4850 5509 6833 8199
1481 3082 4909 5629 6863 8603
1780 3287 4932 5688 6951 8607
1820 3657 4969 5691 6973 8748

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 746226
2nd Prize Rs.7000/- 89727
3rd Prize Rs.3500/-
18776 29616 38943 39758 40355
45786 47726 69428 96804 97251
4th Prize Rs.200/-
1960 2330 3052 3096 4640 4952 6647
8116 9938 9975
5th Prize Rs.100/-
1876 2044 3405 3842 7466 7990 8048
8134 9343 9533
6th Prize Rs.50/-
0374 1537 3250 4655 5656 7609 8782
0385 1734 3284 4680 6049 7641 8840
0461 1777 3349 4690 6084 7678 8907
0710 1845 3660 4755 6095 7698 8915
0737 1977 3701 4793 6250 7776 9012
0818 1982 3826 4810 6392 7807 9217
0834 2085 3887 4841 6684 7941 9286
0848 2114 3999 4957 6895 8021 9327
0911 2130 4007 4991 6940 8140 9632
1028 2172 4128 5147 6956 8223 9852
1330 2462 4181 5215 7111 8331
1353 2534 4185 5459 7307 8568
1396 2610 4186 5488 7347 8587
1510 2815 4280 5518 7477 8643
1529 2834 4490 5539 7481 8690

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:06/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 137781
2nd Prize Rs.7000/- 29665
3rd Prize Rs.3500/-
03924 18279 25390 33093 39013
44262 60408 76205 78462 96614
4th Prize Rs.200/-
1148 1360 1734 2074 4839 6394 6589
6724 6877 9921
5th Prize Rs.100/-
0749 1036 2435 3397 3662 4832 7889
8514 9625 9750
6th Prize Rs.50/-
0132 2339 3810 5162 6352 7824 9230
0231 2369 3904 5167 6353 7849 9261
0407 2376 3995 5171 6538 8329 9419
0551 2416 4040 5215 6723 8377 9456
0569 2431 4182 5273 6967 8430 9585
0700 2495 4365 5449 7095 8441 9647
0936 2592 4406 5470 7100 8461 9685
0986 2700 4709 5486 7184 8630 9720
1027 2746 4729 5552 7473 8704 9807
1052 3008 4739 5777 7481 8734 9967
1065 3055 4871 5845 7647 8786
1220 3059 4897 5859 7731 8998
1531 3161 4940 5897 7737 9019
1810 3352 5036 5902 7768 9188
1813 3747 5096 6267 7769 9218

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 335439
2nd Prize Rs.7000/- 53868
3rd Prize Rs.3500/-
06171 14805 33029 38023 38984
56288 58221 60524 77562 83128
4th Prize Rs.200/-
0064 0291 2879 3257 3646 8363 8772
9327 9372 9516
5th Prize Rs.100/-
0175 0689 1131 1297 2058 6043 7284
7383 8302 8330
6th Prize Rs.50/-
0173 2460 3754 5274 6768 7625 8846
0196 2507 3841 5370 6866 7643 8852
0238 2522 3918 5424 6902 7720 9020
0474 2555 4214 5527 6927 7755 9034
0736 2621 4289 5563 6938 7807 9070
0777 2820 4398 5623 6942 7852 9164
1078 3056 4438 5653 7079 7884 9314
1412 3079 4583 5733 7139 8088 9358
1506 3450 4807 5854 7156 8350 9899
1545 3494 4854 5946 7333 8401 9963
2207 3499 5023 6188 7431 8568
2274 3507 5035 6223 7464 8649
2348 3540 5103 6377 7600 8703
2432 3555 5161 6476 7619 8724
2435 3653 5184 6618 7620 8825

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:06/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 761112
2nd Prize Rs.7000/- 37948
3rd Prize Rs.3500/-
15743 26111 26858 37330 48620
59437 61338 72720 83311 83900
4th Prize Rs.200/-
0902 2186 2554 2737 3243 3534 5056
8246 8804 9174
5th Prize Rs.100/-
0779 1218 1661 1805 3695 4708 4812
5293 6378 9119
6th Prize Rs.50/-
0097 2001 3226 4059 5729 7187 8633
0291 2045 3324 4089 5828 7297 8680
0337 2067 3369 4120 5942 7300 8953
0388 2198 3375 4314 6279 7549 9016
0407 2229 3389 4887 6285 7697 9279
0435 2358 3610 4889 6413 7828 9341
0581 2368 3611 4969 6472 7863 9531
0586 2414 3622 5159 6500 7916 9533
0769 2605 3664 5346 6604 7999 9714
0858 2660 3709 5347 6691 8283 9725
0883 2689 3721 5433 6751 8322
0915 2865 3775 5443 6950 8451
1034 2969 3782 5508 7029 8481
1121 3076 3875 5546 7037 8486
1203 3200 4051 5721 7160 8539

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 647330
2nd Prize Rs.7000/- 69171
3rd Prize Rs.3500/-
14321 25185 36491 47968 58252
69497 69997 71749 82160 93415
4th Prize Rs.200/-
0218 0297 1503 1742 2754 5033 6965
7816 8582 8842
5th Prize Rs.100/-
0913 1216 1263 2890 5625 6592 8608
8886 9452 9611
6th Prize Rs.50/-
0086 1604 3386 4871 6290 7929 9031
0143 1812 3435 5026 6438 7941 9204
0264 1818 3507 5235 6528 7950 9302
0276 1920 3509 5316 6855 8066 9359
0333 1947 3946 5428 6858 8083 9408
0434 2124 3958 5431 6876 8191 9520
0464 2384 3985 5586 6939 8251 9548
0707 2706 3992 5665 7134 8301 9570
0837 2842 4019 5725 7336 8333 9791
0893 2897 4278 5746 7371 8394 9903
0902 2940 4287 5785 7479 8417
0914 2998 4508 5887 7547 8449
1004 3016 4777 5967 7783 8590
1287 3139 4802 6033 7859 8711
1433 3155 4863 6097 7885 8982

# ప్రధాని మెగా ర్యాలీ!

భారత్‌మాతాకి జై నినాదాలుమిన్నంటాయి. అనేక ప్రాంతాల్లో మోడీ ర్యాలీ ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. కొన్ని ప్రాంతాల్లోప్రజలు మోడీ ర్యాలీపైకి పువ్వులు వెదజల్లారు. ప్రధానిసైతం తిరిగి తనపైకి వచ్చిన పూలదండలనుప్రజలపైకి విసిరి వారి అభిమానాన్ని చూరగొన్నారు. రోడ్‌షో సజావుగా సాగేందుకు వీలుగా భారీ ఏర్పాట్లుచేసారు. ముందు బారికేడ్లు దాటి ప్రజలు ముందుకురాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసారు. 28 కిలోమీటర్లమేర జరిగినపర్యటన మొత్తం కాషాయం మయం అయింది. బిజెపి పతాకాలు ఎక్కడచూసినా వేలాదిగాకనిపించాయి. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు కూడా కాషాయం కండువాలు, టోపీలు ధరించి కనిపించారు. కాషాయం జెండాలుచేతబట్టారు. వాటిపై హనుమాన్ ముఖచిత్రం ఉన్న జెండాలేప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక బృందాలుకూడా ముఖ్యకూడళ్లలోప్రదర్శనలు ఇచ్చారు. ప్రధానిమోడీకి స్వాగతం పలికేందుకు వీలుగా పౌరకార్మిక పేరిట మహిళా బృందాలు ప్రధానికి స్వాగతం పలికేందుకు అక్కడక్కడా గుమికూడారు. కెంపెగౌడ విగ్రహంనుంచి ట్రినిటి సర్కిల్‌వరకూ కూడా ఆదివారం పదికిలోమీటర్లమేర మరో రోడ్‌షోనిర్వహించేందుకునిర్ణయించారు. ఆదివారం నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుండటంతో బిజెపి ప్రధానిమోడీ పర్యటనను కుదించారు. బెంగళూరులో రెండురోజుల రోడ్‌షోను కుదించారు. ఏడవ తేదీ కొద్దిపాటిదూరం మాత్రమే ఏర్పాటుచేసారు. అంతకుముందు ఎనిమిది గంటలపాటుశనివారంనిర్వహించేందుకునిర్ణయించారు. ఇపుడు రెండు పార్ట్‌లుగా కుదించారు. శని, ఆదివారాల్లో రోడ్‌షోలు నిర్వహించేవిధంగా పర్యటన షెడ్యూలును మార్చారు.

## నాడు మైగ్రేషన్.. నేడు ఇరిగేషన్

ప్రసిద్ధి గాంచిన పాలమూరు జిల్లాకు నేడు ఇతర రాష్ట్రాల నుంచే వలసలు వస్తున్నారని. దీనికి కారణం ఎవరు కెసిఆర్ కాదా అని చెప్పారు. 2014 పూర్వం రెండు వారాలకు ఒకసారి మహబూబ్‌నగర్ పట్టణంలో తాగునీరు వచ్చేదని, తెలంగాణ వచ్చాక 930 కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్న మాట నిజం కాదా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.
ఇంకో పార్టీ మోడీ దేవుడన్న అంటూ చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఎందుకు దేవుడో చెప్పాలన్నారు. డేటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయనందుకా, సిలిండర్ ధర రూ. 400ల నుండి 1200లకు చేసినందుకా చెప్పాలన్నారు. పేదల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ ఎందుకు చేయలేదు చెప్పాలన్నారు. మోడీ హయాంలో ఆదాని ఆదాయం మాత్రం రెట్టింపు అయిందని ప్రపంచ కుబేరుల్లోనే టాప్ స్థానంలో నిలిచారని విమర్శించారు. ప్రపంచ కుబేరుల్లో 603 స్థానంలో ఉన్న ఆదాని నేటి రెండవ స్థానానికి ఎలా వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల హితమే తమ అభిమతంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.
మహబూబ్‌నగర్ బహిరంగ సభలో ప్రతిపక్ష నేతలపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫైర్ 14రోజులకు ఒకసారి తాగునీరు, కేవలం 6 గంటల కరెంటు, వసతులు లేని పాఠశాలలు, ఉపాధి అవకాశాలే లేక బతుకు దెరువు కోసం ముంబై వలసలు పట్టించుకునే పరిస్థితి లేని కులవృత్తులు, ఎండిన పొలాలు ఓ వైపు, అన్నదాతల ఆవేదనలు ఒకవైపు అన్నట్లుగా సమైక్య రాష్ట్రంలో పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు అన్ని రంగాల్లో బాగుపడి ముందుకు సాగుతుంటే ఓర్వలేక ప్రతిపక్షాల నాయకులు కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి కెటిఆర్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్లుగా తాగడానికి నీళ్లు ఇవ్వలేదని, ఇప్పుడు అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని, మత కలహాలతో రెచ్చగొట్టి పరిస్థితి ఉద్రిక్తంగా మారి గొడవలు జరగాలని ఓ దుర్మార్గుడు వచ్చి పనికిమాలిన ప్రసంగాలు చేస్తున్నాడని విమర్శించారు. హిందువులు, పూజారులు, దేవాలయాల కోసం ఏ మాత్రం మంచి చేయని ఆ దుర్మార్గుడు మత కలహాలను సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. గత 70 ఏళ్లుగా వాళ్లే పరిపాలించారని, వారి తల్లిదండ్రులు, తాతలు, ముత్తాతలు వాళ్ల చేతుల్లోనే అధికారం ఉంచుకున్నారని ఇప్పుడు పార్టీలు మారి మళ్లీ మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని, ఇన్నాళ్లుగా ప్రజలను మోసం చేసి ఇప్పుడు ప్రేమ వలకబోస్తున్నారని అన్నారు.

**బ్లాక్ మెయిల్ చేయడం అతడి ప్రవృత్తి...**

ఇంకొకడు పెద్ద సంపన్నుడని భావిస్తాడని, ఆర్టీఐ ద్వారా బ్లాక్‌మెయిల్ చేయడం అతడి ప్రవృత్తి అని, ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు సృష్టించుకుని రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నాడని తెలిపారు. పుట్టుక నుంచే తామే అతిపెద్ద సంపన్నులం అన్నట్లుగా వారి వ్యవహారం కనిపిస్తుందన్నారు. రాజకీయ అవసరాల కోసం ఆ నీచుడు రెడ్డి సోదరులను కూడా వాడుకున్నాడని విమర్శించారు. ఎస్సీలు, బిసిలు అగ్రవర్ణాలు అనే తేడాలేకుండా అందరిని వాడుకుని రాజకీయంగా వాళ్లు పైకి వచ్చారన్నారు. నోటికి అడ్డు అదుపు లేకుండా వాడు వీడు అని మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఆంధ్రోళ్ల మోచేతి నీళ్లు తాగి పెరిగినోడని, వాడు ఒక దెబ్బ కొడితే 10 సార్లు గొట్టే దమ్ము ధైర్యం తమకు ఉందన్నారు. దుర్మార్గంగా మ కుటుంబంపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నాడన్నారు. అరేయ్‌బిడ్డా మా కుటుంబం గురించి తెలుసుకో అని మంత్రి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసుల తుపాకీ గుళ్లకు ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తన తండ్రి గాయపడ్డారని, ఆయన క్రమశిక్షణతో తాము పెరిగామని, నీలా అల్లరి చిల్లరగా పెరగలేదన్నారు. తమపై ఉన్నవి లేనివి మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు.

**అణగారిన వర్గాలు రాజకీయాలకు పనికిరారారా..?**

బిసిలు, ఎస్సీ, ఎస్టీలు రాజకీయానికి పనికి రారని, వీళ్లు వారి వారి వృత్తులు చేసుకుని బతకాల్సిందే అని రాజకీయం చేయాలన్నా మేమే, పార్టీలు నడపాలన్నా మేమే అని ఇదే దుర్మార్గుడు ఇక వేదికపై మాట్లాడి అణగారిన వర్గాలను అవమానించాడని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. మల్కాజ్‌గిరిలో నీ పప్పులు ఉడుకుతాయి కానీ ఇక్కడ కాదని ఆయన అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితం అన్నారు. కుల మతాలకతీతంగా అందరూ కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయనను తమ సొంత బిడ్డగా భావిస్తారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పులి కడుపున పులే పుడుతుందని కెటిఆర్ అందుకు నిదర్శనమన్నారు. పదివేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించే కంపెనీని మంత్రి కెటిఆర్ మన జిల్లాకు కేటాయించారని తెలిపారు. 8 రాష్ట్రాలు పోటీపడిన అమర్‌రాజా పరిశ్రమను మహబూబ్‌నగర్‌కు తీసుకువచ్చారని అన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధిని ఓర్వలేని దుర్మార్గులు లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్లు స్వర్ణసుధాకర్‌రెడ్డి, సరిత, వనజ, కార్పోరేషన్ ఛైర్మన్లు సాయిచంద్, గెల్ల శ్రీనివాస్ యాదవ్, వాల్యానాయక్, ఇంతియాజ్, ఆంజనేయగౌడ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మన్లు కెసి నరసింహులు, బస్వరాజ్‌గౌడ్, దోరేపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

7-5-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి
విదియ రా.08-50; అనూరాధ రా.09-07
వర్జ్యం రా.2-31 ల 04-03
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణం లాభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** గృహ/భూమి కొనుగోలు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు స్థానచలనం.

**కన్య:** వృథా ఖర్చులుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**తుల:** విద్యార్థులకు విజయం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**ధనుస్సు:** వ్యాపారులకు పోటీ అధికం. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ధన లాభం.

**మకరం:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్యం బాగుంటుంది.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**మీనం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పరీక్ష నేడే

24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా నీట్‌కు 20,87,449 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 70వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. గత ఏడాది రాష్ట్రంలో 61,207 మంది నీట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 ప్రభుత్వ, 24 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లకు అవకాశం ఉంది. నీట్ పరీక్ష ముగిసి.. ఫలితాలు వెలువడే సమయానికి మరికొన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. వాటిలో కూడా ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలోనే అడ్మిషన్లను తీసుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.



పార్థివదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి గంగుల తదితరులు

## ఆర్మీ జవాన్ అనిల్‌కు కన్నీటి వీడ్కోలు

### సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

### నివాళులర్పించిన మంత్రి గంగుల, వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, మే 6, ప్రభాతవార్త:** ఆర్మీ జవాన్ పబ్బాల అనిల్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. రెండు రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రమాద సంఘటనలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అనిల్ మృతి చెందిన సంగతి తెలిసిందే. అనిల్ పార్థివదేహం శనివారం స్వగ్రామానికి తెచ్చారు. అనిల్ పార్థివదేహం రాగానే కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కంట తడిపెట్టారు. జై జైవాన్ అనే నినాదాలతో మారుమోగింది. అనిల్ పార్థివ దేహానికి రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ఖ్యానాయక్, ఆర్‌డిఓ పవన్‌కుమార్, ఆర్మీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అమరుడు అనిల్ అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అమర జవాన్ పబ్బాల అనిల్ అమరహే అంటూ నినదించారు.

## నేడు బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రాక

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సాల్ ఈనెల 7వ తేదిన రాష్ట్రానికి వస్తున్నారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 7వ తేదిన నల్గొండ పార్లమెంటు సమావేశం, ఈనెల 8న చేవెళ్ల, హైదరాబాద్ పార్లమెంటు సమావేశాలలో పాల్గొంటాని తెలిపారు. అదే విధంగా కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల మే 8,9 తేదీలలో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ - కొమురంభీం జిల్లాలలో పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా పర్యటిస్తారన్నారు.

## గ్రూప్-4 అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్

### 9 నుంచి 15 వరకు అవకాశం

### ఒకసారే అవకాశమని ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్-4 ఉద్యోగాల భర్తీ కోసం జారీ చేసిన గ్రూప్-4 నోటిఫికేషన్‌లో అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్‌ను కల్పిస్తూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. అభ్యర్థులు తమ వివరాల్లోని తప్పులను సరిచేసుకోవడానికి ఈ నెల 9 నుంచి 15 వరకు అవకాశం కల్పించినట్టు కమిషన్ కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఒకసారి మాత్రమే ఎడిట్ ఆప్షన్ కల్పిస్తున్నట్టు స్పష్టం చేశారు. పరీక్షను తెలుగు/ఇంగ్లీష్.. ఉర్దూ/ఇంగ్లీష్ ద్విభాషల్లో ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇందులో తెలుగులో కాకుండా.. ఉర్దూ భాషలో కావాలంటే ప్రస్తుతం ఇస్తున్న ఎడిట్ ఆప్షన్‌లో భాగంగానే అభ్యర్థులు స్పష్టం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థుల పేరుతోపాటు.. పుట్టిన తేది, ఇతర వివరాల్లో ఏదైనా తప్పులు ఉంటే.. వాటిని సరి చేసుకోవాలని పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసిన గ్రూప్-4లో 8180 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. వాటి కోసం 9,51,321 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-4 పరీక్షను జులై 1న నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### జాతీయ ఆదివాసి సెల్ వైస్‌ప్రెసిడెంట్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని జాతీయ ఆదివాసి సెల్ వైస్ ప్రసిడెంట్ బెల్లయ్యనాయక్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కర్నాటక ప్రచారం తాను పాల్గొన్నానని, అన్ని సర్వేలు హస్తానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. హావేలీ నియోజకవర్గానికి ఇంచార్జిగా ఉండి ప్రచారం చేశార న్నారు. అమిత్‌షా, మోడీ రెండుసార్లు సభకు ప్లాన్‌కు చేసుకుని రద్దు చేసుకున్నారన్నారు. తెలంగాణ నేతలు చాలా మందిన రపచారం చేశారన్నారు. కర్నాటక ఎన్నికల ప్రచారం ముగిసి గంటల్లోనే తెలంగాణలో ప్రచారం మొదలు కానుందన్నారు. ప్రియాంకగాంధీ హైదరాబాద్‌కు వస్తున్నారన్నారు. తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. మోడికి అనుకూలమైన మీడియా బిజెపి గెలుస్తుందని చెప్తుందన్నారు. మోడి ఏం చేయలేక ఏడుస్తున్నారన్నారు. రెజర్లపై చైర్మన్ లైంగిక వేదింపులకు పాల్పడుతున్నారని, ఏడుస్తున్నా చర్యలు తీసుకోలేని దద్దమ్మలు అన్నారు. విభజన హామీలను అమలు చేయలేని బలహీన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు ఉద్యోగాల భర్తీ కూడా సక్రమంగా చేయలేని వ్యక్తి అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు కానీ, మహారాష్ట్ర యువకుడికి ఉద్యోగం కెసిఆర్ ఎట్లా ఇచ్చావని ప్రశ్నించారు.

# సైబరాబాద్ పోలీసులకు చిక్కిన అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా

### ● గోవా నుంచి నైజీరియన్ స్మగ్లర్ల ద్వారా తెప్పించి హైదరాబాద్‌లో అమ్మకాలు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** సైబరాబాద్ పోలీసులు అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠాను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కోటీ 33 లక్షల రూపాయల విలువచేసే 302 గ్రాముల కొకైన్‌తో పాటు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీపెన్ రవీంద్ర శనివారం మీడియాకు వె ల్లడించారు. ఎపిలోని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చింతా రాకేష్ రోషన్ (35) చాలా కాలం క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి చిన్నాచితక వ్యాపారాలు చేసి న ష్ట పోవడంతో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేయసాగాడు. మొదట గంజాయి సహా పలురకాల మాదకద్రవ్యాలకు బానిసగా మారిన ఇతను ఆ తరువాత నేరుగా స్మగ్లింగ్‌కు అలవాటుపడ్డాడు. గోవాలో మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేసే నైజీరియన్ల విక్టర్ చుక్వు, గాబ్రియల్ ఊరఫ్ పెటిట్ అనే అంతర్జాతీయ స్మగర్లతో నేరుగా చేతులు కలిపి వారి వద్ద నుంచి కొకైన్‌ను ఒక గ్రామును ఏడు వేల రూపాయలకు కొనేవాడు. ఆ తరువాత దీనిని హైదరాబాద్‌కు తరలించి 18 వేల రూపాయలకు అమ్మేవాడు. కాగా ఇతని ముఠాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన మరికొందరు స్మగ్లర్లు వున్నారు. వీరంతా గతంలో పలు వ్యాపారాలు చేసి నష్టపోయిన వారు కావడం గమనార్హం. వీరిని తన వద్ద ఏజెంట్లుగా నియమించుకున్న రాకేష్ రోషన్ ఒక పథకం ప్రకారం కొకైన్‌ను స్మగ్లింగ్ చేసేవాడు. ఈ ముఠాలోని నైజీరియన్ల సహా ఇంకొందరు కొకైన్‌ను నింపిన క్యాప్సుల్ స ను కొన్నింటిని మింగుతారు. ఈ క్యాప్సుల్స్ కడుపులో జీర్ణం కాకుండా వుండేందుకు వాటిపై ఒకరకమైన రసాయనం కలిగిన ప్లాస్టిక్ పూత పూస్తారు. దీంతో ఈ క్యా ప్సుల్స్ కడుపులో వున్నా జీర్ణం కావు. కాగా వీటిని మింగిన నేరగాళ్లు ఆ తరువాత తమ నిర్ణీత వ్యవధిలో తమ గమ్యస్థానాలకు చేరుకున్న తరువాత బాత్‌రూంలో ప్ర త్యేక ఏర్పాట్ల ద్వారా మల విసర్జన చేస్తారు. ఈ సమయంలో కడుపులో వున్న కొకైన్ క్యాప్సుల్స్ మల ద్వారం ద్వారా బయటకు వస్తాయి. అనంతరం ఈ క్యాప్సుల్స్ ను వేరుచేసి శుభ్రం చేసి, అందులో వున్న కొకైన్‌ను వెలికితీసి, చిన్నపాటి ప్లాస్టిక్ సంచుల్లో వుంచి తమకు నమ్మకంగా వుండే వారికి విక్రయిస్తారు. కాగా ఈ ముఠా గురిం చి మాదాపూర్ ఎస్‌ఓటి డిసిపి రషీద్ నేతృత్వంలోని పోలీసు బృందం సమాచారం సేకరించి నిఘా వుంచగా శుక్రవారం రాత్రి ముఠా నాయకుడు రాకేష్ రోషన్ సహా ఎపిలోని నెల్లూరుకు చెందిన గజ్జల శ్రీనివాస్ రెడ్డి (38), హైదరాబాద్ వాసి సూర్యప్రకాష్ నైజీరియాకు చెందిన విక్టర్ చుక్వులు దొరికిపోయారు. ఈ ముఠాకు చెందిన నైజీరియన్ పెటిట్‌తో పాటు మరికొందరు పరారీలో వున్నారు. కాగా పట్టుబడ్డ నేరగాళ్ల నుంచి కోటీ 33 లక్షల రూపాయల విలువ చేసే కొకైన్‌తో పాటు ఒక వేయింగ్ యంత్రం, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. సినిమా తరహాలో మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను పట్టుకున్న ఎస్‌ఓటి బృందాన్ని కమిషనర్ స్టీ పెన్ రవీంద్ర అభినందించారు. కాగా ఈ ముఠా తమ వ్యాపారం అంతా వాట్సాప్ ద్వారా చేసేదని తేలింది. వీరి వద్ద నుంచి అనేక మంది మాదకద్రవ్యాలను కొన్న ట్లు కూడా తేలింది. ఇందులో కొందరు ప్రముఖులు కూడా వున్నట్లు తేలింది. వీరి గురించి ఆరా తీస్తున్నామని స్టీపెన్ రవీంద్ర తెలిపారు. ఈ కేసులో మాదకద్రవ్యాల ను కొని వాడిన వారిని కూడా అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటి డిసిపి రషీద్‌తో పాటు అదనపు డిసిపి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న కొకైన్‌ను మీడియాకు చూపుతున్న సైబరాబాద్ కమిషనర్ స్టీపెన్ రవీంద్ర

తెలంగాణ ప్రభుత్వం
ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ విభాగం
ESI హాస్పిటల్, రామచంద్రాపురం, సంగారెడ్డి
వేలం ప్రకటన
నెం.551/1/ESI/HL/RCP/2023, తేది: 04.05.2023
16.05.2023 ఉ.11.30 గం. వద్ద, ఆసుపత్రి ప్రాంగణంలో, పనికిరాని స్టీల్ మంచాలు, బెడ్ సైడ్ లాకర్‌లు, స్ట్రెచ్చర్‌లు వీల్ చైర్స్, పాత సామగ్రి పరికరాలు, ఇతర వస్తువులు సర్జికల్ ఆర్టికల్స్ వంటి హాస్పిటల్ యొక్క వ్యర్థ పదార్థ సామగ్రి అమ్మకానికి బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. తదుపరి వివరాలను కార్యాలయం నుండి పొందవచ్చును.
సం/- మెడికల్ సూపరింటెండెంట్
DIPR.No.293-DP/CL/Advt/1/2023-24, తేది: 06.05.2023

## ధరణి లోపాలను సవరించాలని హైకోర్టు ఆదేశించినా

# ప్రభుత్వంలో చలనం లేదు

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ధరణిలో ఉన్న లోపాలను సవరించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తుందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌లతో కలిసి మాట్లాడారు. రైతుల పేరుతో బిఆర్‌ఎస్ పార్టీ రాజకీయం చేస్తుందని, రైతులకు న్యాయం చేయడం లేదన్నారు. ధరణికి సంబంధించి లోపాలపై చీఫ్ సెక్రటరీని కలిసి వినత్రి పత్రం అందించినట్లు తెలిపారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత భట్టి విక్రమార్కతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపిలు కలిసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారన్నారు. హైకోర్టులో ధణని లోపాలపై మేము కేసు వేసామన్నారు. హైకోర్టులో కేసు విచారణ జరిగి ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కోర్టు 15 రోజుల సమయం ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ ఎమర్జెనీ ప్రకటించాలన్నారు. వర్షాలతో పంటలు, ధాన్యం తీవ్రంగా నష్టపోయిందన్నారు. తడిసిన ధాన్యం పంటలను వెంటనే కొనుగోలు చేయాలన్నారు. నష్టపోయిన రైతులకు తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

## దొరకు రాష్ట్ర రైతుల కష్టాలు కనిపించడం లేదా?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** మన రాష్ట్ర రైతుల కష్టాలు దొరకు కనిపించడం లేదా? అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. శనివారం ఈ మేరకు ట్వీట్ చేశారు. తడిసిన వడ్లుకొంటామని చెప్పిన దొరగారు, కాంటాలు ఎప్పుడు వస్తారో సమాధానం చెప్పాలన్నారు. వడ్లకు మొలకలు వచ్చి రైతన్నలు రోధిస్తున్నారన్నారు. వడ్లు ఎప్పుడు కొంటారో తెలియక, కటిక చీకట్లోనే కావలా కాస్తుంటే కించింత సోయి కూడా లేదన్నారు. ఒక పక్క వానలు పడుతున్నా, కొనుగోలు సెంటర్లు తెరవడం లేదన్నారు. ఇదే అదనుగా మిల్లర్లు కోతలు పెట్టి కాంటాలు వేస్తున్నారన్నారు. దొరకు జాతీయ రాజకీయాలే ముఖ్యం అన్నారు. మహా రాష్ట్ర రైతులకు మాయ మాటలు చెప్పి కండువాలు కప్పే కెసిఆర్‌కు మన రాష్ట్ర రైతుల కష్టాలు కనిపించడం లేదన్నారు. ఇకమైనా మేలుకో దొరఅంటూ ట్వీట్ చేశారు. తడిన వడ్లు కొనడం తో పాటు ఎకరానికి రూ.30వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిఎస్పీ చీఫ్ మాయావతికి ఘన స్వాగతం



బేగంపేట విమానాశ్రయంలో బిఎస్పీ అధినేత మాయావతికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (బేగంపేట) మే 6, ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ అధినేత కుమారి మాయావతికి శనివారం బేగంపేట విమానాశ్రయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది.

సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం జరగనున్న తెలంగాణ భరోసా సభలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి శనివారం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో దిగిన ఆమెకు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్వాగతం లభించింది. అనంతరం ఆమె పార్క్‌హయత్ హోటల్‌కు బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో రాజ్యసభ సభ్యుడు రాజీ గౌతమ్, చీఫ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ బాలన్న, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు రుద్రవరం సునీల్ ఉన్నారు. అనంతరం బీఎస్పీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## పంట నష్టం అంచనాలను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్లకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 6:** అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలను త్వరగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. వివిధ అంశాలపై కలెక్టర్లతో సిఎస్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కంటి వెలుగు, ఆరోగ్యలక్ష్మీ, ధ్యానం సేకరణ, 58,59 ఉత్తర్వుల కింద ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ, అయిల్ పామ్ సాగు, టిఎస్‌పిఎస్సీ ద్వారా జరిగే పరీక్షల నిర్వహణ, ఎరువుల సరఫరా తదితర అంశాలపై చర్చించారు. కంటి వెలుగు, ఆరోగ్య మహిళా శిబిరాలను కలెక్టర్లు తరచూ సందర్శించాలని సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. మరింత మెరుగ్గా సేవలు అందేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ పనిచేయాలని, రైతులకు చెల్లింపులను వెంటనే చేయాలని స్పష్టం చేశారు. 58 ఉత్తర్వుల కింద మిగిలిన క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ రెండు,మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. 59 ఉత్తర్వుల కింద కన్వీనియెన్స్ డీడల్‌ను యుద్ధ ప్రతిపాదికన 15వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. అయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు వినూత్న విధానాలను సూచించాలని చెప్పారు. అయిల్ పామ్ మొక్కలను 40 రోజుల్లో పంపిణీ ప్రారంభమవుతుందని, జిల్లా స్థాయిలో సమీక్షించాలని ఆదేశించారు. సరిపడా మొక్కలు ఉన్నందున ఈ ఏడాది లక్ష్యాన్ని సులభంగా చేరుకోవ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. డిఏపీ,యూరియా తదితర ఎరువులు అన్ని జిల్లాల్లో సరిపడా ఉండేలా చూడాలన్నారు. స్టాక్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రోడ్డున పడుతోన్న నిరుద్యోగ కుటుంబాలు

### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మాజీ ఎంపి పొన్నం నప్రభాకర్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అనుకున్నాం కానీ అలా జరగడం లేదన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. రైతాంగానికి కూడా కాంగ్రెస్ అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాకు ధాన్యం వచ్చినా కొనడం లేదన్నారు. తడిసిన ధాన్యం కొనడం లేదన్నారు. రైతులు ఏడుస్తుంటే కెసిఆర్ ఢిల్లీలో కార్యాలయం ప్రారంభిస్తూ పండగ చేసుకుంటున్నారన్నారు. మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ తొలిసారిగా తెలంగాణాకు వస్తుందన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగ డిక్లకేషన్ ప్రకటిస్తామన్నారు. తెలంగాణ ప్రజలను కెసిఆర్ మోసం చేసిందన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O.A. No. 721 of 2022
HDFC Bank Ltd., ...Applicant
AND
T Nagaraju ..Defendant
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
T Nagaraju, S/o. Katamraju Toluchuri, Age: 39 years; Occ: Private Service, Flat No. 1605, Tower-2, Emami Swanlake Apts, Kukatpally, Hyderabad, Telangana - 500072. Mobile No. 90007 76450. Also at: T Nagaraju, S/o. Katamraju Toluchuri, Age: 39 years; Occ: Private Service, C/o. CBRE South Asia Private Limited Unit, 1A 1st Floor, Orwell Salarpuri, Knowledge City, Raidurg, Hyderabad, Telangana - 500081. Mobile No. 90007 76450. ...Defendant
Please take the Summons in the above O. A. No. 721 of 2022 filed by the Applicant for Recovery of money of Rs. 21,20,957.58 Ps/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to 31-05-2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 31-05-2023 at 10.30 a.m at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this 18th of April, 2023.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O.A. No. 902 of 2022
Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Luna Ticken Maloji ..Defendant
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Luna Ticken Maloji S/o. Kanaka Raj Maloji, Villa No. 338, Srikavya Avenue, Near Namaha, Rhythm Miyapur, Kukatpally, Medchal, Malkajgiri, Hyderabad - 500072. Also at: Luna Ticken Maloji, C/o. Thinci Semiconductor Technologies, 4th Flor, Plot No. 129, 132 Block 2, DLF Assets Pvt Ltd., DLF Cyber City, Gachibowli, Hyderabad - 500081. Permanent Address: Luna Ticken Maloji, 11-17-3, 18th Ward, Kandhigaru Street, Beemvaram - 534201, Andhrapradesh ...Defendants
Please take the Summons in the above O. A. No. 902 of 2022 filed by the Applicant for Recovery of money of Rs. 25,72,596.22/- (Rupees Twenty Five Lakhs Seventy Two Thousand Five Hundred Ninety Six and Twenty Two Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in Vartha, Hyderabad and Beemavaram and posted the matter to 09-06-2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 09-06-2023 at 10.30 a.m at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this 25th of April, 2023.
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

# రాష్ట్రంలో చాలా నిరుత్సాహంగా యువత

### కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో అభివృద్ధి

### రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

### రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం: ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువత చాలా నిరుత్సాహంలో ఉన్నారని, ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలను నెరవేర్చలేదని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, సీనియర్ నేతలు నిరంజన్, నగేష్‌ముదిరాజ్, ఆడం సంతోష్‌కుమార్, నూతి శ్రీకాంత్, ఫిరోజ్‌ఖాన్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రియాంకగాంధీ వస్తున్నారని, ప్రియాంకగాంధీ సభ ద్వారా ప్రజల ఉద్యోగ కల్పనలో జరిగిన అన్యాయంపై మాట్లాడుతారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగ కల్పనలో ఏం చేయబోతున్నామన్న అంశాలను చెబుతారన్నారు.

ఈ సభలో నిరుద్యోగ డిక్లరేషన్‌ను ప్రియాంకగాంధీ ప్రకటిస్తారన్నారు. యువత కాంగ్రెస్‌పై నమ్మకంతో ఉన్నారన్నారు. అన్ని వర్గాల నిరుద్యోగ యువత ప్రియాంకగాంధీ సభకు తరలిరావాలన్నారు. తెలంగాణ యువత ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కానీ తొమ్మిది సంవత్సరాలలో ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరిగింది కాంగ్రెస్ హయాంలోనే అన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ఉద్యోగ కల్పన జరగలేదన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మోడి, కెసిఆర్‌లు నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో విఫలం అయ్యారన్నారు.

ఉద్యోగాలు వస్తాయనే ఆశతో యువత తెలంగాణ కోసం పోరాటం చేశారన్నారు. కానీ రాష్ట్రం వచ్చిన తరువాత నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందన్నారు. గతంలో 25లక్షలు నిరుద్యోగులు ఉంటే ఇప్పుడు 40లక్షలకు చేరిందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న కెసిఆర్, ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ప్రియాంకగాంధీ నిరుద్యోగులకు అండగా ఉండేందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అక్టోబరులో ఎన్నికల షెడ్యూల్ వస్తే నవంబరులో ఎన్నికలు జరుగుతాయన్నారు. 80,039 పోస్టులను భర్తీ చేస్తానని చెప్పి, 11వేల కాంట్రాక్టు ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తానని హామి ఇచ్చారన్నారు. కానీ ఈ యేడాదిలో ఒక్కటి కూడా చేయలేదన్నారు. మూడు లక్షల ఉద్యోగులు అన్నారు. ఇంకా లక్ష 50వేల పోస్టులు సాంక్షన్ పోస్టులు ఉన్నాయన్నారు. కెసిఆర్ అసమర్థతత, అవినీతి వలనే పేపర్ లీకేజీ జరిగిందన్నారు.

పేపర్ లీకేజీపై ఇప్పటి వరకు కెసిఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. తెలంగాణ యూనివర్సిటీలలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. కెసిఆర్ నిర్లక్ష్యానికి ఇదే కారణం అన్నారు. మోడి కూడా సేమ్ ఇదే ఫాలో అవుతున్నారన్నారు.

ఏడు సంవత్సరాల కాలంలో 18కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, కానీ మోడి చేసిన పనులకు చాలా మంది ఉపాధి కోల్పోయారన్నారు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA యాక్టు, 2008 యొక్క 15(3) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో.నం.14139/Plg.I(1)/2022, తేది: 04.04.2023)
G.O.Ms.No.288 MA & UD, తేది: 03.04.2008 ప్రకారం ఆమోదింపబడి ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్-2021లో ఉద్దేశించబడిన భూమి వినియోగానికి క్రింది విధంగా డ్రాఫ్ట్ మార్పు చేసే ప్రతిపాదన HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నెం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్(1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ చేయబడినది. G.O.Ms.No.288 MA & UD, తేది: 03.04.2008 ప్రకారం సర్వే నెం.640లోని కొర్రెముల్ గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని 10817.97 చ.మీ. విస్తీర్ణ స్థలం ఏదైతే ప్రస్తుతం ఆమోదిత, ప్రకటించబడిన మాస్టర్ ప్లాన్-2021 ప్రకారం కన్సర్వేషన్ వినియోగ జోన్‌గా గుర్తింపబడిందో అది నివాస వినియోగ జోన్‌గా అధికారయుతంగా ప్రస్తుతం ప్రతిపాదించబడింది. పై సంబంధిత వివరాలు, వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ పై సదరు ప్రతిపాదనలకు అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి. వారు తమ అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా MC, HMDA లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్ హైదరాబాద్‌కు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేది నుండి (15) పదిహేను రోజులలో దాఖలు చేయవచ్చును.
DIPR.No.1292-PP/CL/Advt/1/2022-23, తేది: 06.05.2023 సం/- మెట్రోపాలిటన్ కమిషనరు తరఫున, HMDA

వాస్తవంగా ఎక్కడైనా ప్రభుత్వాలు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటాయి. పోటీ పరీక్షల ద్వారా నిరుద్యోగుల్లో అత్యంత ప్రతిభ ఉన్నవారిని ఎంపిక చేసుకుంటారు. అందులో భాగంగా ఒక పోటీ పరీక్ష ముగిసిన తరువాత కొన్ని నెలల సమయం ఇచ్చి మరొక పోటీ పరీక్షను నిర్వహిస్తారు. అటువంటి గత ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా టీఎస్‌పీఎస్‌సీ ద్వారానే కాకుండా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిక్రూట్‌మెంట్‌బోర్డుల ద్వారా కూడా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేయించింది. వాటి ద్వారా వెలువడిన నోటిఫికేషన్లలో పోలీస్ శాఖలో సుమారు 16వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులున్నాయి. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సుమారు 8వేల వరకు స్టాఫ్‌నర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితర పోస్టులకు నోటిఫికేషన్లను జారీ చేసి పరీక్షలను నిర్వహించారు. 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు ఉన్న నేపథ్యంలోనే రాష్ట్ర సర్కార్ రాజకీయ లబ్ధి పొందడం కోసమే ఇంత హడావుడిగా ఒకే ఏడాది వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేసిందని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఒకేసారి ఎక్కువ నోటిఫికేషన్ల జారీ చేయడం వల్లనే ప్రశ్నపత్రాల లీకేజీకి ఆస్కారం ఏర్పడిందని రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. ఒక నోటిఫికేషన్‌కు మరొక నోటిఫికేషన్‌కు కనీసం 45 రోజుల సమయం ఇవ్వాల్సి ఉంటుందని నిరుద్యోగులు సైతం చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ ఇచ్చే నోటిఫికేషన్లు కాకుండా ఇతర రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా ఇచ్చిన నోటిఫికేషన్ల మూలంగా కొందరు నిరుద్యోగులు అర్హత ఉన్నప్పటికీ అన్ని పోటీ పరీక్షలకు హాజరయ్యే పరిస్థితి లేకుండా పోయిందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పరీక్ష పేపర్ల లీకేజితో నిరుద్యోగుల్లో నిరాసక్తత

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఏడున్నర సంవత్సరాల తరువాత ఒకేసారి వేల సంఖ్యలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడటంతో గత ఏడాది డిసెంబర్ నెలలో రాష్ట్రంలోని నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం కనిపించింది. అయితే ఆ ఆనందం ఎంతో కాలం నిరుద్యోగుల కళ్లల్లో నిలబడలేదు. టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకైనట్టు ఫిబ్రవరి నెలాఖరులో బయటపడింది. దీంతో అప్పటికే వివిధ పోటీ పరీక్షలను రాసిన నిరుద్యోగులు హతాశులయ్యారు. ప్రస్తుత తరుణంలో ఏమి చేయాలో పాలుపోక నిరుద్యోగులు నిరాశతో ఏమీ చేయాలో అర్ధంకాని పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌తోపాటు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జరిగిన పరీక్షల ప్రశ్నాపత్రాలు కూడా ముందే లీకయ్యాయి. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని వివిధ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారు.. అలాగే చిన్న చిన్న స్థాయిల్లోని ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సైతం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసిన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడమే కాదు.. కొందరైతే ఏకంగా సెలవు తీసుకొని గ్రూప్-1 కోచింగ్‌కు సైతం వెళ్లారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను బాగా రాశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారు వేరే ఎటువంటి వ్యాపకాలు పెట్టుకోకుండా.. సమయం వృధా చేయకుండా జూన్‌లో నిర్వహించబోయే మెయిన్స్ పరీక్షకు ఎంతో కష్టపడి సిద్ధం అవుతున్న తరుణంలో పిడుగులాంటి వార్త నిరుద్యోగులను కలచి వేసింది. అదే టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన అన్ని పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకయ్యాయి. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు కూడా తీవ్ర ఆందోళన చెందారు. పేపర్ లీకేజీలో కేవలం గ్రూప్-1 ప్రశ్నపత్రం ఒక్కటే కాదు.. ఇంకా మరికొన్ని ప్రశ్నపత్రాలు కూడా లీకైనట్టు విచారణలో తేలింది. దీంతో ఇప్పటి వరకు గ్రూప్-1 తరువాత జారీ చేసి.. ఫిబ్రవరి 26న నిర్వహించిన డీఏవో పరీక్షతో సహా అన్ని ప్రశ్నపత్రాలు లీకైనట్టు ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణలో తేలింది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో హైకోర్టు జడ్జితో సమానమైన హోదా కలిగిన టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌ను.. కమిషన్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారిని సైతం సిట్ అధికారులు విచారణ పేరుతో గంటల కొద్ది ప్రశ్నించిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని పబ్లిక్ సర్వీస్



కమిషన్‌లలో టీఎస్‌పీఎస్‌సీ నంబర్1 స్థానంలో ఉందని అవార్డులను తెచ్చుకున్న కమిషన్ ఇప్పుడు పరీక్షల నిర్వహణలో ప్రశ్నపత్రాలను కూడా జాగ్రత్తగా భద్రపరచలేని స్థితిలో ఉండి ప్రశ్నపత్రాల లీకేజీలో బదనామై విమర్శల పాలయింది. బదనాం కావడమే కాదు.. పోటీ పరీక్షలను టీఎస్‌పీఎస్‌సీ పకడ్బందీగా నిర్వహించలేదు అనే పరిస్థితిని తెచ్చుకుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్‌సీని.. విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు.. ఇక రాజకీయ పార్టీలు విమర్శించడమే కాకుండా మొత్తం కమిషన్‌నే రద్దు చేసి.. కొత్తగా ఛైర్మన్‌ను, సభ్యులను నియమించాలని డిమాండ్ చేశాయి. డిమాండ్ చేయడమే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వీరికి నిరుద్యోగులు కూడా మద్దతు పలుకుతున్నారు. తాము ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతూ..పోటీ పరీక్షలను రాస్తుంటే కొందరు స్వార్థ పూరితంగా వ్యవహరించి ప్రశ్నాపత్రాలను దొంగిలించి లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమంటున్నారు. తాము ఇంత కష్టపడి చదివిన ఫలితం ఏముంటుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను దొంగిలించి ఆర్థిక లబ్ది పొందడమే కాకుండా.. స్వామి కార్యం.. స్వకార్యం అన్నట్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ ఛైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంత వరకు దారితీసిందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది 2022లో పదుల సంఖ్యలోఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడగా.. వేలాది పోస్టుల భర్తీకి ప్రక్రియ ప్రారంభమైంది. ఉద్యోగాల భర్తీనోటిఫికేషన్లలో భాగంగా గ్రూప్- 1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది. అప్పటి నుంచి వరుసగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం ఉద్యోగాల నోటిఫికేషన్‌ను జారీ చేస్తూనే ఉన్నారు. చివరిగా డిసెంబర్ 28న 1365గ్రూప్-3 పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే.. ఒకే ఏడాదిగ్రూప్-1, 2,3,4 తోపాటు వివిధప్రభుత్వశాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 26 నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీచేసింది. ఇందులోగ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరో 7పరీక్షలను పూర్తిచేసింది. గతఏడాదిలో టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసి ఇప్పటివరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీపరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహరించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అప్పటినుంచి రాష్ట్రంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు తీవ్రఆందోళనలో ఉన్నారు. తాము తిరిగిపోటీపరీక్షలకు సిద్ధంకావాలా?వద్దా? అనే సందిగ్ధంలో కొందరునిరుద్యోగులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ●

# కొత్త ఎత్తుగడ!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

శరద్‌పవార్ హఠాత్తుగా చేసినరాజీనామా ప్రకటన, అంతోనే ఉపసంహరణ వారం రోజులుగా ఎన్సీపి లోనేగాక దేశ రాజకీయవర్గాలలో సైతం సంచలనం సృష్టిస్తూనే ఉంది. 'మరాఠా బెబ్బులి'గా పేరుపొందిన పవార్ దాదాపు ఆరు దశాబ్దాలుగా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తూనే ఉన్నారు. పాతికేళ్ల క్రితం వరకు కాంగ్రెస్‌లో తిరుగులేని నేతగా చలామణి అయిన పవార్ కొన్ని విచిత్రమైన పరిస్థితుల్లో పార్టీ నుండి సస్పెండ వడం,తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) పేరిట సొంత పార్టీ పెట్టుకుని తిరిగి అదే ప్రభావాన్ని దేశ రాజకీయ యవనికపై చూపడం ఆయన ప్రత్యే కత. అయితే తరాలు మారుతున్నాయి. తన పార్టీలోనే కుమార్తె సుప్రియా సూలె, అన్న కుమా రుడు అజిత్‌పవార్ ప్రధానంగా ఎదిగారు. జయంత్ పాటిల్ వంటి నేతలు, పవార్‌కు దగ్గరివారు మరి కొందరు ఉన్నా సుప్రియ, అజిత్‌పవార్ మధ్యనే 'కొత్త నాయకత్వ' పోటీ ప్రధానంగా కనిపిస్తోంది. పవార్ ప్రకటన వెంటనే పార్టీలో తీవ్ర నిరసన వ్యక్త మైంది. పార్టీ అధ్యక్షుడిగా పవారే కొనసాగాలనీ, లేకుంటే ఆత్మహత్యలకు పాల్పడతామనీ పార్టీలోని వీరవిధేయుల నుంచి అభిప్రాయాలు వినిపించాయి. ఆ పరిస్థితిని కొంత అదుపుచేయడం కోసం రెండు, మూడు రోజుల్లో తన తుది నిర్ణయం ప్రకటిస్తా నంటూ పవార్ ఓదార్పు మాటలు పలికినా, నాయ కత్వ మార్పునకే పవార్ ఈ నిర్ణయం తీసుకున్నారని అప్పుడే స్పష్టంగా అర్థమైంది. ఈ నేపథ్యంలో గమనించవలసిన అంశాలు కొన్ని ఉన్నాయి. పవార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టుకున్నా, కాంగ్రెస్ సీనియర్ నేతలందరు పవార్‌ను తమ వర్గీయుడుగానే భావిస్తూంటారు. అలాగే పవార్ కూడా కాంగ్రెస్ మీద ఈగవాలకుండా తన మాతృ సంస్థపై అభిమానం ప్రకటిస్తూంటారు. అయితే తరువాత పరిణామాలనుకోవచ్చు, లేదా రాజకీయ అవసరాలనుకోవచ్చు. బిజెపితో కూడా ఆయన సఖ్యతగానే ఉంటున్నారు. మిగిలిన ప్రతిపక్ష నేతలు బిజెపిని దుమ్మెత్తిపోస్తున్నపుడు కూడా ఆయన కిమ్మనరు. ముఖ్యంగా ప్రధాని మోడీని విమర్శించే సాహసం చేయరు. మోడీని ఎవరైనా విమర్శిస్తూంటే పవార్ వారికి దూరంగా ఉంటారు. బిజెపిని ఆయన పొగడక పోవచ్చు. కానీ దూషించరు. అది చాలు. ఆ పార్టీతో ఆయన ఎటువంటి సంబంధాలు కొనసాగిస్తున్నారో చెప్పడానికి. అజిత్ పవార్ ఇటీవల బిజెపితో చేతులు కలపడానికి ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. దాని వెనుక పవార్ ఆశీస్సులు లేవని కూడా చెప్పలేం. మహారాష్ట్రలోని శివసేన,బిజెపి ప్రభుత్వం పడి పోతే, ప్రభుత్వాన్ని 'ఆదుకొనడానికి' ఎన్సీపి మద్దతిచ్చే ఆలోచనలున్నాయి. షిండే పదవిలో కొనసాగే సూచనలు ఎంతమాత్రం కనిపించడం లేదు గనుక, మహారాష్ట్రలో కొత్తసంక్షోభం



శరద్‌పవార్


అని వార్యమనే అనిపిస్తుంది. ఈ కొత్త సంక్షోభంలో అజిత్ కీలక పాత్ర పోషించవచ్చు. సిఎం కావాలనే కోరిక ఆయనలో ఇప్పటికే బలంగా ఉంది. ఒకవేళ కాలేకపోతే, డిప్యూటీ సిఎం పదవి ఆయననే వరిస్తుంది. ఏదిఏమైనా అధికారం జేబులోకి వస్తుంది. ఆయనకు అదిచాలు. పవార్‌కు కొత్తగా అధికార కాంక్ష ఏదీ లేకపోయినా, సుప్రియ, అజిత్‌లకు 'బంగారు భవిష్యత్తు' అందించాలనే కాంక్ష మాత్రం బలంగానే ఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ప్రధాని పదవికి చాలా సార్లు పోటీపడిన పవార్, తర్వాత సొంత పార్టీతో కూడా ఆ కోరిక తీర్చుకోలేకపోయారు. ఇప్పుడాయనకు 82 యేళ్లు. వార్ధక్య ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది కూడా. ఈ పరిస్థితిలో ఇంకా తాను పదవులకోసం పోటీపడడం కంటె తన కుమార్తెనో, అన్న కుమారుడినో ముందుకు తీసుకు వెళ్లడం అవసరం గనుక ఆయన ఆదారిలో కదులుతున్నట్లుగానే, అందుకు అవసరమైన పావులు కదుపుతున్నట్లుగానే అనిపిస్తుంది. ముఖ్యంగా సుప్రియకు పార్టీ అధ్యక్ష బాధ్యతలప్పగించి అజిత్‌ను తొలుత రాష్ట్ర అధికారంలోకి ప్రవేశపెడితే తరువాత నిచ్చెనమెట్లు వారు తేలికగా ఎక్కవచ్చనే అభిప్రాయం ఆయనలో కనిపిస్తోంది. పార్టీలో తన పట్టును సుస్థిరం చేసుకొనడానికి ఆయన ఈ రాజీనామా డ్రామా ఆడుతున్నారనే అభిప్రాయం వాస్తవం కాదనేచెప్పాలి. ఎందుకంటే పార్టీలో ఆయన స్థానం ఎప్పటికి సుస్థిరమే. పవార్ మాట జవదాటని వారు ఇతర పార్టీలలోనే ఉన్నప్పుడు, సొంత పార్టీలో ఉండరని చెప్పలేం కదా! అజిత్ విధానాలు పవార్‌కు వ్యతిరేకంగా పైకి కనిపించినా, వారిద్దరిదీ ఒకే బాట అని పలు సందర్భాలలో స్పష్టమైంది. పార్టీ పటిష్టంగా ఉంటేనే కదా! ఎవరైనా ఎన్ని ఆటలైనా ఆడేది. బారామతి ఎంపిగా ఉన్న సుప్రియకు పగ్గాలు అప్పగిస్తే పార్టీకి కొత్త జవసత్వాలు లభించగలవనే అభిప్రాయం చాలా మంది నాయకుల నుండి ఇప్పటికే వ్యక్తమైంది గనుక అందుకు అజిత్ కూడా వ్యతిరేకత ఏదీ చెప్పలేదు గనుక దానికే మార్గం సుగమం కావచ్చు. అజిత్ లక్ష్యం పాలనాధికారం గనుక అవసరమైతే అందుకు బిజెపితో చేయి కలపడానికి సిద్ధంగా ఉన్నారు గనుక కర్ణాటక ఎన్నికల తర్వాత ఆయన ఆశ కూడా నెరవేర వచ్చు. ఒకవేళ పార్టీ అధ్యక్షుడిగా పవార్ కొనసాగినా,అజిత్ భవిష్యత్రణాళికలో మార్పు రాకపోవచ్చు. ఎన్సీపి-బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఆయన పాత్ర కీలకం అవుతుంది. 2024 అక్టోబర్‌లో జరిగే మహా రాష్ట్ర ఎన్నికలు, దానికి ముందే జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యం దిశగా కదలడానికి పవార్ కదుపుతున్న పావులుగా ఈ మొత్తం ఉదంతాన్ని చెప్పవచ్చు. ఏదిఏమైనా ఎన్సిపికి ఇదొక టర్నింగ్ పాయింట్. పావులు జాగ్ర త్తగా కదిపితే అధికారం అందుబాటులోకి వస్తుంది. పావులు కదపడంలో పవార్‌ను మించిన దిట్ట దేశ రాజకీయాలలో మరొకరు ఎవరున్నారు? ●

# బంకర్లనుంచే అధ్యక్షుడు పుతిన్ పాలన!

రష్యా

**గన్ని మోహన్**

రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడి అన్న అంశం ఇపుడు ప్రపంచదేశాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. పైగా ఆదేశ భద్రతా మండలి డిప్యూటి ఛైర్మన్ స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్య చేసేందుకు ఉక్రెయిన్ అమెరికా శక్తుల సాయంతో కుట్రలుచేస్తోందని, ఇది ఖచ్చితంగా ఉక్రెయిన్‌దాడి అనే భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనల యుద్ధం అటుంచితే క్రెమ్లిన్‌పైకి అర్ధరాత్రి దాటిన తర్వాత మానవరహిత డ్రోన్లు రెండు తిరుగాడిన మాట నిజమే. అయితే వీటిని రష్యా సైనిక దళాలు కూల్చివేసాయి. అంతటితో ఆగకుండా రష్యా అధ్యక్ష భవనం కావడంతోనే ఇపుడు ఈదాడులు అంతర్జాతీయంగా చర్చకుతెరలేపాయి. డ్రోన్లు తిరిగిన సమయంలో అధ్యక్షుడు పుతిన్ తన అధికారిక నివాసంలో లేరని కూడా దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. భవనానికి ఎలాంటినష్టం జరగలేదని, వెల్లడించిన మంత్రి రెండోప్రపంచ యుద్ధం విజయోత్సవ వేడుకలు జరిగిన కాసేపటికి ముందు ఈనెల 9వ తేదీ జరిగాయని ఆయన ప్రకటించేంతవరకూ ఈ డ్రోన్ల కదలికలు బాహ్యప్రపంచానికి తెలియలేదు. మే తొమ్మిదవ తేదీని రష్యా విక్టరీపెరేడ్‌గా నిర్వహిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ దాడుల అనంతరం అధ్యక్షుడు పుతిన్‌ను బంకర్‌లోకి తరలించారు. రక్షణాత్మకచర్యలు కట్టుదిట్టంగాచేపట్టారు. ఇప్పటికీ పుతిన్ బంకర్‌నుంచే కార్యకలాపాలను సాగిస్తున్నారు. రష్యా రక్షణరంగ స్థావరాల్లో అత్యంత రహస్యంగా ఈస్థావరం ఉంటుంది. అలాంటి బంకర్‌కు పుతిన్‌ను తరలించారంటే ఇపుడు రష్యా ఇంటెలిజెన్స్ హెచ్చరికలతోనే ఈ చర్యలుచేపట్టారని తెలుస్తోంది. ఇపుడు అధ్యక్షుడు పుతిన్ తన అధ్యక్ష నివాసం వదిలి ఇక బంకర్లనుంచే పాలన సాగించేపరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దాడుల సంగతి అటుంచితే ఇపుడు రష్యా ఏకంగా ఉక్రెయిన్ అధ్యక్షుడినే టార్గెట్‌చేసింది. ఉక్రెయిన్‌అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీనిఅంతం చేయడం, ఆదేశంలో ఉక్రెయిన్ అనుకూల బలగాలను మొత్తం నాశనం చేయడం ఒక్కటే తమకు ఏకైక లక్ష్యం అని ప్రకటించారు. అంతటితో ఆగకుండా జెలెన్‌స్కీ లొంగిపోతామన్నా అంగీకరించే ప్రసక్తేలేదని, బేషరతుగా లొంగిపోయేందుకు ఒప్పందాలపై సంతకాలు చేసినా రష్యా ఎంతమాత్రం అంగీకరించదని, ఈ దాడులకు కుట్ర అమెరికా చేస్తుంటే ఉక్రెయిన్ అమలుచేస్తోందని రష్యా డిప్యూటి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇవన్నీ అమెరికా పథకాలేనని రష్యాకు ముందునుంచే తెలుసన్నది అమెరికా కూడా గుర్తిస్తే మంచిదని లేదంటే భవిష్యత్తులో బాధిత దేశంగా ఉక్రెయిన్ మిగిలిపోతుందని అన్నారు. అంతటితో ఆగలేదు ఉక్రెయిన్‌ను ఉగ్రవాద ఇస్లామిక్ రాజ్యంతోపోల్చారు. రష్యా మౌలికవనరుల విధ్వంసం, క్రెమ్లిన్‌పై దాడి, రాజకీయ నేతలపై హత్యాయత్నాలు, రైళ్లలోవిధ్వంసం, క్రిమియా వంతెన పేల్చివేత, గ్యాస్‌పైపులైన్లపై క్షిపణి



డ్రోన్ల దాడి

దాడులు వంటివి ఉక్రెయిన్ ఉగ్రవాద చర్యలకు అద్దం పడుతున్నాయని ప్రకటించారు. అయితేరష్యా ఉక్రెయిన పౌరులపైనే దాడులకు తెగబడుతున్నదన్న అంశాన్ని ఆయన విస్మరించారు. అంతర్జాతీయ న్యాయస్థానం జారీచేసిన సమన్లకు సంజాయిషీ ఇచ్చుకునే స్థితిలో ఉన్న పుతిన్‌పై ఉక్రెయిన్ నిజంగానే హత్యకు కుట్రలు చేసిందా? వచ్చిన డ్రోన్లు ఉక్రెయిన్‌కు చెందినవేనా? అన్న ప్రశ్నలు ఇపుడు ఉదయిస్తున్నాయి. క్రెమ్లిన్‌పై డ్రోన్ల సంచారానికి తమకు ఎలాంటి సంబంధం లేదని ఉక్రెయిన్‌ప్రకటించినా రష్యాఎంతమాత్రంవిశ్వసించడం లేదు. ఈదాడి ఖచ్చితంగా ఉక్రెయిన్‌పనేనని అందుకు ఆదేశ అధ్యక్షుడు మూల్యం చెల్లించుకోవాల్సిందేనని రష్యా చెపుతోంది. రష్యాపదేపదే చేస్తున్న వ్యాఖ్యలు, ఆదేశ సైనిక బలగాల్లో స్థైర్యం దెబ్బతిన్నదా అన్న సందేహాలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఓపక్క పుతిన్ ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నదన్న వార్తలు మరోపక్క ఆదేశానికి చెందిన వాగ్నార్‌సైన్యంచీఫ్ బలగాలను వెనక్కి పంపించేస్తామన్న హెచ్చరికలు వంటివన్నింటినీ పక్కదారి పట్టించేందుకే రష్యా ఈకొత్త వ్యూహం అనుసరించిందా అన్నసందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నాటోదేశాలు ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయం అందిస్తున్న వైనం రష్యాకు సుతరాము ఇష్టం లేదు. పైగా ఉక్రెయిన్‌ను ఎప్పటికైనా స్వాధీనంచేసుకోక తప్పదన్న భావననే వ్యక్తంచేస్తోంది. ఇప్పటికీ యుద్ధం అన్న పదాన్ని వినియోగించకుండా సైనిక చర్య అని చెపుతూ ఉక్రెయిన్‌లో సగభాగాన్ని స్వాధీనంచేసుకున్న రష్యా ఉక్రెయిన్‌ను తనదారికి తెచ్చుకునేందుకే మొగ్గు చూపిస్తోంది. చర్చలప్రస్తావన అనేది ఎక్కడా లేదన్నది తెలిసిందే. ఈ తరుణంలో ఇపుడు పుతిన్‌హత్యకు కుట్ర అన్న రష్యా అంతర్జాతీయంగా తన ఉనికిని కాపాడుకుంటుందా అన్నసందేహాలను రేకెత్తిస్తోంది. 14నెలలుగా రష్యా కొనసాగిస్తున్న దండయాత్ర ఇప్పటికీ ఓ కొలిక్కిరాలేదు. సరికదా ఉక్రెయిన్‌లోని కీలకప్రాంతాలను స్వాధీనంచేసుకుని రష్యాప్రాదేశిక ప్రాంతాలుగా ప్రకటించుకుంటూనే ఉంది. ఈదశలో ఉక్రెయిన్ నేరుగా రష్యా అధ్యక్షుడిని హతమార్చే శక్తియుక్తులు కలిగి ఉందాఅన్నది తీవ్రంగా పరిశీలించాల్సినఅంశం. రష్యా తన యుద్ధతంత్రంలో భాగంగానే ఇలా ఆరోపణలు చేస్తున్నదా అన్న ప్రశ్నలకు ఇపుడు రష్యాజవాబుదారి కావాల్సి ఉంది. లేనిపక్షంలో ప్రపంచ సమాజంముందు దోషిగా నిలబడే పరిస్థితులను ఎదుర్కొనక తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రపంచదేశాలన్నీ ఉక్రెయిన్‌పై దండయాత్రనుముక్త కంఠంతో ఖండిస్తున్నా, అమెరికా, బ్రిటన్, ఇతర యూరోపియన్ దేశాలు వెల్లువలా ఆంక్షలు ప్రకటించినా పుతిన్ తన ధృఢ వైఖరిని మాత్రమే మార్చుకోలేదు. ఆధునిక నియంత అని ప్రపంచదేశాలుఅభివర్ణించినా వెనక్కుతగ్గని పుతిన్‌కు ఇపుడు ప్రాణహాని ఉన్నదా అన్న ఆరోపణలకు పుతిన్ అధికారిక ప్రకటన ఒక్కటే ఇపుడు జవాబుదారి అవుతుందనడంలో సందేహంలేదు. ●

# మన్యం విప్లవ మహావీరుడు అల్లూరి

**ఎన్.సీతారామయ్య**

భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు. ఆయన అసలు పేరు శ్రీరామరాజు. వారి తండ్రి వెంకటపతి రాజు, తల్లి సూర్యనారాయణమ్మ. వారి స్వస్థలం పశ్చిగోదావరి జిల్లా మోగల్లు. 4.7.1897వ తేదీన విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగిలో జన్మించారు. బ్రిటిష్ నిరంకుశ పాలనలో గిరిజనులు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితిని తొలగించి, గిరిజనుల జీవితాలలో వికాస అభ్యుదయాలు కలిగించడానికి రామరాజు మన్యం విప్లవం సాగించారు. సీతారామరాజుకు మొదట ఆశ్రయం కల్పించింది కృష్ణదేవపేటలోని చిటికెల భాస్కరుడు. అక్కడే ఆయన శ్రీరామ విజయనగరం అనే తనతొలి స్థావరాన్ని ఏర్పరుచుకొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును అక్కడి నుండి తరలించి పైడిపుట్టలో యాభై ఎకరాల భూమిని ఎడ్లను ఇచ్చింది. అక్కడ వ్యవసాయం చేస్తూనే తిరుగుబాటు చేయడానికి సరైన సమయం కోసం, బలమైన సందర్భం కోసం రామరాజు ఎదురు చూశాడు. ఆయన హృదయంలో అగ్నిజ్వాలలు, ఆయన మనస్సులో బడగాగ్నులు, రగులుతోన్న మన్యం విప్లవానికి ఎదురుచూసింది. చివరికి 20.08.1922న పైడిపుట్టలోని భూమిని, ఎడ్లను వదిలిపెట్టి రామరాజు విప్లవం వైపు సాగిపోయాడు. మే నెల 7వ తేదీ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. ఒక గొప్ప దేశభక్తుడు దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని ధారపోసిన రోజు. దుర్మార్గ బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఒక వీరయువకుడ్ని బ్రిటిష్ పాశవిక శక్తిపొట్టన పెట్టుకున్న రోజు. అమాయకులైన గిరిజనుల కోసం, వారి కనీస హక్కుల కోసం, వారు స్వేచ్ఛ కోసం పోరాడి, బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలచిన అల్లూరి సీతారామరాజును కాల్చి చంపిన రోజుది. సరిగ్గా 99 ఏళ్ల కిందట రాజేంద్రపాలెం (కొయ్యూరు) వద్ద చింతచెట్టుకు కట్టివేసి ఆ వీర యువకుడ్ని కాల్చివేశాడు మేజర్ గుడాల్. కేవలం 27ఏళ్ల వయసులోనే దేశం కోసం దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం జీవితాన్ని గర్వంగా అర్పించిన మహావీరుడే అల్లూరి సీతారామరాజు. ఆ వీరుడ్ని మహాత్యాగాన్ని బలిదానాన్ని స్మరించడం మనందరి కర్తవ్యం మనందరి బాధ్యత. అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యంవిప్లవం చాలా గొప్పది. ఈ విప్లవం భారత స్వాతంత్ర్యపోరాటంలో మన్యం విప్లవ పాత్ర చాలా ప్రత్యేకమైనది. ఇది సాయుధ పోరాటమే అయినా గిరిజన వీరుల సౌజన్యం ఈ పోరాటంలో అడుగడుగునా కనిపించింది. ఈ పోరాటం కేవలం దుర్మార్గ విదేశ శక్తుల పైనే సాగింది. ఏ పరిస్థితిలో కూడా సోదర భారతీయులపైన తుపాకీ ఎక్కుపెట్టని పోరాటం మన్యం పోరాటం. శ్రీఅల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యం విప్లవం దాదాపుగా రెండున్న సంవత్సరాల పాటు సాగిన పోరాటం ఇది. భారత స్వాతంత్ర్యపోరాటంలో సుదీర్ఘకాలం సాగిన సాయుధ పోరాటం మన్యంవిప్లవం అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1922 జనవరి నుండి 1924 ఆగస్టు దాకా సాగిన పోరాటం ఇది. దీనికే మరొక పేరు మంప పితూరీ. ఈ పోరాటం లండన్‌లోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా గజగజలాడించింది. దాదాపుగా ఐదు వందలమంది గిరిజనవీరులు ఈ మన్యంపోరాటంలో పాల్గొన్నారు. వీరందరిని గొప్ప యోధులుగా తీర్చిదిద్దడంలో సీతారామరాజు చూపిన శ్రద్ధ చాలాగొప్పది. మన్యం విప్లవం 22.8.1922 చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంతో ఆరంభమైంది. పోలీస్ స్టేషన్ ఆక్రమించి తుపాకులు, తూటాలు తీసుకున్నాడు రామరాజు. 23.8.1922న కృష్ణదేవపేట పోలీస్ స్టేషన్, ఆ మరుసటి రోజు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లను ఆక్రమించి, తుపాకులు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నాడు రామరాజు. మన్యంపోరాటంలో మరొక గొప్ప సంఘటన. కర్కశులైన బ్రిటిష్ మిలటరీ అధికారులు స్కాట్ కవర్డ్, హైటర్‌లను అంతం చేయడం బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేక దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలను అణచివేయడంలో పేరొందిన స్కాట్ వర్డ్ హైటర్‌లు మన్యంవిప్లవం అణచడానికి విశాఖజిల్లా వచ్చినప్పుడు 24.9.1922న రామరాజు నాయ



**1924వ సంవత్సర మే 7వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు. జాతికోసం, నేల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మత్రుదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి,ఫొటోతీసి,పంచనామా వేసి, తెల్లవారుతుండగానే దహనంచేసింది బ్రిటిష్ ప్రభుత్వం.తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపోయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయగీతంకొండల్లో, కోనల్లో,అరణ్యాల్లో గిరిజన జీవితాల్లో జనజ్ఞాపకాలలో నేటికీ ప్రతి ధ్వనిస్తూనే ఉంది. మన్యం విప్లవ మహావీరుడు శ్రీఅల్లూరి సీతారామ రాజుతోపాటు మన్యంవిప్లవంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులు ఎందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో, వారందరి జీవిత చరిత్రలు ఎక్కడఎవరూ రాయలేదు సరికదా వారి వివరాలు దొరకడంకూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది.**

కత్వంలో మన్యంవీరులు వారిని అంతంచేశారు. ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి పెద్దదెబ్బ. 15.10.1922న అడ్డతీగల పోలీస్ స్టేషన్ 19.10.1922న చోడవరం పోలీస్ స్టేషన్లను ముందుగానే ముట్టడిస్తానని మిరపకాయ టపా పంపి వశపరుచుకున్నాడు రామరాజు. అయినా బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును ఏమీ చేయలేకపోయింది. 6.11.1922న పెద్దగడ్డపాలెంలో బ్రిటిష్ అధికారి జాన్‌తో జరిగిన పోరాటంలో నలుగురు విప్లవ వీరులు మరణించారు. 7.11.1922న స్వీనీ, కీనీ అనే బ్రిటిష్ మిలటరీ అధికారులతో విప్లవ వీరులకు సాగిన పోరాటంలో ఎనిమిది మంది విప్లవ వీరులు మరణించారు. ఈ లోగా ప్రధాన విప్లవ వీరుడైన గాం మల్లుదొర నడింపాలెంలో బ్రిటిష్ అధికారులకు దొరికిపోయాడు. ఇది విప్లవానికి పెద్ద దెబ్బ. విప్లవాన్ని అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో దుర్మార్గం చేసింది. గ్రామాల్ని తగలబెట్టింది. గిరిజన పురుషుల్ని, బిడ్డల్ని చిత్రహింసలకు గురిచేసింది. గిరిజన స్త్రీలనుఎన్నో రకాలుగా అవమానించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాజీవితాన్ని నరకం చేసింది. తనకోసం మన్యంప్రజలు పడుతున్న వేదన చూసిన రామరాజుఎంతో బాధపడ్డాడు. బ్రిటిష్ అధికారులు చేతుల్లో మన్యం ప్రజలు అనుభవిస్తున్న చిత్రహింసలకు రాజు హృదయం కరిగిపోయింది. చివరకు తనంతట తానుగానే బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోవాలని నిశ్చయించుకొని, మంప గ్రామంలో మహాపర్వతం మీద వేదనాభరిత హృదయంతో రాత్రి తెల్లవార్లు గడిపాడు. తెల్లవారు జామునే పర్వతాలు దిగివచ్చి మడుగులో స్నానం చేయబో తున్న రామరాజు గురించిన సమాచారాన్ని పోలీసు అధికారులకు చేరవేశాడు ఒక ద్రోహి. అంతే నిరాయుధుడైన సీతారామ రాజును పట్టి బంధించారు ఇన్‌స్పెక్టర్ ఆళ్వారు నాయుడు, జమేదార్ కుంజమేనన్. పరిస్థితి చేజారిపోయింది. నరాలు చిట్లిపోయేంత ఉత్కంఠ, గుండె బద్ధలైపోయేంత ఒత్తిడి. నిరాయుధుడైన సీతారామరాజు చేతులు విరిచి, చింతచెట్టుకు కట్టి కిరాతకంగా కాల్చివేశాడు మేజర్ గుడాల్. 1924వ సంవత్సర మే 7వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు. జాతికోసం, నేల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మత్రుదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి, ఫొటో తీసి, పంచనామా వేసి, తెల్లవారుతుండగానే దహనం చేసింది బ్రిటిష్ ప్రభుత్వం. తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపోయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయగీతంకొండల్లో, కోనల్లో, అరణ్యాల్లో గిరిజన జీవితాల్లో జనజ్ఞాపకాలలో నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది. మన్యం విప్లవ మహావీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుతోపాటు మన్యం విప్లవంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులెందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో,వారందరి జీవిత చరిత్రలు ఎక్కడ ఎవరూ రాయలేదు సరికదా వారి వివరాలు దొరకడం కూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది. ఆ మహనీయుల్లో కొందరు పేర్లు మాత్రమే నేడు మనకు లభిస్తున్నాయి. పెదవలస గ్రామవాసి కంకిపాటి ఎండు పడాల్, లక్కవరపు కోటకు చెందిన కంకిపాటి కొత్త పడాల్, పెదవలస నివాసి కంకిపాటి శరభన్న పడాల్, పోతుని మల్లయ్య,సింగన్నపల్లి నివాసి సంకోజిముక్కడు, గనగర్ల పలెంకు చెందిన గొప్ప విల్లుకాడు గోకిరి ఎర్రేసు, చింతలపూడి వాసి బొంకుల మాదిగాడు, కొయ్యూరులో ఉన్న ముట్టాడు బుడ్డయ్యదొర, గనగర్లపలెంకు చెందిన సుంకర కొండయ్య, శరభన్నపాలెం నుండి బోనంగి పోతరాజు, గూడెం చింతపల్లిలో జన్మించిన మొట్టడం వీరయ్యదొర, గూడెం కొత్తవీధి జర్తా గంటయ్య, పూజారిపాకల నివాసి పూజారి బంగారయ్య వంటి వీరులెందరో ఈ పోరాటంలో పాల్గొని ప్రాణాలు అర్పించారు. మరికొందరు జైళ్లలో చిత్రహింసలకు గురయ్యారు. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 2950, మృతులు 14
### దేశంలో మొత్తం బాధితులు 4,49,67,250

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 2958 కేసులు నమోదయ్యాయి. మృతి 14మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,67,250కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,05,550మంది కోలుకోగా 30,041మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,659 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,166కి చేరగా,80,16,443మంది వరకు కోలుకున్నారు. 1,48,534మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,99,435కి చేరింది.అందులో 68,20,304మంది కోలుకున్నారు. 71,864 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,958కి చేరింది.అందులో 40,45,771మంది కోలుకున్నారు.40,351మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,09,654కి చేరింది.అందులో 35,69,931మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ఆర్మీలో వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నా
### శివసైనికుడిగా రాజకీయాల్లో సక్సెస్ అయ్యా
### మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, మే 6:** తాను అనుకోని పరిస్థితుల్లో నిర్ణయం మార్చుకోకపోతే..భారత సైన్యంలో చేరి ఉండేవాడినని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే(60) తన గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన జీవితంలో జరిగిన ఆసక్తికర విషయాలను వెల్లడించారు. షిండే మాట్లాడుతూ నేను ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యా. లక్నోలో శిక్షణ కోసం బయల్దేరా. అయితే, హర్యానాలోని రోహ్‌తక్‌లో స్నేహితుడి వివాహంఉందన్న విషయం మార్గమధ్యంలో గుర్తొచ్చింది. దాంతో, రూట్ మార్చుకొని ఢిల్లీ నుంచి రోహ్‌తక్ చేరుకున్నా. 3,4 రోజుల తర్వాత లక్నో వెళ్లా. అయితే, ప్రస్తుతానికి అవకాశం చేజారిందని, శిక్షణ కోసం కొత్త వారంట్‌తో తిరిగి రావాలని అక్కడి అధికారులు సూచించారు. దాంతో, ముంబయికి తిరిగి వెళ్లా. ఆ సమయంలో అక్కడ అల్లర్లు జరుగుతున్నాయి. తదనం తరం ఆ విషయాన్ని అలాగే వదిలేసి రాజకీయాల్లో సక్సెస్ అయ్యా అన్నారు. తాను ఆర్మీలో చేరలేకపోయినా..శివసైనికుడినయ్యానని షిండే తన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తాను పెళ్లికి హాజరు కావడం వల్ల రోహ్‌తక్‌లో ఓ అతిథి తనను అభినందించారని షిండే తెలిపారు. ఇప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా..నా జీవన విధానంలో అది కనిపిస్తుంది అని షిండే అన్నారు. సామాజిక సేవ, రాజకీయాలవల్ల తన కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నానని షిండే తెలిపారు. తన భార్యే కుటుంబ వ్యవహారాలు చూసుకునేవారని, కుమారుడు శ్రీకాంత్ షిండే వైద్యుడిగా, రాజకీయవేత్తగా ఎదగ డం వెనుక ఆమె ప్రోత్సాహం ఉన్నదని షిండే పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ షిండే కల్యాణ్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్నారు. గతేడాది మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాల్లో షిండే కీలక పాత్ర వహించి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.ఉద్ధవ్‌ఠాకరే నేతృత్వంలోని శివసేన నుంచి ఎమ్మెల్యేలను చీల్చి, బిజెపితో కూటమి కట్టి సిఎం పదవిని చేజిక్కించుకున్న విషయం తెలిసిందే.

## మణిపూర్ ఘర్షణల్లో 54కు చేరిన మృతులు
### భద్రతాదళాల పహారాలో తెరుచుకున్న మార్కెట్లు





**ఇంఫాల్, మే 6:** ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో పరిస్థితి సాధారణస్థితికి చేరుకుంటోంది. భద్రతా దళాల పహారా మధ్య శనివారం ఉదయం మార్కెట్లు, దుకాణాలు తెరిచినప్పటికీ పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. బుధవారం నుంచి జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య 54కు చేరుకుంది. అయితే, వాస్తవ సంఖ్య అధికంగానే ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. ఈ 54 మృతదేహాలను చురాచాందపూర్, ఇంఫాల్ ఈస్ట్ జిల్లా, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లోని మార్చురీల్లో భద్రపరిచారు. జాతుల మధ్య జరిగిన ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండొచ్చని భావిస్తున్నారు. శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్ ఘటనల్లో కొండ ప్రాంతానికి చెందిన ఐదుగురు మిలిటెంట్లు మృతి చెందారు. ఈ ఘటనల్లో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. హింసకు కేంద్రంగా మారిన చురాచాంద్‌పూర్, మోరే, కాక్చింగ్, కాంగ్‌పోక్పి జిల్లాల్ని పూర్తిగా ఆర్మీ నియంత్రణలో ఉంచారు. మణిపూర్‌లో ఇప్పటివరకు దాదాపు 10 వేలమంది భద్రతా బలగాలను మోహరించారు. 13 వేలమంది బాధితుల్ని శిబిరాలకు తరలించారు. మణిపూర్‌లో పరీక్షా కేంద్రాలు కేటాయించిన అభ్యర్థులకు నీట్ యుజి 2023 పరీక్ష వాయిదా పడింది. ఉద్రిక్తత నేపథ్యంలో నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం జరగాల్సిన ఈ పరీక్షను మరో తేదీని తర్వాత ప్రకటిస్తారు.

## విమానంలో మహిళకు తేలుకాటు
### ఆలస్యంగా బహిర్గతమైన ఘటన



**న్యూఢిల్లీ, మే 6:** ఎయిర్ ఇండియా విమానంలో ఓ ప్రయాణికురాలిని తేలు కుట్టిన ఘటన కాస్త ఆలస్యంగా బహిర్గతమైంది. ఏప్రిల్ 23న నాగ్‌పూర్ నుంచి ముంబయి వెళుతున్న ఎయిరిండియా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముంబయికి వెళ్తున్న ఎఐ 630 విమానంలో తనను తేలుకుట్టిందని ఓ మహిళా ప్రయాణికురాలు విమాన సిబ్బందికి ఫిర్యాదు చేశారు. దాంతో, ముంబయిలో విమానం ల్యాండ్ అయిన తర్వాత ఆమెను వైద్యుడి వద్దకు తీసుకెళ్లి చికిత్స అందించారు. ఆమె డిశ్చార్జ్ అయ్యారని, ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నదని ఎయిర్ ఇండియా శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. మహిళ ఫిర్యాదుతో అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులంతా దిగిపోయాక విమానంలో ఫ్యూమిగేషన్(క్లీనింగ్) ప్రక్రియ చేపట్టారు. దాంతో, విమానంలో ఉన్న తేలును గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగ కుండా తనిఖీలు చేపట్టి, క్రిమి కీటకాలు లేకుండా చూడా లని కేటరింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఎయిరిండియా నిర్వాహకులు సూచించారు. గతేడాది డిసెంబర్‌లో కూడా ఇలాగే కాలికట్ నుంచి దుబాయ్ వెళుతున్న ఎయిరిండియా విమానం కార్గోలో పామును గుర్తించారు.

## ధృవ్ హెలికాప్టర్‌ను మరోసారి నిలిపివేసిన ఆర్మీ



**న్యూఢిల్లీ, మే 6:** భారత సైన్యానికి చెందిన తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ రెండు రోజుల క్రితం జమ్ముకశ్మీర్‌లో కుప్పకూలింది. ఈఘటనలో ఓ టెక్నీషియన్ దుర్మరణం చెందాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఆర్మీ ధ్రువ్ హెలికాప్టర్ల వినియోగాన్ని మరోసారి నిలిపివేసింది. ఈ మేరకు మిలిటరీ వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ వాహన వినియోగాన్ని నిలిపివేయడం రెండునెలల్లో ఇది రెండోసారి. ఈ యేడాది మార్చి 8వ తేదీన నౌకాదళానికి చెందిన ఎఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురు సిబ్బందిని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌సాయంతో రక్షించారు. ఈఘటన తర్వాత ధ్రువ్ హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధదళాల్లో నిలిపివేశారు. గతనెలాఖరు నుండే సైన్యం వీటి సేవలను పునరుద్ధరించారు. గురువారం ఓ ధ్రువ్ హెలికాప్టర్ కూలిపోవడం గమనార్హం. సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్ముకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేస్తుండగా ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన పబ్బల్ల అనిల్ మృతి చెందారు. ఇద్దరు పైలట్లు గాయపడ్డారు.

# 8 దశాబ్దాల స్థిరాస్థికేసుకు బాంబే హైకోర్టు ముగింపు
## 93 యేళ్ల యజమానికి రెండు ప్లాట్లు అప్పగించాలని ఆదేశం




**ముంబయి,మే 6:** సుమారు ఎనిమిది దశాబ్దాలునడిచిన కోర్టు వివాదానికి బాంబే హైకోర్టు తెరదించింది.దక్షిణ ముంబయిలో రెండు ఫ్లాట్లను ఇంటి యజమానికి అందచేయాలని ఆదేశించింది. ఎనిమిది దశాబ్దాలుగా నడిచిన ఈ వివాదంలో పిటిషనర్‌కు ఇపుడు 93 ఏళ్లు. రూబీ మ్యాన్షన్‌లో మొదటి అంతస్తులోని ఫ్లాట్లు 500 చదరపు అడుగులు, 600 చదరపు అడుగుల ఫ్లాట్లను ఆమహిళకు కేటాయించారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టంపరిధిలో ఆనాడు బ్రిటిష్‌పాలకులు ఈ ప్రైవేటు ఆస్తులన్నింటినీ తమ స్వాధీనం చేసుకునేందుకు వీలు కల్పించింది. 1942 మార్చి 28వ తేదీ ఆనాడు బ్రిటిషర్లు ప్రైవేటు ఆస్తులకోసం ఈచట్టాన్ని తెచ్చారు. జస్టిస్ ఆర్‌డిధనూకా, ఎంఎం సతాయేలతోకూడిన బెంచ్ ఈనెల 4వ తేదీ స్పష్టమైన ఉత్తర్వులు జారీచేసి పిటిషనర్‌కు రెండు ఫ్లాట్లను అందచేయాలని ఆదేశించింది. 1946 జులైలో ఆస్తులస్వాధీనంపై స్పష్టమైన ఉత్తర్వులు రద్దుచేస్తూ జారీ అయినా ఈ ఫ్లాట్లను యజమాని ఆలిస్ డిసౌజాకు అందచేయలేదని ఆమె కోర్టులో కేసు దాఖలు చేసింది. ఈ స్థిరాస్తులను ప్రస్తుతం ఒక మాజీ ప్రభుత్వ ఉద్యోగి వారసులు ఆక్రమించుకున్నారు. డిసౌజా తన పిటిషన్‌లో మహారాష్ట్రప్రభుత్వం, ముంబయి కలెక్టర్లు 1946 జులైనాటి డిరిక్విజిషన్ ఉత్తర్వులను అమలుచేసి ఈ ఫ్లాట్లను తనకు అప్పగించేవిధంగా ఉత్తర్వులు జారీచేయాలనికోరారు. 93 ఏళ్ల ఈ మహిళ అభ్యర్థనను ప్రస్తుత ఆక్రమితదారులు వ్యతిరేకిస్తూ వాదనలు వినిపించారు. తామే చట్టపరమైన వారసులమని చెప్పుకొచ్చారు. 1940 ప్రాం తంలో ఈ ఆవరణలోకి చేరిన డిఎస్ లాడ్‌కు తామే వారసులమని ఆనాటినుంచి రిక్విజిషన్ ఉత్తర్వులను అనుసరించి తామే వారసులమని చెప్పారు. ఆరోజుల్లో లాడ్ ఒక ప్రభుత్వ అధికారిగా సివిల్‌సర్వీసెస్ విభాగంలోపనిచేసారు. రిక్విజిషన్ ఉత్తర్వులు తర్వాత ఉపసంహరించారని, ఇప్పటికీ తన ఫ్లాట్లను తనకు అప్పగించలేదని, తానుమాత్రమే పూర్తి హక్కులున్న యజమానిని అని ఆమె వాదించారు. కోర్టు తన విచారణలో డిసౌజాకు ఎప్పుడూ స్వయంగా ఈ ఫ్లాట్లను అందచేయలేదని, రిక్విజిషన్ ఉత్తర్వులు రద్దుకాలేదని అందువల్లనే సాధ్యంకాలేదని గుర్తించింది. ఇపుడు పిటిషనర్‌కు సంపూర్ణ హక్కులు ఉన్నందున యజమాని డిసౌజాకు ఈ ఫ్లాట్లను ఖాళీచేయించి అప్పగించాలని ఎనిమిది వారాల్లోపు ఈప్రక్రియ పూర్తిచేయాలని హైకోర్టు బెంచ్ ఆదేశించింది.

# జోషీమఠ్‌లో విరిగిపడుతున్న కొండచరియలు
### చార్‌ధామ్ యాత్రికులకు తీరని ఇబ్బందులు



**డెహ్రాడూన్, మే 6:** చార్‌ధామ్‌యాత్రకు మంచు ఆటంకాలతోపాటు కొండచరియలు కూలివడుతుండటం యాత్రికులను ఇబ్బందులు పెడుతోంది. జోషిమఠ్ మలారి నీతి హైవేలో గడచిన రెండురోజులుగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. చమోలి ప్రాంతానికి సమీపంలోను, చైనా సరిహద్దుకు దగ్గరలోను ఉన్న ఈప్రాంతంలో భారీ ఎత్తున మంచుచరియలు విరిగిప డుతుండటంతో చార్‌ధామ్ యాత్రకు ఎక్కువ ఆటంకాలు ఏర్పడ్డాయి. కొండ చరియలునిరంతరం విరిగిపడుతూనే కనిపించాయి. బదరినాథ్‌కువెళ్లే హేలాంగ్ రోడ్డుపై పెద్ద ఎత్తున రాతిబండలు దొర్లుకుంటూ వచ్చిపడటంతో యాత్రికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైవేను విస్తరించే పనుల్లో ఉన్న అధికారులు రాళ్లను బద్దలుకొడుతున్నారు. ఈక్రమంలోనే ఒక పెద్ద బండరాయి దొర్లుకుంటూ వచ్చిపడింది. దీనితో హైవేపైనే రాకపోకలు స్తంభించిపోయాయి. ఆర్మీ వాహనాలు, స్థానికుల రాకపోకలకుసైతం ఇబ్బందులు కలిగాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రస్తుతం ఈ శకలాలను తొలగిస్తోందని జిల్లా కలెక్టర్ హిమాంశు ఖురానా వెల్లడించారు. ఉదయం ఏడు గంటలనుంచి రోడ్డును స్తంభింపచేసారని, రాళ్లు, శిథిలాలతో రోడ్డు మొత్తం నిండిపోయాయని అన్నారు. జోషిమఠ్‌కు 13 కిలోమీటర్ల దూరంలోనే ఈ ప్రాంతం ఉంది. భారీ పరిమాణంలో కొండరాళ్లు దొర్లుకు రావడంకూడా యాత్రికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముందురోజు ట్రాఫిక్ పునరుద్ధరించినా కొండచరియలు ఇప్పటికీ విరిగిపడుతూనే ఉన్నాయి. అలాగే మంచు విపరీతంగా కురుస్తుండటంతో యాత్రికుల వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు అధికారులే అంగీకరించారు. యాత్రికులకోసం అధికార యంత్రాంగం ఆహారపంపిణీ ఏర్పాట్లు చేసింది.

# ఖర్గేతోపాటు ఆయన కుటుంబాన్ని హతమార్చేందుకు బిజెపి కుట్ర: కాంగ్రెస్ సంచలన ఆరోపణ
### బిజెపి నేత మాట్లాడినట్లుగా చెబుతున్న ఆడియో క్లిప్ ప్రదర్శన



**బెంగళూర్, మే 6:** కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చివరిదశకు చేరుకున్నవేళ ప్రధాన పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతోపాటు ఆయన కుటుంబసభ్యులను హత్యగావించేందుకు బిజెపి కుట్ర పన్నిందని కాంగ్రెస్ ఆరోపించింది. శనివారం బెంగళూర్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఎఐసిసి కర్నాటక ఇంచార్జ్ రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా ఈ ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలు తన దగ్గర ఉన్నాయని సూర్జేవాలా తెలిపారు. ఖర్గే కుటుంబాన్ని చంపేయాలన్న ఆడియో క్లిప్‌ను ఆయన ప్రదర్శించారు.

కలబురగి జిల్లాలోని చిత్తాపూర్ నుంచి పోటీ చేస్తున్న బిజెపి నేత మణికంఠ రాథోడ్ ఆ పార్టీ నేతలతో సాగించిన సంభాషణలు ఈ కుట్రకు నిదర్శనమని సూర్జేవాలా అన్నారు. ఖర్గేతోపాటు ఆయన భార్య, పిల్లల్ని ఫినిష్ చేయాలంటూ మాట్లాడిన ఆడియో రికార్డయిందని సూర్జేవాలా తెలిపారు. సూర్జేవాలా విడుదల చేసిన ఆడియోక్లిప్‌లో..రాథోడ్ స్థానిక బిజెపి నేత ఒకరితో మాట్లాడుతూ ఖర్గే కుటుంబం మొత్తాన్ని హత్యగావించాలన్న వ్యాఖ్యలున్నాయి. అయితే, ఆ మాటలు నిజంగానే రాథోడ్‌వేనా అన్నది తేలాలి. రాథోడ్‌కు నేర చరిత్ర ఉందని, ఆయనపై 40కిపైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయని సూర్జేవాలా పేర్కొన్నారు. ప్రధాని మోడీతోపాటు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి రాథోడ్ అత్యంత సన్నిహితుడని సూర్జేవాలా తెలిపారు. కావాలనే ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే పోటీ చేస్తున్న నియోజకవర్గం నుంచి ఓ నేరస్థుడిని బిజెపి నిలబెట్టిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. దళిత కుటుంబంలో జన్మించిన ఖర్గే కాంగ్రెస్‌కు అధ్యక్షుడు కావడాన్ని బిజెపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని సూర్జేవాలా అన్నారు. నిరాశ, నిస్పృహలో ఉన్న బిజెపి ప్రమాదకరమైన ఆలోచనలు చేస్తోందని సూర్జేవాలా ఆరోపించారు.

### దర్యాప్తు జరిపిస్తాం : సిఎం బొమ్మై
### అది నకిలీది : బిజెపి అభ్యర్థి మణికంఠ రాథోడ్



కాంగ్రెస్ ఆరోపణలపై బసవరాజ్ బొమ్మై స్పందించారు.ఖర్గే కుటుంబాన్ని హత్యగావించాలన్న ఆడియోపై దర్యాప్తు జరిపిస్తామని బొమ్మై అన్నారు. ఆ ఆడియో అసలైనదో, కాదో తేలుస్తామని బొమ్మై అన్నారు. తనపై వచ్చిన ఆరోపణలపై రాథోడ్ కూడా స్పందించారు. అది నకిలీ ఆడియో అని ఆయన అన్నారు. ఓటమిభయంతోనే కాంగ్రెస్ తనపై దుష్ప్రచారం సాగిస్తోందని రాథోడ్ విమర్శించారు.ఖర్గే కుటుంబాన్ని హతమార్చే ఉద్దేశం తనకు లేదన్నారు. ఈ ఎన్నికల్లో తాను గెలిచి తీరుతానని రాథోడ్ ధీమా వ్యక్తం చేశారు.

# బ్రిటన్ రాజదంపతులకు దుస్తులు డిజైన్‌చేసిన బెంగాల్ యువతి



**కోల్‌కత్తా, మే 6:** పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ జిల్లాకు చెందిన ఒక గ్రామీణ యువతి బ్రిటిష్‌రాణి కేమిలాకు నూతన డ్రెస్‌ను డిజైన్‌చేసి పంపించింది. అలాగే కింగ్‌ఛార్లెస్ త్రీకి సైతం అద్భుతమైన సూట్‌ను రాయల్‌కుటుంబానికి డిజైన్‌చేసింది. ఇందుకోసం ఆమెను రాజదంపతులు తమ పట్టాభిషేక మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. 29 ఏళ్ల ప్రనియాంక మాల్లిక్ ఫ్యాషన్‌డిజైనర్‌గా కొనసాగుతోంది. కింగ్‌ఛార్లెస్, రాణి కేమిల్లాకు కేవలం పట్టాభిషేక సమయంలో ధరించేందుకు వీలుగా కొత్త దుస్తులను డిజైన్‌చేసి పంపించింది. రాజదంపతులు తాను పంపించిన దుస్తుల డిజైన్లకు ఎంతో ముచ్చటపడ్డారని, తనను ప్రశంసిస్తూ లేఖలు పంపించారని ఆమె సంతోషంతో చెప్పింది. ఒకటి ఇమెయిల్ మరోటి లేఖ బకింగ్‌హామ్ పేలస్‌నుంచి వచ్చిందంటే సామాన్య విషయం కాదని ఆమె వెల్లడించింది. సింగూర్ రైల్వేస్టేషన్‌కు 12 కిలోమీటర్లదూరంలోని బదినాన్‌గ్రామం మాలిక్ స్వస్థలం. పట్టాభిషేక వేడుకలకు హాజరయ్యేందుకు తనకు ఆహ్వానం అందినప్పటికీ ఆరోగ్యకారణాల రీత్యా తాను వెళ్లలేకపోతున్నట్లు ఆమె తెలిపింది. తన వైద్యులు తనను బయటి పర్యటనలకువెళ్లవద్దని సూచించారన్నారు. అయితే కోల్‌కత్తాలో బ్రిటిష్ డిప్యూటి హైకమిషన్ ఏర్పాటు చేసే వేడుకలకు తాను హాజరవుతున్నట్లు వెల్లడించింది. మాల్లిక్ 2019లో ఇటలీలో జరిగిన ఫ్యాషన్ మారథాన్ డిజైనింగ్‌పోటీల్లో విజేతగా నిలిచింది. మిలన్‌లో 2020లో నిర్వహించిన పోటీల్లో స్టైలిస్ట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయింది. భారత్‌లోగత ఏడాది రియల్‌సూపర్‌వుమన్ అవార్డును సాధించింది. బ్రిటన్ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో కూడా ఆమె దుస్తుల డిజైన్లుప్రదర్శిస్తారని మాల్లిక్ తెలిపింది.

# కారులో వెంబడించి దొంగలను పట్టుకున్న బిజెపి ఎంపి

**పాట్నా, మే6:** ఔరంగాబాద్ బిజెపి ఎంపి సుశీల్‌కుమార్ సింగ్ కారులో వెంబడించి దొంగలను పట్టుకున్నారు. ఈ ఘటన బరున్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సుశీల్‌కుమార్ సింగ్ కారులో వెళుతున్న సమయంలో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోతున్నారు. ఇది గమనించిన ఎంపి దొంగలను వెంబడించాడు. మధుపుర్ అనే గ్రామం దగ్గరకు రాగానే దొంగలు ప్రయాణిస్తున్న బైక్ బురదలో కూరుకుపోయి కిందపడ్డారు. వెనుక నుండి వెంబడిస్తున్న ఎంపి కారును గమనించిన దొంగలు పొలాల వైపు పరుగెత్తారు. వెంటనే దొంగలను వెంబడించాలని తన సెక్యూరిటీ సిబ్బందికి ఎంపి సూచించారు.దాంతో వారు దొంగలను వెంబడించి పట్టుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితులు టింకు కుమార్, ఆనంద్‌కుమార్, ఠాకూర్‌లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల్లో ఒకరి నుండి తుపాకీతో పాటు లైవ్ కాట్రిడ్జ్‌లు, మొబైల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను వెంబడించి పట్టుకున్న ఎంపిని పలువురు అభినందించారు. ఒక దశలో ఎంపి ప్రయాణిస్తున్న కారు దొంగల వద్దకు రాగానే ఓ వ్యక్తి తన దగ్గర ఉన్న గన్‌ను తీసి ఎంపిని చంపేస్తానని బెదిరించాడు. అయినా ఎంపి వారిని పట్టుకోవాలని సెక్యూరిటీకి చెప్పారు. నిందితుల వద్ద నుండి గొలుసు స్వాధీనం చేసుకుని మహిళకు అందచేయడంతో ఆమె ఎంపికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 69 కోట్లకు చేరువగా వైరస్ కేసులు
## 69 లక్షలకు చేరుతున్న కరోనా మరణాలు

**జెనీవా, మే 6:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో ఆందోళన పెరుగుతోంది. కరోనా మూల వేరియంట్ ఒమిక్రాన్ ఉపవేరియంట్లు మరింతగా రావడం, ఇన్‌ఫ్లుయేంజాకేసులు పెరుగుతుండటంతోప్రపంచదేశాల్లో వైరస్ ఆందోళన మరింతపెరిగింది. ప్రపంచవ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 68.77 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.71 లక్షలమందిచనిపోయారు. మరో 39,214 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 6365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 16.30 లక్షలమంది చనిపోయారు. మరో 6397 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.82 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,685 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06 లక్షలకుపైగానమోదయ్యాయి. ఇవికాకుండామరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,130 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండామరో 4,76,876మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైరస్‌తో సతమతమవుతున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416మంది చని పోయారు. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,303 మంది ఇప్పటికీ ఆందోళన కరపరిస్థితుల్లోనే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.






## రాజరికాన్ని వ్యతిరేకిస్తూ లండన్‌లో నిరసనలు

**లండన్, మే 6:** లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబేలో అంగరంగ వైభవంగా కింగ్ ఛార్లెస్3, కేమిల్లాల పట్టాభిషేకమహోత్సవం వేడుకలు జరుగుతుంటే మరోపక్క లండన్ వీధుల్లో రాజరికాన్ని, రాజరిక కుటుంబాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రాజరికవ్యతిరేక గ్రూప్ రిపబ్లిక్ ఇందుకు సంబంధించి బకింగ్‌హామ్ పేలస్‌నుంచి వెస్ట్‌మినిస్టర్ అబేకు వచ్చే మార్గంలోనే నిరసనలు తెలిపేందుకు ముందుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఆరుగురునిర్వాహకులను అరెస్టుచేసి వందలాది ప్లకార్డులను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే తమను ఎందుకు అరెస్టుచేసిందికూడా పోలీసులు చెప్పలేదని ఒక రిపబ్లిక్‌కార్యకర్త లండన్‌లోని ట్రఫాల్గర్‌స్క్వేర్‌వద్ద తెలిపాడు. రిపబ్లిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గ్రాహమ్ స్మిత్ కూడా అరెస్టుచేసిన ఆరుగురిలో ఒకరు. ఆయన మాకు రాజు కాదని చెపుతున్న ప్లాకార్డులు ధరించి ఉన్నందుకే వీరిని అరెస్టులు చేసినట్లు వెల్లడించారు. కొందరు కార్యకర్తలు గ్రాహమ్ స్మిత్‌ను విడుదలచేయాలంటూ నినాదాలుచేస్తే మరికొందరు గాడ్‌సేవ్‌కింగ్ అంటూ బ్రిటన్ జాతీయ పతాకాలను ఎగురవేసారు. పట్టాభిషేక వేడుకల సందర్భంగా బ్రిటన్‌ప్రభుత్వం పోలీసులకు కొత్త అధికారాలను దఖలుపరిచింది. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఎవరినైనా ముందస్తుగా అరెస్టులుచేసే అధికారాలు దఖలుపడ్డాయి. గతవారంలోనే శిలాజ ఇందనాలకు నిరసనగా నిరసనలు వెల్లువెత్తడంతో కఠిన చట్టాలను నిబంధనలను అమలుకు తెచ్చారు. ఎలాంటిముందస్తు అనుమతులు లేకుండా నిరసనలకు దిగిన వారికి కఠిన కారాగారశిక్షకూడా ఉంటుందని హక్కుల కార్యకర్తలు చెపుతున్నారు. శాంతియుత పరిస్థితికి విఘాతం కలిగించారని కేవలం ఏడుగురిని మాత్రమే అరెస్టు చేసామని, వేడుకలు పూర్తి అయిన తర్వాత వారిని నిబంధనలను అనుసరించి విడుదల చేస్తామని ప్రకటించారు.



### రెజ్లింగ్ సమాఖ్యచీఫ్‌పై విచారణ జాప్యం
## బ్రిజ్ భూషణ్ అరెస్టుపై పోలీసుల తాత్సారం

**న్యూఢిల్లీ,మే 6:** మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌ను ఢిల్లీపోలీసులు ఇప్పటికీ విచారణ ప్రారంభించలేదు. రెండు ఎఫ్‌ఐఆర్‌లు ఆయనపై నమోదుచేసినా వాటిపై దర్యాప్తును మాత్రం ఇప్పటికీ ప్రారంభించలేదు. పోక్సో చట్టంతోపాటు లైంగిక నేరాల కేసులు కూడా నమోదుచేసారు. 14రోజులక్రితం ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసినా ఇప్పటికా సింగ్‌కు పోలీసులు సమన్లు జారీచేయలేకపోతున్నారు. ఏడుగురు రెజ్లర్లనుంచి వాంగ్మూలాలను సేకరించామని, ఇకపై సింగ్‌కు సమన్లు జారీచేయాల్సి ఉందని పోలీస్ అధికారులు చెపుతున్నారు. ఐపిసి 354 సెక్షన్‌కింద ఒక మహిళను లైంగిక చర్యలకు రావాలిన ఒత్తిడిచేసిన నేరం కింద నమోదయచేసారు. 354 ఎ కింద లైంగిక వేధింపులు, 354డి పదేపదే వెంటపడటం వంటి అభియోగాలునమోదుచేసారు. అలాగే పోక్సో చట్టం సెక్షన్‌పదికిందకూడా కేసులునమోదయ్యాయి. రెజ్లింగ్ సమాఖ్యచీఫ్‌పై నాన్‌బెయిలబుల్‌కేసులునమోదయినందున ముందు ఆయన్ను అరెస్టుచేసి దర్యాప్తుచేయాలన్న డిమాండ్‌కూడా వస్తోంది ఆరోపణలు రుజువైతే చీఫ్‌కు ఏడేళ్లపాటు కారాగారశిక్ష పడుతుందని న్యాయనిపుణులుచెపుతున్నారు. అరెస్టుచేయడం అనేది పూర్తిగా పోలీసుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని, తీవ్రస్థాయి నేరాల్లో సహజంగానే ముందు అరెస్టుచేస్తారని, పోక్సో చట్టంకింద కేసులన్నింటినీ నాన్‌బెయిలబుల్‌కేసులుగా పరిగణిస్తారని, దర్యాప్తు అవసరమైన పక్షంలో అరెస్టు లేదా అదుపులోకి తీసుకుని విచారణచేయడం సహజంగా జరగాలని సుప్రీంకోర్టు న్యాయవాది వినీత్‌జిందాల్ తెలిపారు. అరెస్టులో జాప్యం జరుగుతున్నదంటే దర్యాప్తు పూర్తికాకపోవడమేనని చెపుతున్నారు. ముందు నలుగురు బాలికల స్టేట్‌మెంట్లను మేజిస్ట్రేట్ సమక్షంలో నమోదుచేయాలి. ఇప్పటికీ అది జరగలేదని రెజ్లర్లు ఆరోపిస్తున్నారు.

## ఉక్రెయిన్ అధ్యక్ష భవనంపై డ్రోన్ సంచారం, కూల్చేసిన సైన్యం



**కీవ్, మే 6:** రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఇటీవల డ్రోన్ దాడి కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ దాడి ఉక్రెయిన్ చేసిందేనని రష్యా అధికారులు ఆరోపించగా తమకు సంబంధం లేదని ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ వివరించారు.తాజాగా ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఓ డ్రోన్ కలకలం రేపింది. ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ కార్యాలయంపైన డ్రోన్ ఎగరడంతో సైన్యం అప్రమత్తమైంది. ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది ఆ డ్రోన్‌ను కూల్చేశారు. జెలెన్‌స్కీ ఆఫీసుకు దగ్గర్లో ఉండగా గాలిలోనే డ్రోన్‌ను పేల్చేశారు. తమ శత్రువులే ఈ డ్రోన్‌ను ప్రయోగించారని ఉక్రెయిన్ ప్రెసిడెన్షియల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అండ్రేయ్ యెర్మాక్ ఆరోపించారు. డ్రోన్‌ను గాలిలో ఉండగానే కూల్చేశామని ప్రకటించారు. ఆతర్వాత కూల్చేసిన ఆ డ్రోన్ తమదేనని యెర్మాక్ వివరించారు. సైన్యానికి చెందిన ఆ డ్రోన్ రొటీన్ చెకప్‌లో భాగంగా గాల్లోకిఎగిరిందని చెప్పారు. అయితే కాసేపటికి అదుపుతప్పడంతో ముం దు జాగ్రత్త చర్యగా దానిని కూల్చేసినట్లు పేర్కొన్నారు. కీవ్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. గాల్లో ఎగురుతున్న డ్రోన్‌ను గుర్తించిన సైన్యం అది అధ్యక్షుడి ఆఫీసుకు దగ్గరల్లోకి వస్తుండగా మిసైల్ తో కూల్చేసింది.డ్రోన్‌ను తాకిన మిసైల్‌గాలిలోనే పేలిపోవడం కనిపించింది.

## గోవా ఎయిర్‌పోర్టులో పట్టుబడిన డ్రగ్స్

**పనామా, మే 6:** గోవా అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. రూ.17 కోట్ల విలువ చేసే 1.1 కేజీల కొకైన్, 5970 నైట్రాజెపం టాబ్లెట్స్‌ను నార్కోటిక్స్ అధికారులు సీజ్ చేశారు. ఢిల్లీ నుండి గోవా చేరుకున్న ఇద్దరు నైజీరియన్స్‌తో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. డ్రగ్స్ రిసీవ్ చేసుకోవడానికి ఇద్దరు నైజీరియన్స్ ఢిల్లీ నుంచి గోవాకు వస్తున్నట్లు నార్కో టిక్స్ అధికారులకు సమాచారం అందడంతో గోవా ఎయిర్‌పోర్టులో మాటు వేశారు. డ్రగ్స్‌ను నైజీరియన్స్‌కు అందచేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ పట్టుబడడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రయాణికులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. రూ.1.25 కోట్ల విలువ చేసే 2.4 కేజీల బంగారం సీజ్ చేశారు. ఈ కేసులో ఇద్దరు దుబాయ్ ప్రయాణికులను అరెస్ట్ చేశారు. బంగారాన్ని పేస్టుగా మార్చి లగేజ్ బ్యాగ్‌లో దాచి తరలించేందుకు ప్రయత్నాలు చేశారు. ఎయిర్‌పోర్టులో తనిఖీలు జరుగుతుండగా కస్టమ్స్ అధికారులకు నిందితులు అడ్డంగా దొరికిపోయారు. అలాగే ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఫేక్ పాస్‌పోర్టుతో కెనడా వెళ్లేందుకు ఫేక్ పాస్‌పోర్టుతో ప్రయాణికులు సిఐఎస్‌ఎఫ్ భద్రతా దళాల తనిఖీలో పట్టుబట్టారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులకు అప్పగించారు. ఫేక్ పాస్‌పోర్టుల వ్యవహారంపై అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. ప్రయాణికుల లగేజీని కస్టమ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ఆదాయాన్ని పెంచాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు సూచించారు. ఇందుకుగాను నిర్ణయించిన లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. గత 2022-23లో 72,564 కోట్ల రూపాయల మేర పన్నుల వసూలు చేసి లక్ష్యాన్ని సాధించడంలో చరిత్ర సృష్టించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ ఆదాయాన్ని పెంపుదల చేసే విషయమై

# పన్నుల ఆదాయాన్ని పెంచాలి

- సంక్షేమ పథకాలకు ఇదే ఆధారం
- వాణిజ్య పన్నుల మేధోమథనంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మేధోమథన సదస్సులో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 85,413 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని తెచ్చుకునేందుకు నిర్ధారించిన లక్ష్యాలను అధికమించాలన్నారు.

దేశంలోని ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు వ్యయం చేయాల్సి వస్తోందని చెప్పారు. ఈ నిధుల సమీకరణలో వాణిజ్య పన్నులదే సింహభాగమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవడం అనేది పన్నుల ఆదాయంపైనే ఆధారపడి ఉందన్నారు. మిషన్ భగీరథ, రైతు బంధు, పశువుల అంబులెన్స్, మెడికల్ కాలేజీలు ఇలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికి మోడల్‌గా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రతీ రూపాయి అట్టడుగు వర్గాల కోసం వినియోగించబడుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వివరించారు. కేంద్రం నుండి సెస్ తీసుకోని ఏకైక రాష్ట్రం మందేనని తేల్చిచెప్పారు. తలసరి ఆదాయం 1,12,162 రూపాయల నుండి 2,65,942 రూపాయలకు చేరుకుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొలమానమన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యర్శి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వద్ద మహానగర సంకీర్తనలో పాల్గొన్న డాక్టర్ శోభారాజు

### శోభారాజు ఆధ్వర్యంలో
# మహానగర సంకీర్తన
### పాల్గొన్న త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి

హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 6, ప్రభాతవార్త: 615వ అన్నమాచార్యుల వారి జయంతి సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజు సారథ్యంలో చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ట్యాంక్‌బండ్ అన్నమయ్యవిగ్రహం వరకు 'మహానగర సంకీర్తన' శనివారం నిర్వహించారు. అన్నమయ్య సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని కన్నులపండువగా ఊరేగించారు. వేంకటేశ్వరస్వామి వేషధారణలో సాందీప్, అన్నమయ్య వేషధారణలో మానసపటేల్ పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్‌పై అన్నమయ్య వవిగ్రహం వద్ద సంకీర్తనా కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి హాజరై అనగ్రహ భాషణం చేశారు. ప్రఖ్యాత గాయకుడు వేణుశ్రీరంగం 'పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా', 'మానస ఆచార్య' 'అదివో చూడరో' సంకీర్తన ఆలపించగా, సాందీప్ 'రాత్రి పగలు రాధిక', 'మా విన్నపము' సంకీర్తనలతో ఆకట్టుకున్నారు. ఆద్యంతం డాక్టర్ శోభారాజుతోపాటు వారి శిష్యబృందం అన్నమాచార్య భావనావాహిని విద్యార్థులు 'హరి అవతారమీతడు', 'అప్పని వరప్రసాది', 'తాళ్లపాక అన్నమాచార్య', 'వేడుకుందామా', 'కొలిచితే రక్షించే గోవిందుడితడు' సంక్తీనలతో ఉత్తేజపరిచారు. అనంతరం అతిధులుగా పాల్గొన్న వారిని, కళాకారులను డాక్టర్ శోభారాజు, డాక్టర్ నందకుమార్ సత్కరించారు. అనంతరం హారతి, ప్రసాదాలను అందించారు.

## మణిపూర్‌లోని తెలంగాణ వాసుల కోసం హెల్ప్‌లైన్

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: అల్లర్లలో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులను రక్షించేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌లైన్‌ను ఏ ర్పాటు చేశారు. ఈ మేరకు డిజిపి అంజనీ కుమార్ శనివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ హెల్ప్‌లైన్‌కు మహిళా భద్రతా విభాగం డిఐజి సుమతి ఇంఛార్జి గా వుంటారని డిజిపి తెలిపారు. 7901643283 నంబర్‌తో హెల్ప్‌లైన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. మణిపూర్‌లో చదువుకునేందుకు వెళ్లిన విద్యార్థులతో పాటు ఇ తర పౌరులను రక్షించేందుకు, వారిని వెనక్కు రప్పించేందుకు పోలీసు శాఖ చర్యలు చేబట్టిందని ఆయన వెల్లడించారు. హెల్ప్‌లైన్‌తో పాటు డిజిపి ఎట్‌దరేట్ ఆఫ్ టిఎస్ పోలీస్.జిఓవి.ఇన్ అనే మెయిల్ కూడా బాధితులు, వారి బంధువుల కోసం అందుబాటులో వుంచారు. ఈ విషయంలో బాధితులకు సహాయం చేసేందుకు రాష్ట్ర పోలీసులు మణిపూర్ పోలీసులతో సమన్వయం చేస్తున్నారని డిజిపి తెలిపారు.

## విఓఎలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

### ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: ఆ గ్రామాల్లో చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్(వీవోఏ)లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వీరికి ఇచ్చే జీతభత్యాలతో కేంద్ర కంట్రిబ్యూషన్ ఉం డాలని కోరారు. వివోఏలు తన డిమాండ్ల సాధనకు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19వేల మంది ఉద్యోగులు ఉన్నారని.. వారు డ్వాక్రా గ్రూపులను సమన్వయం చేస్తూ వారికి లోన్‌లు ఇప్పించి, నెలనెలా కట్టేవిధంగా చూడటం, రికార్డు పనులు చేస్తుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలనే కాకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి జీవన జ్యోతి లాంటి ప్రభుత్వ పథకాలకు కూడా వారి సహకారం గ్రామస్థాయిలో ప్రముఖంగా ఉంటుందని గుర్తు చేశారు. హరితహారంలో భాగంగా విత్తన బంతులు తయారు చేయడం వారి బాధ్యత అని కూనంనేని గుర్తు చేశారు. రోజుమొత్తం కష్టపడి పనిచేసినా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో వారికి రూ. 130 మాత్రమే దినసరి వేతనం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అవసరమైన ఆరోగ్య కార్డులు ఇన్సూరెన్స్, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని కూనంనేని డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయుటకు నప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 31

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 6: రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 31 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,867పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5538 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,29,288మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు కరోనా నుంచి 8,39,492 మంది కోలుకోగా (99.48 శాతం) శనివారం 41 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 264కు చేరింది. శనివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 16 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వార్డు కమిటీలను స్థానికులతో ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: అధికారులతో నడిచే ప్రస్తుత వార్డు కార్యాలయాల స్థాపనను నిలిపివేసి వాటి స్థానంలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి తాజాగా మంత్రికి లేఖ రాశారు. ప్రతీ వార్డులో స్థానికులతో వార్డు కమిటీలు వేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. ఇక జిహెచ్‌ఎంసిలోని ప్రతీ వార్డులో స్థానికులు, మహిళలు, నిష్ణాతులు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కమిటీ నియమించాలని చెప్పారు. వార్డు కమిటీలు జిహెచ్‌ఎంసికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాయని, మున్సిపల్ పాలనలో పారదర్శకత, పనుల్లో అవినీతి అరికట్టడం వంటి వాటిని వార్డు కమిటీలు నిర్వహిస్తాయన్నారు. అయితే జిహెచ్‌ఎంసి ఎన్నికలు జరిగి మూడేళ్లయినా వార్డు కమిటీల నియామకంపై ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోపక్క రాజ్యాంగం ప్రకారం వార్డు కమిటీలను నియమించకుండా దానికి సమాంతరంగా వార్డు స్థాయిలో 10మంది అధికారులతో పాలనకై నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఈ చర్య ప్రజలను పాలనలో, నిర్ణయంలో భాగస్వాములు చేసే బదులుగా తమ సమస్యలకు పరిష్కారం చూపమని అధికారులను వేడుకునే పరిస్థితి కల్పిస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణం వీటికి బదులుగా స్థానికులతో వార్డు కమిటీలను నియమించాలని మంత్రికి సూచించారు.

## చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- సినీకార్మికుల సమస్యలు పరిష్కరించండి
- మంత్రి తలసానితో టిఎస్ సినిమా సంఘాల భేటీ



హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: తెలుగు చలన చిత్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, తెలంగాణ సినిమా అండ్ టివీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు హైదరా బాద్‌లో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో శనివారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, మూర్తి, స్టిల్ ఫొటో గ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ణకోట వెంకటేశ్‌తో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయి తాము ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తెలంగాణ కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. తమ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో అనుబంధంగా ఉందన్నారు. అంతేకాకుండా తమకు 22 క్రాఫ్ట్ యూనియన్‌లు సైతం అనుబంధంగా ఉండి దాదాపు 7 వేల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు చెప్పారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని, అయితే అదే సమయంలో తెలంగాణకు చెందిన తమకు మాత్రం మొడిచెయ్యి చూపి అన్యాయం చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమకు చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అలాగే తెలంగాణకు చెందిన అన్ని సినిమా యూనియన్ల వారికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ సినిమా కార్మికు లకు పని కల్పించాలని 2018 సంవత్సరంలో జీవో విడుదలైనా, వివక్షతతో తెలంగాణ సినిమా కార్మికులకు పని చెప్పకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మంత్రి కలిసిన ఈ ప్రతినిధి బృందంలో చిత్ర పరిశ్రమకు చెందిన తెలంగాన సినీ కార్మిక సంఘాల నేతలు పలువురు ఉన్నారు.

## దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:రాష్ట్రంలోని దివ్యాంగులకు ట్యాబ్ ట్యాబ్‌లు ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అర్హులైన వారికి వీటిని అందచేయనుంది. ఇందుకు అర్హులైన దివ్యాంగుల జాబితాలను రూపొందించేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. మరోపక్క సదరన్ క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు సర్టిఫికెట్లను అందచేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాకుండా చక్రాల కుర్చీలను పంపిణీ చేయాలని తెలిపింది. ఇందుకుగాను వారికి అనుకూలంగా ఉండేవిధంగా కొత్తరకం బ్యాటరీ సైకిళ్లను తయారు చేయించాలని పేర్కొంది.

## పిఇసెట్-2023
## 16వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)-2023కి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 16 వరకు అవకాశం కల్పించినట్టు పీఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీఈడీతోపాటు, డీపీఈడీలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 16 వరకు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులేనని తెలిపారు. విద్యార్థులు పొడిగించిన గడువు తేదిలను ఉపయోగించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు బీపీఈడీకి 1220 మంది దరఖాస్తు చేసుకోగా.. డీపీఈడీకి 717 మంది దరఖాస్తు చేసుకున్నారని కన్వీనర్ తెలిపారు. జూన్ 1 నుంచి పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించిన పీఈసెట్ షెడ్యూల్‌లో ప్రకటించారు.

## మినీమహానాడుకు పార్టీ శ్రేణులు
# అధిక సంఖ్యలో తరలిరావాలి

- ములుగులో 9న మినీమహానాడు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాక
- పార్టీ రాష్ట్ర పరిశీలకుడు అజ్మీర రాజునాయక్



ములుగు, మే 6, ప్రభాతవార్త: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 9 ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వహించే మినీమహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమా నులు హాజరై విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజు నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం టిడిపి అసెంబ్లీ నియోజక వర్గాల ఇంచార్జీలతో కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంతో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి క్యాడర్‌ను ఆయన ఏకం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమం విజయవంతానికి ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఇంచార్జీ ఏర్ల వెంకన్న, మహబూబాబాద్ ఇంచార్జీ భూక్య సునీత మంగిలాల్, నర్సంపేట ఇంచార్జీ అడప నర్సింగ రావు, డోర్నకల్ ఇంచార్జీ దారావత్ వెంకటేశ్ నాయక్, ఇల్లందు ఇంచార్జీ ముద్రగడ వంశీ, పినపాక ఇంచార్జీ మాధవీలత, భద్రాచలం ఇంచార్జీ ఈసం శశిధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, ములుగు జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు సలీం, అఃల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టిఎస్‌ఆర్‌జెసి ప్రవేశపరీక్ష

### పరీక్షకు 49,836 మంది హాజరు

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్‌ఆర్‌జేసీ సెట్-2023 పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించినట్టు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 59,340 మంది విద్యార్థులు టీఎస్ ఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 55,232 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా.. వారిలో 49,836 మంది పరీక్షకు హాజరైనట్టు రమణకుమార్ తెలిపారు. ఈ యేడాది ఏప్రిల్‌లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు కూడా పరీక్ష రాయడానికి అవకాశం కల్పించినట్టు రమణ కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రశాంతంగా పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. 15 రోజుల్లో టీఎస్ ఆర్‌జేసీ ఫలితాలను విడుదల చేయనున్నట్టు రమణకుమార్ చెప్పారు.

## నేటితో ముగియనున్న జెఇఇ అడ్వాన్స్‌డ్ దరఖాస్తుల స్వీకరణ

### పరీక్షను నిర్వహించనున్న గువహటి ఐఐటీ

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: నేటి(ఆదివారం)తో జెఇఇ అడ్వాన్స్‌డ్-2023 పరీక్షకు రిజిస్ట్రేషన్ల గడువు ముగియనుంది. గత నెల 29 నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లను తీసుకుంటున్న సంగతి తెలిసిందే. గువహటి ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నేటితో దరఖాస్తు గడువు ముగియనున్నప్పటికీ .. దరఖాస్తు ఫీజును మాత్రం 8 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. మే 29 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డ్స్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 పరీక్షను జూన్ 4న పేపర్-1ను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. పేపర్-2 ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్‌కు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 11న విడుదల చేయనున్నట్టు గువహటి ఐఐటీ ప్రకటించింది. జూన్ 18న అడ్వాన్స్‌డ్ ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన వారిలో 2.50 లక్షల మంది అడ్వాన్స్‌డ్‌కు అవకాశం కల్పించారు.

### రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ..
## సిఎం వ్యక్తిగత కార్యదర్శిగా మహారాష్ట్ర వాసి నియామకం
### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: తెలంగాణలో నిరుద్యోగులకు సిఎం కెసిఆర్ అన్యాయం చేస్తూ, మహారాష్ట్రకు చెందిన వ్యక్తికి సిఎం సెక్రటరీగా నియమించుకుని లక్షన్నర రూపాయల జీతం ఇస్తూ ఎలా నియమించుకుంటారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు మానవతారాయ్, రియాజ్, చరణ్ కౌశిక్, చారగొండ వెంకటేష్, చెరగని దయాకర్, బాలలక్ష్మిలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారన్నారు. ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తే 15 పేపర్స్ లీక్ అయ్యాయన్నారు. ప్రభుత్వం పేపర్ లీక్‌ల ఆధారంగా పరీక్షలు రద్దు చేసిందన్నారు.

ఇంత దారుణంగా పేపర్స్ లీక్ అయితే ప్రభుత్వం బాధ్యత వహించి చర్యలు తీసుకోకపోగా, అదే కమిటీ చేత పరీక్షలకు సమాయత్తం అవడం దుర్మార్గం అన్నారు. నిరుద్యోగులపై జరిగిన అన్యాయంపై టిపిసిసి పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ నెల 8న యువ సంఘర్షణ సభ పేరుతో సరూర్‌నగర్‌లో సభ నిర్వ హిస్తున్నామన్నారు. ఏఐసిసి అగ్రనేత ప్రియాంకగాంధీ సభకు వచ్చి నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో ఒక్కరు కూడా సిఎం దగ్గర సెక్రటరీగా పనిచేసేందుకు పనికరారా అంటూ సీనియర్ నేత మానవతారాయ్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఉద్యోగులు ఇస్తే తెలంగాణ వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

# విద్యార్థుల కోసం కస్తూర్బా టీచర్లను పర్మనెంట్ చేయాలి

- విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో ఆర్.కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ (సైఫాబాద్), మే 6, ప్రభాతవార్త: లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కస్తూర్బా పాఠశాలలో పర్మినెంట్ టీచర్లను తీసుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 937 మంది కస్తూర్బా పాఠశాలల టీచర్లను కాంట్రాక్ట్ టీచర్లు_గా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది శనివారం సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్రం నలు మూలల నుంచి వచ్చిన టీచర్లు పాల్గొన్నారు. ఈ ముట్టడికి నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసం గిస్తూ రెండేళ్ల క్రితం కస్తూర్బా పాఠశాలల్లో 937 మంది టీచర్లను ప్రభుత్వం మెరిట్ ఆధారంగా భర్తీ చేయడం జరిగిందన్నారు. వీరికి రాత పూర్వకంగా ఏలాంటి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వకుండా కేవలం మౌఖికంగా విధుల్లోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరిని ప్రతి ఏడాది మార్చి మాసంలో తొలగించి తిరిగి ఆగస్టు నెలలో తీసుకోవడం జరుగుతున్నదని, 2021 నవంబరు నుంచి పనిచేస్తున్న వీరిని యధాతదంగా కొనసాగించాలని, సమాన పనికి సమానవేతనం అన్న నిబంధల ప్రకారం వీరికి కనీసం పనిదినాలకు సరిపడ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

గత జనవరి మాసం నుంచి వర్క్ ఫ్రమ్ హోం డ్యూటీ, డే బై డే డ్యూటి చేసిన వారికి కేవలం 7 రోజులు మాత్రమే వేతనం చెల్లించడం దారుణమన్నారు. వీరిని తాత్కాలిక పోస్టులలో మళ్ళీ తాత్కాలిక ఉగ్యోగులుగా నియమించరాదన్నారు. ఒక వైపు సిఎం కెసిఆర్ మన ఊరు-మన బడి పథకం కింద ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యా ప్రమాణాలు పెంచడానికి 7,200 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారని కాని విద్యా శాఖాధికారులు టీచర్లను తొలగిస్తూ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మానవతా దృక్పథంతో పరిశీలించి విద్యార్థుల విద్యా బోధనకై 937 మంది టీచర్లను తక్షణమే విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని, అంతేకాకుండా రాష్ట్రంలోని వివిధ పాఠశాలలో ఖాళీగా ఉన్న 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అవినీతి ఎమ్మెల్యేలను, ఐఎస్ అధికారులను తక్షణమే విధుల్లోంచి తొలగించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ ముట్టడిలో బిసి నాయకులు భూపేష్‌సాగర్, జిల్లపల్లి అంజి, అనంతయ్య, ప్రభాకర్‌రెడ్డి, నాని, మధుసూదన్‌రావు, టీచర్లు శకుంతలాదేవి, వి.కుమారి, ఎం.రాణి, డి.రాజశ్రీ, పి.మంజుల, ఉపేంద్ర, సునిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు విద్యా శాఖ కమీషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న బిఆర్ఎస్



## ఇప్పటి వరకు కోటీ 34 లక్షల 53వేల 975 మందికి కంటి పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** కంటి వెలుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు కోటీ 34 లక్షల 53వేల 975 మందికి కంటి పరీక్షలు చేశారు. దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి 19లక్షల 95వేల 659 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందజేశారు. అందులో 63లక్షల 18వేల 637 మంది పురుషులు, 71లక్షల 20వేల 703 మంది స్త్రీలు, 7042 ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 98లక్షల 77వేల 475 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం,వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యలపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శనంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా గత జనవరి 18 నుంచి జూన్ 15 వరకు వంద రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు 85శాతం కంటి పరీక్షలు పూర్తి అయ్యాయి. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాల్లో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పలు శాఖల అధికారులు విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణ, రోజువారి సమీక్షలు,విశ్లేషణ,వీడియో కాన్ఫరెన్స్,సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీలుగా అమలు చేస్తున్నారు. నివారించదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో సిఎం కెసిఆర్ ప్రారంభించిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నది. 2018లో నిర్వహించిన,మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా, కోటీ 50లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, 50లక్షల కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈసారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికి కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఇప్పటి వరకు 69 రోజుల పనిదినాల్లో ఒక కోటీ 34లక్షల 53వవేల 975 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యానికి మించి రెండు కోట్లకు చేరుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నది. డిఎంహెచ్వోలు, డిప్యూటీ డిఎం హెచ్వోలు,ప్రోగ్రాం ఆఫీసర్లు,మెడికల్ ఆఫీసర్లు,కంటి వైద్యులు,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు, డీఈవోలు సహా పంచాయతీ రాజ్,మున్సిపాలిటీ,ఇతర శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు 9875 గ్రామ పంచాయతీ వార్డులు,మరో 3058 మున్సిపల్ వార్డులలో కంటి పరీక్షలు పూర్తిచేశారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం పురోగతిపై రోజు వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్నారు. ఎంత మందికి పరీక్షలు నిర్వహిం చారు. ఎంత మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. అనే అంశాలపై ప్రతిరోజూ తెలుసుకుంటున్నారు.

## మణిపూర్ తగులబడుతుంటే రోడ్ షో లా: మోడీపై విరుచుకుపడ్డ ఒవైసీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** మణిపూర్ తగలబడుతుంటే జమ్మూకశ్మీర్‌లో సైనికులు చనిపోతుంటే,కర్ణాటకలో ప్రధాని మోడీ రోడ్‌షోలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి-ప్రధాని మోడీ తీరును ఆయన తీవ్రంగా గర్హించారు. మణిపూర్ కాష్టంగా మారుతుంటే, మరో వైపు పాకిస్తాన్ మద్దతు ఉన్న ఉగ్రవాదలు మన సైని కులను చంపుతున్నారని,ఇప్పటికే ఐదుగురు సైనికుల ప్రాణాలను బలిగొన్నారని అన్నారు. మణిపూర్‌లో హింస చెలరేగుతోందని, అక్కడ గ్రామాలకు గ్రామాలే తగులబడిపోతున్నాయని పేర్కొన్నారు. అసదుద్దీన్... మణిపూర్ లోని ప్రజలు తమ ఇళ్ల వదిలి పారిపోతుంటే మోడీ మాత్రం కేరళ స్టోరీ అనే ఫిక్షన్ సినిమా గురించి మాట్లాడటం విచాకరం అని ఓవైసీ అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి అసత్యాలు,తప్పుడు ప్రచారాలతో తీసిన సినిమా 'ది కేరళ స్టోరీ'ని నరేంద్ర మోడీ ఆశ్రయించాల్సి వచ్చింది' అని ట్వీట్ చేశారు. ఈ మేరకు ప్రధాని మాట్లాడుతున్న వీడియోను షేర్ చేశారు.

## తెలంగాణ టిడిపిలో కాట్రగడ్డ ప్రసూన, సామ భూపాల్‌రెడ్డిలకు ఉపాధ్యక్ష పదవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గంలో మరో ఇద్దరికి చోటు దక్కింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని సనత్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన కాట్రగడ్డ ప్రసూన,చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన సామ భూపాల్‌రెడ్డిని తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు. ఈ మేరకు వారికి నియామకాల ఉత్తర్వులు అందజేశారు. పాత రాష్ట్ర కమిటీలోనూ వీరిద్దరు నేతలు ఉపాధ్యక్ష పదవిలో కొనసాగారు. పార్టీలో ఆవిర్భావం నుంచి నుంచి అధినాయకత్వంపై విధేయతతో ఉన్నందుకు ఒకరికి, సీనియారిటీతో పాటు విషయ పరిజ్ఞానం, మంచి వాగ్ధాటి ఉన్నందుకు మరో నేతకు రాష్ట్ర కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా జ్ఞానేశ్వర్ బాధ్యతలు అప్పగించారు. కాగా, పార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గంలో మిగతా పదవులను సైతం త్వరలో భర్తీ చేసేందుకు సామాజిక, ప్రాంత,పనితీరు తదితర సమీకరణాలను బట్టి తుది కసరత్తు చేస్తున్నట్లు కాసాని వెల్లడించారు.

## సిసోడియా ప్రభృతులపై అనుబంధ ఛార్జిషీట్

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో శనివారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిశీలించేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది. అయితే మే నెల పదవ తేదీలోగా అనుబంధ ఛార్జిషీట్‌కు సంబంధించిన సాఫ్ట్ కాపీని పెన్ డ్రైవ్‌లో తమకు అందించాలని కోర్టుఆదేశించింది. ఇందులో అన్ని వివరాలు వుండాలని కోరింది. మరోవైపు సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పైనా అదే రోజున విచారించేందుకు కోర్టు అంగీకరించిందని ఆయన తరపు న్యాయవాది తెలిపారు. సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈడీ, సి బిఐ అధికారులు అనసవర రాద్దాంతం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. లిక్కర్ స్కాంలో సిసోడియా పాత్ర లేకున్నా అనవసరంగా ఇరికించడంతో పాటు రెండు నెలలకు పైగా జైల్లో వుంచారని ఆయన తెలిపారు.

## సచివాలయంలోకి నో ఎంట్రీ..

### రాజాసింగ్‌కు చేదు అనుభవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** తెలంగాణ కొత్త సచివాలయం వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్‌కు చేదు అనుభవంఎదురైంది. బుల్లెట్ బండిపై వచ్చిన రాజాసింగ్‌ను భద్రతా సిబ్బందిఅడ్డుకున్నారు. గ్రేటర్ ప్రజాప్రతి నిధుల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన్ను సచివాలయంలోకి వెళ్లకుండా తనని అడ్డుకోవడంపై రాజాసింగ్ మండిపడ్డారు. సిటీ ఎమ్మెల్యేలతో మీటింగ్ ఉందని మంత్రి తలసాని పిలిస్తేనే సచివాలయానికి వచ్చానని రాజాసింగ్ అన్నారు. ఎమ్మెల్యేలకే సచివాలయంలోకి అనుమతి లేకుంటే ఒక సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజల డబ్బుతో కట్టిన సచివాలయంలోకి ప్రజాప్రతినిధులను అనుమతించకపోవటం సిగ్గు చేటన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో సచివాలయంలో గ్రేటర్ ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కూడా ఆహ్వానం పంపారు. ఇదే విషయాన్ని మంత్రి పేషీ కూడాచెబుతోంది. తాము ఆహ్వానం పంపామని,రాజాసింగ్ గేటు వరకు వచ్చి వెళ్లిపోయారని మంత్రి పేషీ ప్రకటించింది.

## సిపిఐ లేనిదే గౌరవెల్లి ప్రాజెక్టు లేదు: చాడ వెంకటరెడ్డి




శనివారం మీడియాతో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్,మే6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. శనివారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో శంకుస్థాపన చేపించామన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను మేమే పూర్తి చేశామని అబద్దపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ను మరోసారి లక్ష మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. సిపిఐ పార్టీ లేనిదే గౌరవెల్లి ప్రాజెక్టు లేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు,వరద కాలువల పూర్తికి ప్రభుత్వం వెంటనే 1వెయ్యి కోట్లు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న హుస్నాబాద్‌లో సిపిఐ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మంద పవన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,ఎడల వనేష్,వేల్పుల బాలమల్లు,కొయ్యడ సృజన్‌కుమార్, కొమ్ముల భాస్కర్,జేరిపోతుల జనార్ధన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**చాడ దృష్టికి పంచాయితీ కార్యదర్శుల సమస్య:** గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు తమ సమస్యను పరిష్కరించేందుకు వామపక్షాల మద్దతు సైతం కావాలని కోరుతూ శనివారం హుస్నాబాద్‌కు విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా తమ ఉద్యోగాను రకమబద్దీకరించేలా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యను తెలుసుకున్న చాడ వెంకటరెడ్డి గ్రామాల్లో కార్యదర్శులు బాగానే పనిచేస్తున్నారనే విషయం తనకు తెలుసని చెబుతూ సమస్య పరిష్కారానిరి తన వంతు బాధ్యతనునిర్వర్తిస్తామని వారికి హామీ ఇచ్చారు.

**మునుగోడుతోనే బిఆర్ఎస్‌తో తమ పొత్తు ఖతం'.. హుస్నాబాద్ బరిలో ఇక సిపిఐ:** నల్గొండ జిల్లా మునుగోడు ఉపెన్నికలతోనే సిపిఐ పొత్తు ఖతమయిందని ఇక రాబోయే సాధారణ ఎన్నికలలో ఎవరికి వారే యమునాతీరే తరహాలో తాము బరిలో నిల్చుని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎర్ర జెండా ఎగురవేస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. గత శు క్రవారం నాడు హుస్నాబాద్‌లో జరిగిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వేదికపై సతీష్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరిన విషయంపై చాడ వెకటరెడ్డి వద్ద ప్రస్తావించగా ఈ సమాధాన మిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ ఏకచత్రాధిపత్యం!




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2022-23 ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. 597,597,596,596, 595, 595,595,594(8 మంది),593(10 మంది), 591(27 మంది),590 ఆపైన 89 మంది, 580 ఆపైన 668 మంది, 570 ఆపైన 1460 మంది సాధించారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి. శరణి నారాయణ తెలిపారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో 100కి 100 మార్కులు 598 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. 37 బ్రాంచీలలో 100శాతం పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. ఏటేటా నారాయణ తన ఫలితాలను తానే అధిగమించటం నారాయణకు ఆనవాయితీగా మారిందన్నారు. ఈ ఘన సాధించిన విద్యా సంస్థ ఆంధ్రప్రదేశ్ నారాయణ తప్ప మరొకటి లేదన్నారు. అదే విధంగా గ్రేడ్ పాయింట్ అయినా, మార్కులైనా పదవ తరగతి ఫలితాల్లో నారాయణే నెం.1 అని తెలిపారు. నారాయణ పటిష్ట ప్రణాళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వారి సిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓ-స్పార్క్, ఒలింపియాడ్, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ,రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యాబోధన,విశిష్టమైన ప్రోగ్రామ్స్,మైక్రోషెడ్యూల్, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు కారణంగానే నారాయణ నిరంతరాయంగా విజయాలు కొనసాగిస్తోందన్నారు. ఇంతటి అద్భుత విజయాలకు కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ డైరెక్టర్స్ అభినందనలు తెలిపారు.

## వీనులవిందు సప్తగిరీశ స్వరసౌరభం

### తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 6 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శ్రీరామ సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర



శనివారం హైదరాబాద్‌లో అన్నమయ్య హరి సిరి పద ఝరిని ఆవిష్కరిస్తున్న రమణాచారి, పార్వతీశం, తనికెళ్ళభరణి, మామిడిహరికృష్ణ, వెంకట్, సుధాక తదితర అతిథులు

భారతి ప్రధాన మందిరంలో శనివారంరాత్రి తాళ్ళపాక అన్నమాచార్యుల 615వ జయంత్యుత్సవములు, వ్యాఖ్యాన విశారద గరికపాటి వెంకట్ వ్యాఖ్యానంలో అన్నమయ్య హరి సిరి సద ఝరి' (తాళ్ళపాక అన్నమయ్య విరచిత సంకీర్తనలకు వ్యాఖ్యానం) గ్రంథం, సప్తగిరీశ స్వర సౌరభం వ్యాఖ్యాన సహిత గాత్రగోష్టి-అన్నమయ్య సంకీర్తనా గానామృతం విచ్చేసిన అశేష ప్రేక్షకులను వారు తిరుమల కొండమీద ఉన్నామా... మహతి, నాదనీరాజనాలను వేదికమీద చూస్తున్నామా అన్న ఊహల్లో, ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసి వీనులవిందు చేసిందని డా. ఓలేటి పార్వ తీశం సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణా చారి ఆనందోత్సాహాలను వెలిబుచ్చుతూ నిర్వాహక సంస్థ చంద్రశేఖర్ గొర్తిని అభినందిస్తూ దీన్నంతటికీ కారణం ఆ అన్నమయ్య మనలనందరినీ ఆవహించడమేనన్న విశ్వాసాన్ని స్పష్టం చేశారు. అన్నమయ్య సంకీర్తనలు వైవిధ్యానికి మచ్చుతునకలని, ఆ మధురిమలను అందరికీ పంచాలన్న తపన వెంకట్‌లో ఉం డడం అభినందనీయమన్నారు. అనంతరం డా. కె.వి. రమణాచారి ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, ప్రముఖ రచయిత, సినీనటుడు తనికెళ్ళ భరణి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సాహితీవేత్తసుధామ, రచయిత వెంకట్ గరికపాటి, చంద్రశేఖర్ గొర్తి తదితరులతో కలిసి వెంకట్ గరికపాటి వ్యాఖ్యానంతో రూపొందిన అన్నమయ్య హరి సిరి పద ఝరి గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఓలేటి పార్వతీశం అధ్యక్షోపన్యాసంలో అన్నమయ్య దాక్షిణాత్య వాగ్గేయకారులకు మార్గదర్శ కుడని, అన్నమయ్య నుడికారంలో తీయదనం అనితరసాధ్య మన్నారు. తనికెళ్ళ భరణి అన్నమయ్య సంకీర్తనల వైవిధ్యాన్ని పంచడం కోసమే తన జీవితమ న్నట్లు వెంకట్ ఇప్పటికి 16 వ్యాఖ్యాన గ్రంథాలు రచించడం విశేషమన్నారు. అచ్చమైన తెలుగుకు అలవాలమైన అన్నమయ్య సంకీర్తనల పరివ్యాప్తి కోసం పాటుపడుతున్న వెంకట్ అగ్రగామిగా నిలుస్తారని డా. మామిడి హరికృష్ణ అభిప్రాయపడ్డారు. విభిన్న సంకీర్తనలల సమా హారమై భాసించే అన్నమయ్య పదసాహితికి ఈ గ్రంథం ద్వారా తనదైన శైలిలో వెంకట్ నీరాజనాలను అర్పించారని సుధామ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ గిరిధర్ స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఛాలెంజర్స్‌కు ఢిల్లీకేపిటల్స్ ఛాలెంజ్

### ఏడు వికెట్ల తేడాతో ఆర్సీబీ ఓటమి



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో 50వ మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ విజయం సాధించింది. ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీకేపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కేపిటల్స్ ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. నిర్ణీత 20 ఓవర్లలో 20 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని రికార్డుచేసింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ నాలుగు వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. తదనంతరం లక్ష్యఛేదనలో ఢిల్లీకేపిటల్స్ మూడు వికెట్ల నష్టానికి 187 పరుగులుసాధించి విజయం కైవసంచేసుకుంది. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలోనిలిచిన ఢిల్లీజట్టు కొంతమేర ఈ ప్రదర్శనతో మెరుగుపడింది. ఢిల్లీజట్టు ఓపెనర్ ఫిలిప్‌సాల్ట్ 87 పరుగులతో చేలరేగాడు. 182 పరుగు లక్ష్యాన్ని ఢిల్లీజట్టు గతంలో ఎన్నడూలేని విధంగా సులువుగా ఛేదించింది. జట్టుకెప్టెన్ డేవిడ్ వార్నర్ 22, మిచెల్‌మార్ష్ 27, రొసోవ్ 35 పరుగులుచేసారు. అక్షర్‌పటేల్ ఎనిమిదిపరుగులకే పరిమితం అయి నిరాశపరిచాడు. ఆర్సీబీ బౌలర్లలో హేజిల్‌వుడ్, హర్షల్‌పటేల్, కర్ణ్‌శర్మలు చెరొక వికెట్ తీసారు. 182 రుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీకేపిటల్స్‌కు అదిరిపోయే ఆరంభం వచ్చింది. ఆ జట్టు ఓపెనర్లు దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు. మొదటి బంతినుంచే ఆర్సీబీ బౌలర్లను చెడుగుడు ఆడుకున్నారు. ముఖ్యంగా ఫిలిప్‌సాల్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సిక్సర్లు,ఫోర్లతో రెచ్చిపోయాడు. డేవిడ్‌భాయ్‌కూడా వీలుచిక్కితేచాలు బౌండరీలు బాదాడు. ఈజోడి ఐదు ఓవర్ల లోనే 60 పరుగులుచేసింది. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని హేజిల్ వుడ్ విడదీశాడు. 22 పరుగులుచేసిన వార్నర్ డుప్లెసిస్‌కు క్యాచ్ ఇచ్చి వెను దిరిగాడు. దీనితో 60 పరుగులవద్ద ఫస్ట్ వికెట్‌ను ఢిల్లీజట్టు కోల్పోయింది. డేవిడ్ వార్నర్ ఔట్ అయిన తర్వాత కూడా ఢిల్లీ బ్యాటర్లు తమ దూకుడు చూపించారు. ఇక ఫిలిప్‌సాల్ట్‌తోకలిసిన మిచెల్‌మార్ష్ తన బ్యాట్‌ను ఝుళిపించాడు. ఇద్దరూ ఆర్సీబీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఈక్రమంలో సాల్ట్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. వీరిద్దరి జోరుకు హర్షల్‌పటేల్ బ్రేకులువేసాడు. 17 బంతుల్లో 26 పరుగులుచేసిన మిచెల్‌మార్ష్‌ను ఔట్‌చేసాడు. దీనితో 119 పరుగులవద్ద రెండో వికెట్‌ను ఢిల్లీ నష్టపోయింది. తర్వాత క్రీజులోకి వచ్చిన రిల్లీరూసో తన బ్యాటింగ్‌పవర్‌ను చూపించాడు. సాల్ట్‌తోకలిసి ఆర్సీబీ బౌలర్లను వణికించాడు. ఇద్దరూ పోటీపడి మరీ ఫోర్లు, సిక్సర్లు బాదారు. దీనితో 182 పరుగుల భారీ టార్గెట్ కాస్తా చిన్నది అయిపోయింది. చివరిలో 87 పరుగులు చేసిన సాల్ట్ కర్ణ్‌శర్మ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. కానీ అప్పటికే ఆర్సీబీకి జరగాల్సినన‌ష్టంజరిగింది. చివరిలో అక్షర్‌మెరుపులతో విజయం ఢిల్లీకి సొంతంఅయింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌చేపట్టిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు 20ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 18 పరుగులు చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్‌కోహ్లీ 46 బంతుల్లో 55 పరుగులు చేసాడు. ఐదు ఫోర్లుసాధించాడు. డుప్లెసిస్ 32 బంతుల్లో 45 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఒకసిక్సర్‌కూడా బాదాడు. మహీపాల్ లోమ్రార్ 29 బంతుల్లో 54 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆయన ఖాతాలోనే ఆరుఫోర్లు, మూడు సిక్సర్లుకూడా సాధించాడు. ఇక మ్యాచ్‌లో కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. 12 పరుగుల వ్యక్తిగతస్కోరువద్దనే ఐపిఎల్‌లో ఏడువేల పరుగుల మార్క్‌ని అందుకున్న తొలిక్రికెటర్‌గా ఘనత సాధించాడు.ఢిల్లీ బౌలర్లలో మిచెల్‌మార్ష్ రెండు వికెట్లు తీస్తే ముఖేష్‌కుమార్, ఖలీల్ అహ్మద్‌లకు చెరొకవికెట్ దక్కింది.

## దరఖాస్తులను పరిశీలించి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

### నగర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల సమావేశంలో అధికారులను ఆదేశించిన మంత్రి తలసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** జీవో 58కింద వచ్చిన దరఖాస్తులనువెంటనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పట్టాలను వారం రోజుల్లోగా పంపిణీ చేసేసేలా పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్‌కు సూచించారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జీవో 58,59లపై ,ఆసరా పెన్షన్లు,దళితబంధు ఇతర కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. వృద్దులు,వితంతువులు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు గౌరవంగా బతకాలనే ఆలోచనతో ఆసరా పెన్షన్లను అందిస్తున్నా మన్నారు. హైదరాబాద్‌జిల్లా పరిధిలో 2.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రతి నెల 57సంవత్సరాలుదాటిన వారికి కూడా నూతనంగా పెన్షన్లను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దళిత బంధు మొదటివిడతలో ఒక్కో నియోజకవర్గపరిధిలో 100మంది చొప్పున హైదరాబాద్‌జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో మొత్తం 1484మందిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.10లక్షలవ్యయంతో వివిధ యూనిట్లను అందజేశామని వివరించారు. ఈయూనిట్లు అన్ని సక్రమంగా పని చేస్తున్నాయా? లేదా పరిశీలించాల్సిన బాధ్యత ఎస్సీ కార్పొరేషన్ అధికారులపైనే ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు. రెండో విడత దళితబంధు అమలుకు సంబంధించి ప్రక్రియ త్వరలోనే ప్రారంభంకానున్నదని తెలిపారు. సొంతస్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి ప్రభుత్వం రూ.3లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు గృహలక్ష్మీపథకం అమలుకు మార్గదర్శకాలు రానున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో హోమ్‌మంత్రి మహమూద్ అలీ,డిప్యూటీ మేయర్ మోతేశ్రీలత, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు,సురభి వాణిదేవి, స్టీఫెన్‌సన్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్,మాగంటిగోపినాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, బలాల, ముంతాజ్ అహ్మద్‌ఖాన్,కలెక్టర్ అమయ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే6 ప్రభాతవార్త:** తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ కోరారు. గౌడ జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజ్యసభ,లోకసభ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వైన్సులు, బార్లు 50శాతం గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని, కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలని, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరును జనగామ జిల్లాకు పెట్టాలని కోరారు. మాజీ ఎంపి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్‌ను కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్‌తో కలిసి కలిశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో గౌడుల సంక్షేమానికి కృషికి సంబంధించి పొందుపరచాలని కోరారు.



సేఫ్ సిటీ ప్రాజెక్టుపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్న సిటీ కొత్వాల్ ఆనంద్. మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్, రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్ తదితరులు

## సేఫ్ సిటీ ప్రాజెక్టుపై సిటీ కొత్వాల్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమావేశం

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ప్రజల భద్రతకు సం బంధించి ఉద్దేశించి సర్కారు ఏర్పాటు చేసిన సేఫ్ సిటీ ప్రాజెక్టు ఉన్నత స్థాయి సమావేశం శనివారం జరిగింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన ఈ సమావేశాని కి ట్రై కమిషనరేట్ల నోడల్ ఆఫీసర్‌గా వున్న సిటీ కొత్వాల్ ఆనంద్ అధ్యక్షత వహించారు. ఇందులో మహిళా భద్రతా విభాగంఅదనపు డిజి శిఖా గోయల్, రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్‌తో పాటు సైబరాబాద్ కమిషనర్ స్టీపెన్ రవీంద్ర, సిటీ అదనపు పోలీసు కమిషనర్లు సుధీర్ బాబు (ట్రాఫిక్), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్) సహా బల్దియా, ఇతర సర్కారీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. మహిళల భద్రతతో పాటు వారికి చేయూతనిచ్చేందుకు ఉద్దేశించిన సిడిఈడబ్ల్యులు 26 నెలకొల్పుతుండగా ఇవి ఈ నెలాఖరుకు మొదలయ్యేందుకు చర్యలు తీసుకోనున్నారు. దీంతోపాటు కొత్తగా మరికొన్నిచోట్ల సిసిటివిల ఏర్పాటు, ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌ల ఏర్పాటు. డయల్ 100ను మరింత పరిపుష్టిచేయడం, పోలీసులకు మరింత శిక్షణఇవ్వడం వంటి అంశాలపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ తరహా సమావేశాలు మరిన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

## తెలంగాణలో మ్యూజిక్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం: మంత్రి కెటిఆర్




మ్యూజిక్‌స్కూల్ ముందస్తు వేడుకకు హాజరైన మంత్రి కెటిఆర్. చిత్రంలో ఇళయరాజా తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** ప్రముఖ సంగీ దర్శకుడు ఇళయారాజా అంగీకారంతో తెలంగాణలో మ్యూజిక్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. పిల్లలకు సైన్స్,టెక్నాలజీ,ఇంజనీరింగ్ విద్యేకాకుండా సంగీత విద్య కూడా ప్రాధాన్యంగా ఉండాలన్న కెటిఆర్ రాష్ట్రంలో మ్యూజిక్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మాజీ ఐఏఎస్ అధికారి పాపారావు స్వీయ దర్శకత్వంలో నిర్మించిన మ్యూజిక్ స్కూల్' చిత్రం ఈనెల 12న విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ముందస్తు విడుదల వేడుకకు సంగీత దర్శకుడు ఇళయారాజాతో కలిసి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మ్యూజిక్ యూనివర్సిటీ లాంటి వ్యక్తి ఇళయరాజాతో కలిసి వేదిక పంచుకోవడం గౌరవంగా ఉందన్నారు. ఇళయరాజా అంగీకరిస్తే తెలంగాణలో మ్యూజిక్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. వెంటనే పక్కనే ఉన్న ఇళయరాజా స్పందిస్తూ... తెలంగాణ ప్రజల కోసం కెటిఆర్ ఎంతో చేస్తున్నారని,మంత్రే వచ్చి ప్రజలను వరాలు కోరుకొమ్మని అడగడం ఆనందంగా ఉందన్నారు. మ్యూజిక్ నేర్చుకునే ప్రాంతంలో వైలెన్స్ ఉండదు, చీటింగ్ ఉండదు, మ్యూజిక్ అంటే లక్ష్మి ఉంటుంది, సరస్వతి ఉంటుంది. మ్యూజిక్ యూనివర్సిటీ ఏర్పాటుకు తాను అంగీకరిస్తున్నట్లు ఇళయరాజా తెలిపారు. మ్యూజిక్ యూనివర్సిటీ ఏర్పాటైతే తన లాంటి 200 మంది ఇళయరాజాలు తయారవుతారు. దేశం మొత్తం కూడా ఇక్కడ పర్ఫామెన్స్ ఇస్తారు. ప్రపంచ దేశాల్లో మన దేశం నుంచి వెళ్లిన చాలా మంది ప్రతిభ చూపిస్తున్నాని చొప్పుకొచ్చారు. ఇళయారాజా అంగీకరించడంతో తెలంగాణలో త్వరలోనే మ్యూజిక్ స్కూల్, మ్యూజిక్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని కెటిఆర్ ప్రకటించారు. నా కొడుక్కి 17 సంవత్సరాలు,మూడు నెలలకిందట సడన్‌గా ఒకరోజు నా దగ్గరకు వచ్చి ఓ సాంగ్ పాడాను, రిలీజ్ చేస్తున్నా అని చెప్పడంతో ఆశ్చర్యపోయా.. చాలా మందిలో హిడెన్ టాలెంట్ ఉంటుంది. మనం వాటిని తొక్కేయకుండా ఎంకరేజ్ చేయాలి' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రియ,దిల్‌రాజు, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆదిపురుష్' ట్రైలర్ రిలీజ్ డేట్



2023లో ప్రపంచం అంతా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం ఆదిపురుష్... ఇప్పటికే భారీ అంచనాలు తెచ్చుకున్న ఆదిపురుష్ మూవీ ట్రైలర్ లాంచ్‌కే వేళయింది.. మే 9న గ్లోబల్ ట్రైలర్ లాంచ్‌తోచరిత్ర సృష్టించటానికి సిద్ధంగాఉంది.. ఈ మెగా ట్రైలర్ లాంచ్‌ను ప్రకటిస్తూ ఆదిపురుష్ నుంచి పాన్‌ఇండియా స్టార్ , ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ మాగ్నమ్ ఓవన్ ఇప్పటికే న్యూయార్క్‌లోని ట్రిబెకా ఫెస్టివల్‌లో అంతర్జాతీయ ప్రీమియర్‌కు సెలక్ట్ కావటం ద్వారా ఓ గొప్ప మైల్‌స్టోన్‌ను సాధించింది.. ఇప్పటికే విడుదలైన ప్రతి గ్లింప్స్‌తో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచింది.. ఇక ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల కోసం అద్భుతమైన ట్రైలర్‌తో రెడీ అయ్యింది.. మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లో ఈ ట్రైలర్‌ను రికార్డుస్థాయిలో లాంచ్ చేయబోతున్నారు.. అందుకే ఇది వరల్డ్‌వైడ్‌గా మారింది.. భారతదేశంతోపాటు సింగపూర్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, మలేసియా, హాంకాంగ్, పిలిప్పీన్స్, యూకే అండ్‌యూరప్ , రష్యా దేశాల్లో ట్రైలర్ లాంచ్ జరగబోతోంది.. ఈ గొప్ప భారత ఇతిహాస కథ ప్రపంచ ప్రేక్షకులను ఓ సాహోసోపేతమైన యాక్షన్ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.. ప్రభాస్, కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్, సన్నీ సింగ్, దేవదత్త నాగే, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటించారు..ఆదిపురుష్ జూన 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# మరో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం: విజయ్ అంటోనీ

2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంటోనీ.. ఈ మూవీకి సీక్వెల్‌గా ఇపుడు బిచ్చగాడు2 తో వస్తున్నారు.. విజయ్ అంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం ఈనెల 19న విడుదలకానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం విశేషాల గురించి యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరో, దర్శకుడు విజయ్ అంటోనీ మాట్లాడుతూ, పిలవగానే వచ్చిన గెస్ట్‌లందరికీ ధన్యవాదాలు అన్నారు. మాసినిమాను విడుదల చేస్తున్న విజయ్ గారు థాంక్యూ



సో మచ్ అన్నారు. హీరోయిన్ కావ్య నన్ను పెద్ద యాక్సిడెంట్ నుంచి కాపాడిందని అన్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి నన్ను సపోర్ట్‌చేస్తున్న ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు.. బిచ్చగాడు తర్వాత మరో బిగ్ బ్లాక్‌బస్టర్ వస్తోందన్నారు. మొదటి భాగంలో మదర్‌సెంటిమెంట్ చూశారని, ఈ చిత్రంలో సిస్టర్ సెంటిమెంట్‌ను చూడబోతున్నారని అన్నారు. నటుడు జాన్ విజయ్ మాట్లాడుతూ, తొలిసారిగా తెలుగు సినిమా స్టేజ్ మీద నించున్నానని, ఇక్కడ ఉన్నందుకు చాలా హ్యాపీగా ఉంద న్నారు. ఈ అవకాశం ఇచ్చిన విజయ్ అంటోనీగారికి ధన్యవాదాలు అన్నారు. తెలుగు డిస్ట్రిబ్యూటర్ ఉషా పిక్చర్స్ విజయ్‌కుమార్, తెలుగుఅనువాద రచయిత భాష్యశ్రీ, .నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, ఆర్.నారాయణమూర్తి, హీరోయిన్ కావ్య థాపర్, నిర్మాత ఫాతిమా అంటోనీ, తదితరులు మాట్లాడారు.




# 'గడిచిన కాలం'

గడిచిన కాలం ఫ్యూచర్‌ఫిల్మ్‌ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతులమీదుగా శనివారం హైదరాబాద్‌లో తన నివాసంలో లాంచ్ చేశారు. ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ మూవీ చిత్తూరు మాజీ ఎంపి దివంగత శివప్రసాద్ మనుమడు కేతన్ శివప్రీతమ్ నిర్మించి దర్శకత్వం వహించారు.. ఈకార్యక్రమంలో మంచు మనోజ్ మాట్లాడుతూ, నా తమ్ముడు ప్రీతమ్ ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ చాలా బాగా తీశాడని అన్నారు. తను త్వరలో మేఘాఫోన్ పట్టుకుంటాడని అన్నారు. దానికి అన్ని రెడీ చేసకుంటున్నాడని తెలిసిందన్నారు. అలాగే ప్రీతమ్ కూడ తన తండ్రి దివంగత గుంతాటి వేణుగోపాల్, శివప్రసాద్ తాతగార్ల అడుగుజాడల్లో నడుస్తూ కళ, అన్నిరంగాల్లో రాణించటం చాలా అనందంగా ఉందన్నారు. దర్శక, నిర్మాత ప్రీతమ్ మాట్లాడుతూ, తాను చాలా కవర్‌సాంగ్స్ షార్ట్ ఫిల్మ్స్ చేయటం జరిగిందన్నారు. చాలా కష్టపడి ఖర్చుకు వెనుకాడకుండా ఈచిత్రాన్ని చేశామన్నారు. మే 6న తన యూట్యూబ్ ఛానల్ కెఎస్‌పి టాకీస్‌లో ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ రిలీజ్ అయిందన్నారు. అఖల్, సతీష్, చంద్రశేఖర్, మధుసూదన్, హిమశేఖర్ పాల్గొన్నారు.



# 'కొత్త రంగుల ప్రపంచం'

కమెడియన్‌గా ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృధ్వీ.. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగాఉన్నారు. ఈయన ఇపుడు డైరెక్టర్‌గా మారారు. తన కూతురుని హీరోయిన్‌గా పెట్టి కొత్త రంగుల ప్రపంచం అనే సినిమా చేశారు. క్రాంతి హీరోగా నటిస్తునానరు. పృధ్వీ కూతురు శ్రీలు హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. శ్రీపిఆర్ మూవీస్ బ్యానర్‌పై పద్మరేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి కలిసినిర్మించిన చిత్రమిది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. నటుడు నాగబాబు ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. అనంతరం మీడియాతో యూనిట్ మాట్లాడింది. ముందుగా నటుడు సుమన్ మాట్లాడుతూ, టీజర్‌నుచూస్తుంటే చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. నటుడు పృధ్వీ మంచి కథను ఎంచుకని దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు. హీరో, హీరోయిన్లు కొత్తవారైనా చాలా బాగాచేశారన్నారు. నిర్మాతలకు ఈచిత్రం మంచి బిగ్‌హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు పద్మ రేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి మాట్లాడారు. నటుడు, దర్శకుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ, నేను చెప్పిన కథ నచ్చటంతో ఈ సినిమా చేయటానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.. ఈచిత్రం ద్వారా పరిచయం అవుతున్న హీరో, హీరోయిన్లను ఆశీర్వదించాలని కోరారు.

# మీడియా ఇండస్ట్రీలో వెలుగుచూడని మరోకోణం



ప్రముఖ ఓటిటి 'ఆహా' తాజాగా న్యూసెన్స్ సీజన్ 1 అనే వెబ్‌సిరీస్‌కు సంబంధించి ట్రైలర్‌ను విడుదల చేసింది.. దీనికి సంబధించి మీడియాతో మాట్లాడారు.. ఈ కార్యక్రమలో నటుడు నవదీప్, బిందు మాధవి, దర్శకుడు శ్రీప్రవీణ్, నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి నిర్మాత వివేక్ తదితరులు పాల్గొన్నారు.. న్యూసెన్స్ మే 12 నుంచి ఆహాలోస్ట్రీమింగ్‌కానుంది.. మీడియాకు సంబంధించి మరోకోణాన్ని ఇది ఆవిష్కరించనుందని మేకర్స్ తెలిపారు. సెన్సేషనల్‌న్యూస్‌ను ప్రజలకు అందించే క్రమంలో ముఖ్యమైన విషయాలను ఎలా పరిష్క రించాలనే విషయాన్ని ఇందులోచూపిస్తున్నా మన్నారు. మన సమాజంపై మీడియా పాత్ర ఎలా ఉందనే ఆలోచించేవారు తప్పకుండా చూడాల్సిన సిరీస్ అని మేకర్స్ తెలిపారు.




# నిఖిల్...థ్రిల్లర్‌గా 'స్పై' రిలీజ్ డేట్



కార్తికేయ 2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత హీరో నిఖిల్ మరోనేషనల్ థ్రిల్లర్‌తో వస్తు న్నారు ఇది భారత్ హిడెన్ స్టోరీ..2023 ఇండియన్ బెస్ట్ సీక్రెట్ కోసం పోరటం ..ఇది నిఖిల్ పాన్‌ఇండియన్ చిత్రం స్పై నేపథ్యం. బ్యాక్‌డ్రాప్‌ను రివీల్‌చేయటానికి మేకర్స్ ఒక చిన్న వీడియోను విడుదల చేశారు. కంట్రీ బెస్ట్ సీక్రెట్ ఏంటి? తుమ్ ముజే ఖూన్ దో, మై తుమ్హే ఆజాదీ దూంఆ.. అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ గురించి, సుభాస్ చంద్రబోస్ మరణం. ఇప్పటికీ మిస్టరీగా ఉంది..ఇలా దాగి ఉన్న కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా ప్రేక్షకులను థ్రిల్ చేయటం ఖాయంగా తెలుస్తోంది.. స్పై చిత్రం ఈ జానర్‌లో మరో డిఫరెంట్ మూవీ..ప్రముఖ ఎడిటర్‌గాఈ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్ టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ఏడాది జూన్29న స్పై విడుదల కానుంది.. ఈమేరకు మేకర్స్ వీడియో ద్వారా అనౌన్స్‌చేశారు.. టీజర్‌ను మే 12న విడుదల చేయనున్నారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటి స్తోంది. సన్యా ఠాకూర్ సెకండ్ లీడ్‌గా ఓ పవర్‌ఫుల్ రోల్ చేస్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో విడుదల కానుంది..

# కస్టడీ' కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశా

**అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌లో భారీ నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. మే 12న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతిశెట్టి మీడియాతోమాట్లాడింది.**



**కస్టడీ కథలో ఆసక్తికరమైన అంశం ఏంటి?**
దాదాపు సినిమాల్లో హీరో, విలన్‌ను అంతం చేయటానికి ప్రయత్నిస్తాడు.. కానీ కస్టడీలోమాత్రం హీరో విలన్‌ను కాపాడటానికి ప్రయత్నిస్తాడు.. ఇది చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

**కస్టడీలో మీ పాత్రలో నచ్చింది ఏంటి?**
కస్టడీ కథలో నా పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది.. కథ సీరియస్ అవుతున్నపుడునా పాత్ర దాన్ని బ్యాలెన్స్ చేస్తుంది.. స్క్రీన్‌ప్లేతో నా పాత్ర ప్రయాణిస్తూ ఉంటుంది.. నటనకు ఆస్కారం ఉండే పాత్ర. నా పాత్ర నిడివి కూడ ఎక్కువే.. సాధారణంగా సినిమాలకు డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తాం. కస్టడీ కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశాను.. ఇదియాక్షన్‌ఎంటర్‌టైనర్.. ఈసినిమా తర్వాత మార్వల్స్ స్టూడియో నుంచి నాకు కాల్ వచ్చింది.. వెంకట్‌ప్రభుగారితో చెప్పాను ('నవ్వుతూ) నా పాత్రలో మంచి ఎమోషన్ ఉంటుంది

**నాగచైతన్యతో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**
నాగచైతన్యగారు నా ఫేవరేట్ నటుడేకాదు. వ్యక్తి కూడ.. తను చాలా నిజాయితీగా ఉంటారు. ఈ కథలోపాత్రలు చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉండాలి..నేను ఆఫ్ స్క్రీన్‌పైతో కంఫర్ట్‌గా ఉంటాను కాబట్టి ఆన్‌స్క్రీన్ కూడచక్కగా వర్కవుట్ అయ్యింది..

**లేడీ ఓరియెంటెడ్ చిత్రాలుచేయాలని ప్రయత్నంచేస్తున్నారా?**
ప్రస్తుతానికి లేదు.. భవిష్యత్‌లో మంచి కథ వస్తే దాని గురించి ఆలోచిస్తా.

**దర్శకత్వంచేసే ఆలోచనలు ఉన్నాయా?**
నాకు దర్శకత్వం చేయాలనే ఉంది.. అయితే అది ఇపుడేకాదు. నేను ప్రతివిషయాన్ని పరిశీలిస్తాను. ఇంకా చాలా విషయాలు నేర్చుకోవాలి

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**
శర్వానంద్ గారితో ఓ సినిమా చేస్తున్నా.. ఓమలయాళ చిత్రం చేస్తున్నా.. ఇంకొన్ని ప్రాజెక్ట్సులను మేకర్స్ అనౌన్స్‌చేస్తారు.

**స్వప్న సినిమా నిర్మాణలో నందినిరెడ్డి దర్శకత్వంలోసంతోష్ శోభన్ మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కంటెంట్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. మే 18న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలోనిర్మాతలు స్వప్నదత్, ప్రియాంక దత్ మీడియాతో మాట్లాడారు.**

**ప్రాజెక్టు కె. లాంటి పెద్ద ప్రాజెక్టు చేస్తూ ఇపుడు ఈ చిన్నసినిమా చేయటానికి కారణం?**
ఏ సినిమాను చిన్న సినిమా, పెద్ద సినిమా అనలేం.. మాకు ఆ తేడా లేదు. ప్రాజెక్టు కె కచ్చితంగా చాలా హ్యూజ్ ప్రాజెక్టు. మేం ఎవడే సుబ్రహ్మణ్యంతో మొదలయ్యాం.. మా జీవితం టర్న్ తీసుకుంది ఆసినిమాతోనే.. మా వరకు అది మాకు కరెక్ట్ బిగ్గెస్ట్ మూవీ.. మంచి కథ చేయటం ముఖ్యం. అలా ఒక మంచి కథ చెప్పాలనే ఉద్దేశ్యంతోఅన్నీ మంచి శకునములే చేశాం... అయితే ఒకటి చెప్పాలి.. ఒకేసారి మూడు, నాలుగు, సినిమాలు చేయాలనే ఇష్టం కానీ బ్యాండ్‌విడ్త్ గానీ మాకు లేదు. ఒక సినిమా చేస్తున్నపుడు దర్శకుడికి సపోర్ట్‌గా వెనుక ఉండటం మాకు ఇష్టం.. అయితేకరోనా వలన మూడు సినిమాలు ఒకేసారి అవ్వటం జరిగింది

**అన్నీమంచి శకునములే.. ఎలాంటి సినిమా?**
వేసవిలో మన అమ్మమ్మగారి ఇంటికి వెళ్లి ఓ పది రోజులు హాయిగా గడిపి వస్తే ఆ జ్ఞాపకం ఎలా ఉంటుందో ..ఈ సినిమా అలా ఉంటుంది.



## జగదేకవీరుడు అతిలోకసుందరికి పార్ట్ 2 చేయాలనేది అందరి కోరిక

**ఈ కథకు నిజజీవిత సంఘటనలు స్ఫూర్తి ఉందా?**
ఈసినిమా అంతా కునూర్ స్టేషన్‌లోఅవుతుంది.. చిన్నపుడు నాన్నగారితో పాటు ఊటీ లాంటి ప్రదేశాలకు వెళ్లేవాళ్లం.. ఎప్పటి నుంచో హిల్‌స్టేషన్‌లో ఒక ఫ్యామిలీ కథ చేయాలని ఉండేది.. నందిని చెప్పిన కథ.. దీనికి సరిగ్గా సూట్ అయ్యింది.. హిల్‌స్టేషన్‌లోసినిమా చేయాలనే కోరిక అన్నీ మంచి శకునములే తో తీరింది.. ఈసినిమా కోసం ప్రత్యేకంగా ఓ టౌన్‌ని క్రియేట్ చేసిందినందిని.. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. ఓచిన్న ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.

**సీతారామం విజయం ఎలాంటి నమ్మకాన్ని ఇచ్చింది?**
నమ్మకం కంటే గొప్ప తృప్తిని ఇచ్చింది. అందులో ప్రతి అడుగు ఒక సవాల్. పరభాస హీరో, ఖరీదైన లొకేషన్స్, మార్కెట్ ఎదురీత.,ఇలా ప్రతిదీ ఒక సవాలే.. ఇలాంటి సమయంలోసీతారామం మరోస్థాయి తృప్తిని ఇచ్చింది.. మనం నమ్మింది జరిగిందనే తృప్తి.

**మీరు కథలు ఎంపిక చేసుకునే విధానం ఎలా ఉంటుంది?**
కథని సింపుల్ ఫీలింగ్‌తో వింటాం.. ఒక ప్రేక్షకుడిగా తెరపై చూడాలనే ఆసక్తి ఆ కథ కల్గించగలిగితే దాన్ని ఎంచుకుంటాం

**మీ సినిమాల్లో లొకేషన్స్ ప్రత్యేకంగా ఉంటాయి.. ఈచిత్రం కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**
నందిని కథచెప్పినపుడు అది కూనూర్‌లో లేదు, వైజాగ్, విజయవాడ, హైదరాబాద్‌లోఏదో ఒక చోట అయ్యుండొచ్చు.. అయితే విజువల్‌ఆ ఒక ప్రత్యేక ఉండాలి.. ప్రేక్షకులు ఆ హాయిని పొందాలి.. ఇది ఖర్చుతోకూడుకున్న విషయమే.. అయితే ఒక బ్యూటిఫుల్ విజువల్ ఉండటం వలన ఒక ఎక్స్‌ఫ్యాక్టర్ వస్తుంది.. పైగా ఈసినిమా కథకుఏ అలాంటి లొకేషన్స్ అవసరం.

**వైజయంతీ మూవీస్‌కి 50ఏళ్లు పూర్తవుతుంది.. మీరు ఇండస్ట్రీకి వచ్చిన పదేళ్లు అవుతుంది.. అయినప్పటికీ మీచిత్రాలు ఎందుకు ఓవర్ బడ్జెట్ అనే మాట విన్పిస్తుంది?**
బహుశా.. అండర్ బడ్జెట్ చేసుకోవటం వలనేమో. మహానటి సినిమా తీసినపుడు నాన్నగారితో 10 కోట్లలో అయిపోతుందని చెప్పాం.. ఆయన ఒక నవ్వు నవ్వి 25 కోట్ల లోపల తీయండి నేను మార్చుకుంటాను..అన్నారు (నవ్వుతూ).. పేపర్ మీద చాలా పద్దతి ప్రకారమే మొదలుపెడతాం..కానీ కథ డిమాండ్ చేస్తే దానికి పెట్టాల్సిందే..

**వైజయంతీ మూవీస్‌లో చాలా క్లాసిక్స్ ఉన్నాయి.. అందులో ఏసినిమా రీమేక్ చేయాలని ఉంది?**
జగదేకవీరుడు అతిలోకసుందరికి పార్ట్ 2 చేయాలనేది అందరి కోరిక.

# 'మా ఊరి పొలిమేర-2' పోస్టర్ లాంచ్

శ్రీ కృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వలో మా ఊరి పొలిమేర2 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి,అక్షత, బాలాదిత్య, సాహితి దారి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. శనివారం ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను తెలంగాణమంత్రి తలసాని




శ్రీనివాసయాదవ్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరంమంత్రి మాట్లాడారు. పోస్టర్ చాలా బాగుందన్నారు. ఈచిత్రానికి పనిచేసిన వారందరికీ శుభాకాంక్షలు అనితెలిపారు. నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలోతెరకెక్కినచిత్రమన్నారు.. నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ, మా ఊరి పొలిమేర చిత్రం చూసి చాలా ఎగ్జయిట్ అయ్యానని అన్నారు..దానికి సీక్వెల్ చిత్రమ న్నారు. మా బ్యానర్‌లో చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఈచిత్రం విడుదల తేదీని త్వరలో వెల్లడిస్తామన్నారు. డిఓపి ఖుషేందర్ రమేష్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'

సూపర్ హిట్‌చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం జిలేబి.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్‌కె ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రానిచిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది... ఇప్పటికే





విడుదలైన జిలేబి ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. బ్యాంకాక్‌లో రెండు పాటలను గ్రాండ్‌గా చిత్రీకరించారు. దీంతో షూటింగ్ పూర్తయింది.. శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. రాజేంద్రప్రసాద్, మురళీశర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శకి ఈ లోషన్ల కంటే మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలకే ఎక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాడతాయట.





# ఎండకు చర్మం కందిపోకుండా..

**పండ్లు...** ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానో సహకరిస్తాయి. ముఖ్యంగా దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ.. వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయి. దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్య రశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మేనుపై పడకుండా అడ్డుకుంటుంది. అలాగే చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇక స్ట్రాబెర్రీలో అధికంగా లభించే విటమిన్ సి కూడా ఈ సమస్య దరిచేరకుండా కాపాడుతుంది. అలాగే బ్లూబెర్రీ, రాస్బెర్రీ.. వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర మేని సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తాయి. వీటిలో పాటు పుచ్చకాయ, కివీ, యాపిల్.. వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయి.



**గ్రీన్ టీ తాగుతున్నారా?** గ్రీన్ టీ.. అధిక బరువు సమస్యతో బాధపడే వారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేవారు ఈ టీ తాగుతుంటారు. ఇందులో ఉండే పోషకాలు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పరంగా దోహదం చేయడం మాత్రమే కాదు.. ఎండ నుంచి చర్మానికి తగిన రక్షణ సైతం కల్పిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే టానికామ్లం, ఇతర సమ్మేళనాలు ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. కాబట్టి ఎవరైతే రోజూ గ్రీన్ టీ తాగుతారో వారిక ఇసన్‌బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుంది.



**టొమాటోతో టాటా...** ఈ మూడు నాలుగు నెలల పాటు చర్మాన్ని ఎండ నుంచి సంరక్షించుకోవాలంటే కొద్దిగా ఆలివ్ నూనెలో పావు కప్పు టొమాటో పేస్ట్‌ను కలుపుకొని రోజూ తీసుకోవడం వల్ల సూర్యరశ్మి వల్ల చర్మం కందిపోకుండా జాగ్రత్తపడచ్చు. ఎందుకంటే టొమాటోలో ఎక్కువగా లభించే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అతినీలలో హిత కిరణాల నుంచి చర్మానికి అధిక సమయం రక్షణ కల్పి స్తుంది. అంతేకాదు.. ఈ రెండు పదార్థాలూ ఆరోగ్యానికీ ఎంతో మంచివి.

**ఆలూతో...** బంగాళాదుంప.. దీంతో చేసిన వంటకాలంటే మనలో చాలామందికి ఇష్టం అయితే ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడంలో బాగా సహకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పిండి పదార్థాలు ఎండ వల్ల చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. దీనికి మీరు చేయాల్సిందల్లా బంగాళాదుంపను మెత్తగా చేసుకొని చర్మంపై ఎండ తగిలే ప్రదేశంలో రాస్తే సరి. అంతేకాదు..ఇది మేని మెరుపుకీ ఉపయోగపడుతుంది. ❑



# ఫార్మసీ రంగంలో తనదైన ముద్ర..



**'అందరూ డాక్టర్లే అయితే.. మరి క్యాన్సర్‌లాంటి వ్యాధులకు మందులెవరు తయారుచేస్తారు. నువ్వే ఆ పని చేయాలి' అని ప్రోత్సహించిన అమ్మ అదే క్యాన్సర్ బారినపడి మరణించారు. అమ్మకిచ్చిన మాటకోసం ఫార్మసీ రంగంలో తనదైన ముద్ర వేసుకుని విదేశాలకు మందులు ఎగుమతి చేస్తున్నారు 46 ఏళ్ల పిట్టా సంధ్య..**

క్యాన్సర్ మందుల తయారీనా? ముందు నువ్వు అనారోగ్యం పాలవ్వకుండా చూస్కో? ఇలాంటి హెచ్చరికలు చాలానే విన్నా. అయినా ధైర్యంగా ఆ రంగాన్నే ఎంచుకున్నానంటే కారణం అమ్మ డాక్టరవ్వాలన్నది కల. మాది సిద్దిపేట. నాన్న సత్యనారాయణ కాలేజీ లెక్చరర్. అమ్మ విజయలక్ష్మి గృహిణి. చెల్లి, తమ్ముడున్నారు. ఎంసెట్ రాస్తే. ఎబిబిఎస్‌లో సీటు రాలేదు. దాంతో హైదరాబాద్‌లో బిఫార్మసీ, ఆంధ్రా యూనివర్సిటీలో ఎంఫార్మసీ చేశా. బేగంపేటలోని నెట్కో పరిశోధనాకేంద్రంలో ఏడాది, అహ్మదాబాద్‌లోని టొరెంట్ రిసెర్చ్ సెంటర్‌ఖలో రెండేళ్లు చేశా. డ్రగ్ క్యాన్సర్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఉత్తత్తులపై పరిశోధన చేసేదాన్ని. ఆ సమయంలో చాలామంది ఇది జీవితానికే ముప్పు అని భయపెట్టారు. క్యాన్సర్ వస్తుందన్నారు. అమ్మ మాత్రం అందరూ అలా అనుకుంటే మందులెవరు తయారుచేస్తారంది. అహ్మదాబాద్‌లో జలుబు, దగ్గు, యాంటీ క్యాన్సర్ ఉత్పత్తులపై పరిశోధనలు మొదలుపెట్టా. అప్పట్లో ల్యాబ్‌లో నేనొక్కదాన్నే అమ్మాయిని, ఉదయం గం.6లకు వెళితే ఇంటికి చేరుకొనేసరికి తెల్లారిపోయేది. రోజంతా నిలబడే పనిచేయాలి. అరబిందో ఫార్మాలో అయిదేళ్లు ఇంజెక్టబుల్ ఉత్పత్తులపై పనిచేశా. ఆ తర్వాత గ్లాండ్, కాప్లిన్ పాయింట్ ల్యాబుల్లో పనిచేసి.. ఐసియూలో వినియోగించే ప్రాణావసర మందులపై పరిశోధన చేసి వాటిని అమెరికా, లండన్‌కు అందించేవాళ్లం. ఆ కమంలోనే స్విట్జర్లాండ్, అమెరికాసహా యూరప్‌దేశాలకు వెళ్లా. అలా అక్కడి మార్కెట్‌పై అవగాహన వచ్చింది. దాంతో సొంతంగా ఔషధాల తయారీ మొదలుపెట్టాలనిపించింది. 2017లో పొదుపు చేసిన సొమ్ము రూ.3 కోట్లతో హైదరాబాద్‌లోని బాలానగర్‌లో ఇద్దరు సైంటిస్టులతో క్రెంజా ఫార్మాస్యుటికల్స్ ప్రారంభించా.

**పెట్టుబడుల అండతో...** మొదల్లో పరిశోధన మాత్రమే కాదు. ల్యాబ్ శుభ్రం చేసేదాన్ని కూడా. రిసెర్చ్ టెస్టింగ్‌కు సంబంధించి చిన్నచిన్న కాంట్రాక్ట్‌లు తీసుకొన్నా. పెద్ద సంస్థలతో కలిసి పనిచేయడానికి ప్రయత్నాలే జరుపుతుండగా నా కెరియర్‌లో ఊహించని మలుపు ఎదురైంది. అమెరికా, లండన్‌కు చెందిన కొన్ని సంస్థలు నా పరిశోధన అనుభవాన్ని తెలుసుకొని వచ్చాయి. యాంటీ క్యాన్సర్ ఇంజెక్షన్ల కోసం ఒక్కో సంస్థ రూ.2.5 కోట్లు వరకూ నిధులందించాయి. వాళ్ల నమ్మకాన్నివమ్ము చేయకుండా చెప్పిన సమయానికి ఆర్డరు అందించా. పరిశోధనలో నా పారదర్శకత చూసి క్రమంగా క్లైంట్లు పెరిగారు. రెండుమూడు ఉత్పత్తుల నుంచి మొదలుపెట్టి ప్రస్తుతం 15 రకాలకు పైగా క్యాన్సర్ సంబంధిత ఉత్పత్తులు తయారుచేస్తున్నాం. మా సంస్థలో 50మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. ఈ రంగంలోనూ పోటీ ఎక్కువే. సిబ్బందితో సమస్యలు ఉంటాయి. మధ్యలో కొన్ని సంస్థలు ఆర్డర్లు విరమించుకుంటాయి. ఇలాంటి సవాళ్లన్నీ ఓపిగ్గా పరిష్కరించుకోవాలి. నాణ్యత, వేగం.. అందుబాటు ధరలు వంటి సూత్రాలు పాటిస్తూ ముందుకెళ్తున్నా. ప్రస్తుతం సంస్థ వార్షికాదాయం రూ.25 కోట్లు.

**పోగొట్టుకొన్నా..** అమ్మకు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చిందని తెలిసేసరికే అది ముదిరిపోయింది. బతికించుకోవడానికి చేసిన ప్రయత్నాలన్నీ వృథా అయ్యాయి. నెలలోపే చనిపోయింది. క్యాన్సర్ ఔషధాలపై పరిశోధన చేసే నేను అమ్మను కాపాడులేకపోవడం దురదృష్టమే. ఈ రంగాన్నెంచుకున్నప్పుడు అందరూ భయపెడితే తనే ధైర్యం చెప్పింది. సొంతంగా సంస్థ ప్రారంభించినప్పుడు గర్వపడింది. తనలాంటి మరెందరినో బాధిస్తున్న క్యాన్సర్‌ను నిరోధించడానికి కృషి చేయమని చెప్పిన అమ్మ మాట నిలబెట్టాలనే పట్టుదలతో పనిచేస్తున్నా. సింగిల్ మదర్‌గా ఇద్దరు మగపిల్లల సంరక్షణా తీసుకున్నా. ❑

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి



# డీహైడ్రేషన్ దరిచేరదు ..



**వేసవి లో డీహైడ్రేషన్ నుండి రక్షించుకొ డానికి మనం తీసుకునే ఆహారంలో కొన్ని జాగ్రత్తలు అవసరం.**

- బ్రొకోలిలో పోషకాలతో పాటు 89 శాతం వాటర్ కంటెంట్ ఉంటుంది.
- పాలకూరలో 95శాతం వాటర్ కంటెంట్ ఉంటుంది. ప్రొటీన్ శాతం ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు అద్భుతంగా ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్, ఫైబర్, ఐరన్, కాల్షియం పుష్కలంగా లభిస్తాయి.
- ఉడికిచిన బియ్యంలో 70శాతం నీరు ఉంటుంది. ఇది కూడా శరీరంలో నీటి శాతం తగ్గిపోకుండా కాపాడుతుంది. రైస్ తీసుకోవడం ద్వారా ఐరన్, కార్బోహైడ్రేట్స్ లభిస్తాయి.
- యాపిల్‌లో 86 శాతం నీరుంటుంది. అంతేకాకుండా ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా లభిస్తాయి.
- వేసవిలో డీహైడ్రేషన్ బారిపడకుండా కాపాడటానికి పెరుగు చక్కగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇందులో 85 శాతం వాటర్ కంటెంట్ ఉంటుంది. వీటివల్ల వేసవిలో వచ్చే అలర్జీలపై పోరాడే శక్తి వస్తుంది. ప్రొటీన్, విటమిన్ బి, కాల్షియం కూడా పుష్కలంగా లభిస్తాయి.
- వేసవిలో నీళ్లు ఎక్కువగా తగాలి. అయితే ఘనపదార్థాల్లోనూ నీటిశాతం ఉం టుంది. నీళ్లతో పాటు ఈ ఘనపదార్థా లను తీసుకున్న ప్పుడే శరీరంలో వాటర్ లెవెల్స్ బ్యాలెన్స్ అవుతాయి. ❑

# మనసులోని అంధకారాన్ని తొలగించుకో..



యోహాను సువార్త 9వ అధ్యాయంలో పుట్టుకతోనే గుడ్డివాడుగా పుట్టిన వ్యక్తి గురించి రాయబడింది. ఈ అధ్యాయం అంతా ఒక వ్యక్తి దేవుడిని విశ్వసించి, ఆయనను వెంబడించిన ఉదంతం మనకు కనిపిస్తుంది. అతడు అంధత్వంతో జన్మించాడు. పెరిగి పెద్దవాడుగా అయ్యాడు. ఒకరోజు యేసుప్రభువు ఆ వ్యక్తిని దర్శించాడు. 'నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురదచేసి, వాని కన్నులమీద ఆ బురదపూసి, నీవు సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగు కొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడిన వాడని అర్థము' (యోహాను 9: 6,7). ఆ వ్యక్తి యేసుక్రీస్తు తనతో చెప్పిన విధంగా సిలోయము కోనేటికి వెళ్లి, తన కళ్లను కడుక్కున్నాడు. తద్వారా చూపును పొందాడు. ఆరోజు విశ్రాంతి దినం. యూదుల ధర్మశాస్త్రం, ఆచారం ప్రకారం విశ్రాంతిదినం ఏ పనులు చేయకూడదు. యేసుప్రభువు విశ్రాంతిరోజున స్వస్థపరిచేసరికి యూదులు, యాజకులు ఆయనపై కక్షపెంచుకున్నారు. ఎన్నోవిధాలుగా ప్రభువును బాధించారు, హింసించారు. చూపుపొందిన వ్యక్తికి అంతకుముందు యేసుప్రభువు ఎవరో తెలియదు. అయితే ఆయన చూపుపొందగానే ప్రభువును దేవుడని విశ్వసించి, ఆయనను ఆరాధించాడు. బహిరంగంగా యూదులతో యేసు ప్రభువు దేవుడని ఒప్పుకున్నాడు. తద్వారా వారు ఆయనను సమాజ మందిరం నుంచి వెలివేశారు. యూదులు తనను బహిష్కరించినా పర్వలేదు, ప్రభువు ఉంటే చాలను కున్నాడు. భౌతికమైన చూపును మాత్రమే కాదు, మనసులో ఉన్న అంధకారాన్ని కూడా తొలగించుకుని, రెండురకాల వెలుగును పొందాడు. చాలామంది వెలుగులో జీవిస్తున్నాం అనుకుని, చీకటిలో మగ్గిపోతున్నారు. అవును యేసుక్రీస్తును తమ సొంతరక్షకుడిగా అంగీకరించనివారు చీకటిలో జీవిస్తున్నవారే. 'యేసు-నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలికి యుండునని వారితో చెప్పెను' (యోహాను 8:12). ఒక పుట్టుగుడ్డివాడు తన జీవితంలో యేసు చేసిన అద్భుత కార్యాన్ని అనుభవించాడు. చూపును పొంది, దేవుడిని వెంబడించాడు. నిజంగా యేసుప్రభువు మనం కూడా వెంబడిస్తే, వెలుగులో జీవిస్తాం. ఆ వెలుగు మనల్ని ప్రతివిధమైన పాపం నుంచి, మరణం నుంచి, వేదన నుంచి తప్పిస్తుంది. కాబట్టి నేడు అనే సమయం ఉండగానే ప్రభువు చెంతకు చేరుటకు ప్రభువు సాయం చేయునుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మామిడి పచ్చడి రుచులు

**వేడివేడి అన్నం లోకి మామిడి కాయ పచ్చడి ఉంటే చాలు.. నాలుగు ముద్దలు ఇష్టంగా తినేస్తాం. ఇది మామిడికాయ పచ్చళ్లు పెట్టుకునే సమయం. మామిడికాయతో చేసే రకరకాల పచ్చళ్ల తయారీ విశేషాలు తెలుసుకుందాం..**

## ఆవకాయ పచ్చడి

**కావలసినవి :** పచ్చి మామిడికాయ ముక్కలు (జీడి తీసేసి శుభ్రం చేసినవి): 4 కప్పులు, ఆవపొడి : కప్పు, ఉప్పు: కప్పు, మెంతులు : 3 టేబుల్ స్పూన్లు, కలోంజి : టేబుల్ స్పూను, పసుపు : టీ స్పూను, ఆవనూనె : సుమారుగా మూడున్నర కప్పులు



**తయారు చేసే విధానం :** మామిడికాయ ముక్కల్ని పొడిబట్టలో శుభ్రంగా తుడవాలి. మెంతులు, ఆవపొడి, ఉప్పు, కలోంజి గింజలు, పసుపు వేసి కలపాలి. తరువాత నూనె కూడా వేసి బాగా కలపాలి. చివరగా మామిడికా ముక్కలు, మెంతి, కలిపి పక్కన ఉంచాలి. ఇప్పుడు ముక్కల్ని జాడిలో పెట్టాక మరికాస్త నూనె పైన వేసి మూతపెట్టి మూడు రోజుల తరవాత తీయాలి. మొదటి రోజు తరవాత ఓ సారి మూత తీఇ ఉప్పుచూసి తక్కువ అనుకుంటే మరికాస్త వేసి కలపాలి. మూడు రోజులకి ముక్కబాగా వూరి, తినడానికి బాగుంటుంది.

## మాగాయ


**కావలసినవి :** పుల్ల మామిడి కాయలు : 12, రాతి ఉప్పు : 2 కప్పులు, పసుపు: 2 టీస్పూన్లు, మెంతులు: అరకప్పు, ఆవాలు : పావుకప్పు, నూనె : 2 కప్పులు, కారం : 2 కప్పులు **తయారుచేసే విధానం :** మామిడి కాయలు నీళ్లలో వేసి శుభ్రంగా కడగాలి. తరవాత చెక్కు తీసి సన్నని పొడవాటి ముక్కలుగా కోయాలి. ముక్కల్లో ఉప్పు, పసుపు వేసి బాగా కలిపి ఓ జాడీలో పెట్టు కోవాలి. మూడు రోజుల తరవాత ముక్కలు బయటకు తీసి చేత్తో ముక్క ల్ని గట్టిగా పిండాలి. ముక్కలు, రసం విడివిడిగా ఎండలో పెట్టాలి. రసం ఒక్కరోజు ఎండలో పెడితే సరిపోతుంది. ముక్కలు మాత్రం రెండు రోజులు ఎండలో పెట్టి తియ్యాలి. చిరవగా బాణలిలో మెంతు లు వేసి దోరగా వేయించి చల్లారిన తరవాత పొడి చేసి ఉంచాలి. స్టవ్‌మీద బాణలి పెట్టి నూనె పోసి కాచి దించాలి. సగం చ్లారిన తరవాత కారం, ఇంగువ వేసి కలపాలి. పూర్తిగా చల్లారాక మామిడి రసంలో వేసి కలపాలి. తరవాత మామిడి ముక్కలు కూడా వేసి కలిపి జాడీలో పెట్టి మూత పెట్టు కోవాలి. కావ లసిన ప్పుడు కొంచెంకొం చెంగా తీసి వాడుకుం టే పాడవకుండా ఉంటుంది.



## బెల్లం ఆవకాయ

**కావసి నవి :** మామిడి కాయ ముక్కలు : 2 కప్పులు ఎండుమిర్చి: 15, ఆవాలు : కప్పు, బెల్లంతురుము : 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు: 3 టేబుల్ స్పూన్లు, పసుపు : టీస్పూను,ఇంగువ : పావుటీస్పూను, నీళ్ల :పావుకప్పు.

**తయారుచేసే విధానం :** ఆవాలు, ఎండుమిర్చి, ఉప్పు, పసుపు, ఇంగువ అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి. తరువాత ఈ పొడిని ఓ బేసిన్‌లో వేసి బెల్లంతురుము, మంచినీళ్లు కూడా పోసి జారుగా వచ్చేలా చేయాలి.



## ఎండు మామిడి పచ్చడి

**కావల్సి నవి :** మామిడి కాయలు - ఏడెనిమిది, ఉప్పు- మూడు టేబుల్‌స్పూన్లు, పసుపు - రెండు చెంచాలు, మెంతులు - రెండు టేబుల్ స్పూన్లు, వాము - రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు- రెండు టేబుల్ స్పూన్లు, కారం - పావుకప్పు, ఇంగువ - అరచెంచా, నూనె - కప్పు, సోంపు తగినంత.

**తయారీ :** మామిడి కాయల్ని చెక్కుతీసి పొడుగాటి ముక్కల్లా తరగాలి. వీటిల్లో పసుపు, ఉప్పు వేసి ఆర బెట్టాలి. రెండ్రోజులకు వాటి నుంచి వూట వస్తుంది. అప్పుడు వూట నుంచి ముక్కల్ని బయటికి తీసి, చేత్తో పిండి కనీసం రెండ్రోజులు ఎండబెట్టాలి. ఈ ముక్కల్ని ఓ పల్లెంలోకి తీసుకోవాలి. తరువాత మెంతులూ, వామూ, ఆవా లూ, సోంపు మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి ఇప్పుడు బాణలిలో నూనె వేడి చేసి ఇంగువ, కారం, కొద్దిగా ఉప్పు, చేసిపెట్టుకున్న మసాలా పొడి వేసుకుని బాగా కలిపి అందులో మామిడి ముక్కల్ని వేసేయాలి. అంతే ఎంతో నోరూరించే ఎండుమామిడి పచ్చడి సిద్ధమైనట్లే.





## మెంతి మామిడికాయ

**కావలసినవి :** మామిడికాయ ముక్కలు - మూడు గ్లాసులు, ఉప్పు-ఒక గ్లాసు, కారం - ఒక గ్లాసు, ఆవాలు - ఒకటిన్నర గ్లాసు (వేయించి పొడి చేసుకోవాలి), మెంతులు-ఒకగ్లాసు (వేయించి పొడి చేసుకోవాలి), నువ్వుల నూనె- ఒక గ్లాసు, ఇంగువ - అర టీస్పూన్.


**తయారీ విధానం :** ముందుగా ఉప్పు, కారం, మెంతిపొడి, ఆవపొడి బాగా కలుపుకోవాలి. తరువాత పావుగ్లాసు నూనె వేసుకుంటూ కలపాలి. ఇప్పుడు దాంట్లోమామిడికాయ ముక్కలు వేసుకుంటూ కలుపుకొని మూత పెట్టుకోవాలి. రెండు రోజు తరువాత స్టవ్‌పై బాణలి పెట్టి ముప్పావు గ్లాసు నూనె పెట్టి కొద్దిగా వేడి అయ్యాక ఇంగువ వేయాలి. ఈ బాణలిని స్టవ్‌పై నుంచి దింపుకొని నూనె చల్లారిన తరువాత మామిడికాయ ముక్కల్లో పోసి కలుపుకొంటే పచ్చడి రెడీ. ❑

# పిల్లలు ఫిట్‌గా ఉన్నారా ?

పిల్లలు చురుగ్గా ఉండటం లేదని అమ్మల ఫిర్యాదులు. అందుకే వీరితో చిన్న చిన్న వ్యాయామాలు చేయిస్తే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు.

**పుల్ అప్స్ ...** చిన్నారులతో రోజూ 30 నుంచి 50 పుల్ అప్స్ చేయించండి. ఇవి ఎత్తు పెరగడానికి దోహదపడతాయి.

**క్రంచెస్...** చిన్నారికి బాస్కెట్ బాల్ లేదా ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణ ఇప్పించండి. రోజూ 30-50 క్రంచెస్ చేయించండి. దీంతో జీర్ణక్రియ సాఫీగా సాగిఫిట్‌గా కనిపిస్తారు.



**జంపింగ్ జాక్స్....** పిల్లలకు నచ్చే ఫన్ వ్యాయామమిది. ఇది చిన్నారుల ఎముకలను బలంగా, దృఢంగా మారుస్తుంది.

**పుషప్స్..** ఇది శరీరం మొత్తానికి వ్యాయామాన్ని అందిస్తుంది. రోజూ చిన్నారితో 30 పుషప్స్ చేయించండి. తాడాట, పరుగు .. ఇవి మెదడు- శరీరం రెండిటికీ ఆరోగ్యాన్నిస్తాయి. ❑

# చేపాక్‌లో ముంబయిని చిత్తుచేసిన చెన్నై



## ఆరువికెట్ల తేడాతో ముంబయి జట్టు ఓటమి

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 29వ మ్యాచ్‌లో చెన్నైజట్టు సులువుగా విజయం సాధించింది. ఆల్‌రౌండ్‌షోతో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన చెన్నై సూపర్‌కింగ్స్ సులువుగా లక్ష్యంఛేదించింది. 140 పరుగుల టార్గెట్‌ను 17.4 ఓవర్లలోనే ఊదేసింది. ఆరువికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల టేబుల్‌లో ఈ విజయంతో రెండోస్థానానికి చెన్నైజట్టుచేరింది. జట్టులోని బ్యాటర్లలో డేవాన్ కాన్వే 42 బంతుల్లో 44 పరుగులు చేసాడు. రుతురాజ్‌గైక్వాడ్ 16 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, రెండుసిక్సర్లతో రాణించాడు. శివమ్‌దూబె 18 బంతుల్లో 26 పరుగులు మూడుసిక్సర్లతో సాధించాడు. నాటౌట్‌గా నిలిచి చెన్నైకి విక్టరీని అందించాడు.

ముంబయి బౌలర్లలో పియూష్‌చావ్లా రెండు వికెట్లతో సత్తా చాటాడు. ట్రిస్టన్ స్టబ్స్, ఆకాశ్‌మధ్వాల్‌కు చెరోవికెట్ లభించింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన సిఎస్కే ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, డేవాన్ కాన్వేలు అదిరిపోయే బోణీచేసారు. నాలుగు ఓవర్లలోనే 46 పరుగులుచేసారు. రుతురాజ్ దూకుడుతో ఆడగా డేవాన్‌కాన్వే యాంకర్‌గా వ్యవహ రించాడు. ఈజోడీని ముంబయి జట్టు పియూష్‌చావ్లా బ్రేకులువేసాడు. 30 పరుగులు తర్వాత రుతురాజ్‌గైక్వాడ్‌ని ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన రహానే కూడా దూకుడుగా ఆడాడు. దీనితో లక్ష్యఛేదనలో దూకుడు చూపించిన చెన్నై అదేతీరులో కొనసాగింది. 21పరుగులుచేసిన తర్వాత రహానె చావ్లా బౌలింగ్‌లో క్రీజును వీడాడు. 81 పరుగులవద్ద రెండో వికెట్‌ను చెన్నై కోల్పోయింది. తర్వాత వచ్చిన రాయుడు సిక్సర్‌కొట్టి దూకుడు చూపించాడు. వెంటనే ట్రిస్టన్ స్టబ్స్ బౌలింగ్‌లో ఐట్ అయ్యాడు. రాయుడు 12 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన శివమ్ దూబె వరుస సిక్సర్లతో లక్ష్యం మరింత చేరువచేసాడు. డేవాన్‌కాన్వే 44 పరుగులుచేసి ఆకాష్ మధ్వాల్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. చివరిలో శివమ్‌దూబే తన దూకుడుతో చెన్నైకి సువులైన విజయం అందించాడు. ఈ విక్టరీతో చెన్నైజట్టు పాయింట్ల పట్టికలో రెండోస్థానంలోకి మారింది. అంతకుముందు ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌లో ఎనిమిది వికెట్లనష్టానికి 139 పరుగులుచేసింది.

ముంబయి బ్యాటర్లలో నేహాల్ వధేరా 51 బంతుల్లో 64 పరుగులుచేసారు. ఎనిమిదిఫోర్లు ఒక సిక్సర్‌సాధించాడు. సూర్యకుమార్‌యాదవ్‌ఖ 22 బంతుల్లో 26 పరుగులు మూడు ఫోర్లు సాధించాడు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చెన్నై బౌలర్లలో మతీషా పతిరణా మూడు వికెట్లతో దుమ్మురేపాడు. దీపక్‌చాహర్ తుషార్‌దేశ్‌పాండే చెరోరెండు వికెట్లతో సత్తా చాటారు. రవీంద్రజడేజా ఒక వికెట్‌తీసాడు.




## రన్‌మెషిన్ కింగ్ కోహ్లీ
# చరిత్రాత్మక రికార్డు
### ఏడువేల పరుగులు సాధించిన తొలి బ్యాటర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ చరిత్రాత్మక రికార్డుసాధించాడు. ఢిల్లీ కేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 18 బంతుల్లో 19 పరుగులుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో ఏడువేల పరుగులుచేసిన తొలతి బ్యాటర్‌గా నిలిచాడు. మ్యాచ్‌కి ముందు 6988 పరుగులు రికార్డుతో ఉన్న కోహ్లీ పవర్‌ప్లే ముగిసేలోపే మూడు బౌండరీల సాయంతో ఈరికార్డుసాధించాడు. ఐపిఎల్ 2023 సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న విరాట్‌కోహ్లీ ఇప్పటికే ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో 376 పరుగులుచేసాడు. ఇందులో ఐదు అర్ధసెంచరీలు ఉండటం గమనార్మం. ఓవరాల్‌గా 233 మ్యాచ్‌లు ఆడి 129.53 స్ట్రైక్‌రేట్‌తో ఏడువేల పరుగులు కోహ్లీసాధించాడు. వీటిలో ఐదు సెంచరీలు ఉంటే 614 ఫోర్లు, 229 సిక్సర్లున్నాయి. ఓవరాల్‌గా ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలోకోహ్లీ తర్వాత శిఖర్‌ధావన్ 6536, డేవిడ్ వర్నార్ 6189, రోహిత్‌శర్మ 6063, సురేశ్‌రైనా 5528, ఎబిడివిలతియర్స్ 5162, మహేంద్రసింగ్‌దోనీ 5054, టాప్‌ఏడుర్యాంకుల్లో ఉన్నారు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుంటే మొదటిసీజన్‌నుంచి కూడా బెంగళూరు టీమ్‌కే విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. 16 ఏళ్లఐపిఎల్‌చరిత్రలో ఇలా ఒకే టీమ్‌కి అన్ని సీజన్లు ఆడిన ఏకైక ప్లేయర్ కోహ్లీయేకావడం గమనార్హం.



## ఘర్షణలో నాదేమీ తప్పులేదు: కోహ్లీ


**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం గ్రౌండ్‌లోజరిగిన ఘర్షణలో జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్, ఆర్సీబీ కెప్టెన్ విరాట్ కోహ్లీల మధ్యజరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువురినీ బిసిసిఐమందలించింది. ఐపిఎల్ నిబందనలమేరకు నూరుశాతం మ్యాచ్‌ఫీజు కోత విధించారు. అయితే వివరణ కోరిన బిసిసిఐకి విరాట్‌కోహ్లీ తనతప్పేమీలేదని వివరణ ఇచ్చాడు. బిసిసిఐలో పలువురికి కోహ్లీ లేఖలు రాసాడని తెలుస్తోంది. ఈ ఘర్షణకు సంబంధించి తనది ఎంతమాత్రం తప్పులేదని వివరించినట్లు సమాచారం. అయితే గ్రౌండ్‌లో కోహ్లీ చాలా ఉద్రేకంగా కనిపించినట్లు లక్నో జట్టు సభ్యులు పలువురు ఆరోపించిన సంగతి తెలిసిందే. తన వివరణలో తాను ఎవరినీ కించపరిచే వ్యాఖ్యలు చేయలేదని, తనపై ఇంత భారీ మొత్తం జరిమానా విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని కోహ్లీ అన్నాడు. ఈ ఘర్షణలో కోహ్లీగంభీర్ ఇద్దరిమధ్య వాగ్వాదాన్ని లెవెల్2 నిబంధనలు ఉల్లంఘించినట్లు బిసిసిఐ భావించింది. ఈ ఫైన్‌ను కట్టనక్కర్లేదని తామే దీన్ని చెల్లిస్తామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టంచేసినట్లు చెపుతున్నారు.

## ఐపిఎల్‌లో రోహిత్‌కు కలిసిరాని లక్



**చెన్నై:** ఐపిఎల్ 2023లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ చెత్తరికార్డు సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో చేపాక్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో మూడోస్థానంలో బ్యాటింగ్‌కి వెళ్లిన రోహిత్‌వర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన మహేంద్రసింగ్ ధోనీ ఫీల్డింగ్ ఎంచుకోగా ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్‌ని ఓపెనర్లుగా కామెరూన్‌గ్రీన్ ఆరు, ఇషాన్‌కిషన్ ఏడు పరుగులతో ఆరంభించారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే గ్రీన్ ఔట్‌కాగా తర్వాతరోహిత్‌శర్మ క్రీజులోకి ఎంట్రీ ఇచ్చాడు. సాధారణంగా ఓపెనర్‌గా వచ్చే రోహిత్‌శర్మ ఐపిఎల్ 2023సీజన్‌లో ఘోరంగా విఫలం అయ్యాడు. దాంతో ఈరోజుమ్యాచ్‌లో బ్యాటింగ్‌స్థానాన్ని మూడుకు మార్చుకున్నాడు. కానీ మ్యాచ్‌లోమూడు బంతులే ఆడిన రోహిత్‌శర్మ టీమ్ స్కోరు 14వద్దనే దీపక్‌ఛాహర్ బౌలింగ్‌లో రవీంద్ర జడేజాకి సింపుల్ క్యాచ్ఇచ్చి ఔట్ అయ్యాడు. ఐపిఎల్‌లో 16వ సారి డకౌట్‌గా రోహిత్ వెనుదిరిగాడు. 16 ఏళ్ల టోర్నీ చరిత్రలో అత్యధికసార్లుడకౌట్ అయిన ప్లేయర్‌గానిలిచాడు. రోహిత్‌శర్మ తర్వాత ఈ డకౌట్ రికార్డులో సునీల్‌నరేన్, మన్‌దీప్‌సింగ్, దినేశ్‌కార్తీక్‌లున్నారు. ఈ మూగ్గురూ 15 సార్లు ఇప్పటికే డకౌట్‌గా వెనుదిరిగారు. దీపక్‌చాహర్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ కావడం వరుసగా ఇది మూడోసారి చాహర్ బౌలింగ్‌లో 49 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 1122.44 స్ట్రైక్‌రేట్‌తో 60 పరుగులేచేసాడు. ఇందులో 20బంతులు డాట్‌కాగా తొమ్మిది బౌండరీలున్నాయి. రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్‌మారినా లక్‌మాత్రం కలిసిరాలేదు.

## ఢిల్లీజట్టును వీడిన అన్రిచ్‌నోర్జే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023లో ఢిల్లీకేపిటల్స్‌కు బిగ్‌షాకన తగిలింది. ఆజట్టుప్రధాన బౌలర్ అన్రిచ్‌నోర్జే జట్టును వీడాడు. తన స్వదేశం దక్షిణాఫ్రికాకు బయలుదేరి వెళుతున్నాడు. ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కుకూడా అతడు అందుబాటులో ఉండటంలేదు. అత్యవసర వ్యక్తిగత కారణాలతో నోర్జే స్వదేశానికి వెళుతున్నట్లు ఢిల్లీకేపిటల్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎనిమిద ఇమ్యాచ్‌లు ఆడిన ఎన్రిచ్‌నోర్జే ఏడు వికెట్లను తీసాడు. 2/20 ఆతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్. చ8.24 ఎకానమీరికార్డుచేసాడు. మొత్తంగా ఐపిఎల్‌లో 50 వికెట్లు తీసాడు. 38 మ్యాచ్‌ల్లో ఆతడు ఈ ఘనట సాధించాడు. 33 పరుగులు ఇచ్చిమూడు వికెట్లుతీసాడు. ఐపిఎల్‌సీజన్‌మొత్తానికి ఇదే ఆతని బెస్ట్ బౌలింగ్ గణాంకాలని చెప్పవచ్చు. నోర్జేస్థానంలో ఎవరిని రీప్లేస్‌చేయాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదనిఢిల్లీకేపిటల్స్ వెల్లడించింది. ప్రస్తుతానికి ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కోసం అందుబాటులో ఉన్న వనరులనే వినియోగిస్తామని తెలిపింది. తర్వాత నోర్జేస్థానాన్ని భర్తీచేస్తామని తెలిపింది. కుటుంబపరమైన అత్యవసర కారణాలతో ఆతను జట్టుకు అందుబాటులో ఉంవడటం లేదని, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని తెలిపింది.

# వాణిజ్యం

## క్రూడాయిల్ ధరలు పైపైకి

**ముంబై, మే 6:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 75.37 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదైంది. 71.32 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. ఈ రెండు చోట్ల మూడుశాతం మేర పెరుగుదల కనిపించింది. ఇదే వేగం ముమ్ముందు కూడా ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను నమోదు చేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉండగా, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 వద్ద నమోదైంది. డీజిల్ ధర ఊ.94.28గా ఉంది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03గా ఉండగా, డీజిల్ ధర రూ.92.76గా ఉంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, డీజిల్ ధర రూ.94.24గా ఉంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94గా ఉండగా, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57గా ఉండగా, డీజిల్ ధర రూ.89.76గా ఉంది. విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110,48గా ఉండగా, డీజిల్ ధర రూ.98.38గా ఉంది. అహ్మదాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.96.63గా ఉండగా, డీజిల్ ధర రూ.92.38గా ఉంది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్‌ధర రూ.109.66 గా ఉండగా, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24గా ఉండగా, డీజిల్ ధర రూ.94.04గా ఉంది. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87 గా ఉండగా, డీజిల్ ధర రూ.96.67గా ఉంది. నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79గా ఉండగా, డీజిల్ ధర రూ.89.96గా ఉంది. గురు గావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18గా ఉండగా, డీజిల్ ధర రూ.90.05గా ఉంది. చండీగఢ్‌లో పెట్రోల్‌ధర రూ.96.20 గా ఉండగా, డీజిల్ ధర రూ.84.26గా ఉంది.




## హెచ్‌డిఎఫ్‌సికి 675 కొత్త బ్రాంచ్‌లు

**ముంబై, మే 6:** ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తాజాగా గుడ్‌న్యూస్ అందించింది. బ్యాంకు బ్రాంచులను మరింత విస్తరిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. పాక్షిక పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోబ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. దీని వల్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరింత మంది కస్టమర్లకు చేరువ అవుతుందని పేర్కొంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దేశవ్యాప్తంగా మరో 675 బ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వచ్చే 12 నుంచి 14 నెలల కాలంలో ఈ బ్యాంకు బ్రాంచులు అన్నీ అందుబాటులోకి వాస్తాయని తెలిపింది. దీంతో బ్యాంకు బ్రాంచల సంఖ్య పాక్షిక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5వేలకు చేరువ అవుతుందని పేర్కొంది. మార్చి 31 నాటికి చూస్తే, బ్యాంకు మొత్తం బ్రాంచుల్లో పాక్షిక పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్రాంచల వాటా 52 శాతంగా ఉంది. బ్యాంకు బిజినెస్‌ను మరింత పెంచుకోవాలనే లక్ష్యంతో బ్యాంకు ఈ విధంగా కొత్త బ్రాంచులను ప్రారంభిస్తోంది. డిపాజిట్లు, అడ్వాన్స్‌లను మరింత పెంచుకోవాలని బ్యాంకు భావిస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాలు, పాక్షిక పట్టణాలు లక్ష్యంగా ముందుకువెళ్తోంది. రైతులు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ సహా అన్ని వర్గాల వారికి మెరుగైన ప్రీమియం బ్యాంకింగ్ సేవలు అందించనుంది. వచ్చే యేడాది కాలంలో ఏకంగా లక్ష మంది కొత్త కస్టమర్లను ఈ ప్రాంతం నుంచి పొందాలని బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించుకుంది. మెట్రో నగరాలు, టైర్ 1 పట్టణాలు కాకుండా చాలా మంది జీవిస్తున్నారని, వీరందరూ కూడా మెరుగైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారని బ్యాంకు పేర్కొంటోంది. అందుకే బ్యాంకు సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించుకుంటూ వెళ్తున్నామని తెలిపింది. కస్టమర్లకు రుణాల నుంచి పలు రకాల సేవలు అందిస్తామని పేర్కొంది. రైతులకు అగ్రిటెక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపింది. గోల్డ్ లోన్స్‌పై ప్రాసెసింగ్ ఫీజు మాఫీ సహా ఇతర రకాల బెనిఫిట్స్ పొందవచ్చని వివరించింది.




## గోఫస్ట్ రికవరీకి 'వాడియా' ప్లాన్?

**ముంబై, మే 6:** దేశీయ విమానయాన రంగంలో లోకాస్ట్ బడ్జెట్ క్యారియర్ గో ఫస్ట్ అకస్మాత్తుగా దివాలా ప్రక్రియకు వెళుతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ క్రమంలో యజమాని వాడియా గ్రూప్ బ్యాంకులతో వన్-టైమ్ సెటిల్‌మెంట్‌కు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏ రుణంపై కూడా విమాన సంస్థ డిఫాల్ట్ కాలేదు కాబట్టి తాజా సెటిల్‌మెంట్ ప్రణాళిక ద్వారా భారీగా తగ్గింపును పొందవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గో ఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా దివాలా పిటిషన్ పరిష్కారం కోసం మాత్రమేనని, ప్రమోటర్ వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ నుంచి నిష్క్రమించడం లేదని చెప్పారు. 17 యేళ్లకుపైగా విమానాలను నడుపుతున్న గో ఫస్ట్, సెక్షన్ 7, సెక్షన్ 9కి బదులుగా సెక్షన్ 10 కింద ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ (ఐబిసి) పిటిషన్ దాఖలు చేసింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఉండదని స్పష్టం చేసింది. ఎన్‌సిఎల్‌టి దీనిని పరిష్కరిస్తుందని తెలిపింది. సంచలన నిర్ణయంతో మార్చి 2న తన విమానాలను తాత్కాలికంగా రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అయితే ఈ గడువును కంపెనీ క్రమంగా పెంచుకుంటూ పోతోంది. ఈ క్రమంలో ఈ నెల 12 వరకు విమానాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. టిక్కెట్లు కొన్న ప్రయాణికులకు డబ్బు పూర్తిగా రిఫండ్ చేస్తామని వెల్లడించింది. ప్రతి రోజూ 180-185 ఫ్లైట్లను నడుపుతూ 30వేల మందిని గమ్యస్థానాలకు చేర్చేది. ఇంజిన్ల సప్లై కారణాలతో 28 విమానాలను ఇప్పటికే గ్రౌండ్ చేసింది. ఈయేడాది ఆగస్టు లేదా సెప్టెంబరు నాటికి విమానయాన సంస్థ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించవచ్చని అంచనా వేస్తోంది. అయితే భారత విమానయాన చరిత్రను ఒకసారి గమనిస్తే, గ్రౌండింగ్ తర్వాత ఏ విమానయాన సంస్థ కూడా కార్యకలాపాలను తిరిగి ప్రారంభించిన దాఖలాలు లేవు. దీనికి ముందు జెట్ ఎయిర్‌వేస్ కంపెనీని తిరిగి పునరుద్ధరించాలని సుదీర్ఘంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అవి కార్యరూపం దాల్చడం లేదు.




## పేటిఎంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**ముంబై, మే 6:** ప్రముఖ ఆన్‌లైన్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్ పేటిఎం తన కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్‌లో కృత్రిమ మేధస్సును (ఏఐ) ఉపయోగించనుంది. మోసాలను గుర్తించడం, కస్టమర్ కేర్ సర్వీస్‌లను మెరుగుపరచడం వంటి వాటి కోసం జనరేటివ్ ఏఐను వాడనున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. గత యేడాది కాలంగా దీని కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, మా వ్యాపారాన్ని మరిన్ని కొత్తపుంతలు తొక్కించడానికి, అలాగే టెక్స్ట్, ఆడియో, విడియో, కోడ్ మొదలైన వాటిని విశ్లేషించడం వంటి నిర్దిష్ట విధులను నిర్వహించడానికి, వివిధసమస్యల పరిష్కారానికి ఇది సహాయపడుతుందని అన్నారు. కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్ పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేయబడిందని, ప్రస్తుత లావాదేవీల సంఖ్య కంటే 10 రెట్లు నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని కంపెనీ ఎగ్జి క్యూటివ్‌లు పేర్కొన్నారు. పేటిఎం ఆదాయం మార్చి త్రైమాసికంలో 52 శాతం పెరిగి రూ.2,335 కోట్లకు చేరుకోగా, నష్టం రూ.763 కోట్ల నుంచి రూ.168 కోట్లకు తగ్గింది. చెల్లింపుల సేవల ఆదాయం 41శాతం పెరిగి రూ.1,467 కోట్లకు చేరుకుంది. స్థూల వ్యాపార విలువ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసికంలో 40శాతం పెరిగి రూ.3.62 లక్షల కోట్లకు చేరుకుంది.

## పాక్‌కు ఐఎంఎఫ్ షాక్

**ఇస్లామాబాద్, మే 6:** దాయాది పాకిస్థాన్ ఐఎంఎఫ్ సహాయం కోసం పడరాని పాట్లు పడుతోంది. దీంతో అక్కడి ప్రజలు ఎన్నడూ లేని విధంగా ధరల భారాన్ని మోస్తున్నారు. కరెంటు, ఇంధనం నుంచి ఆహారపదార్థాల వరకు అన్నింటి ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతూ పోతోంది. ఈ పరిస్థితుల్లో అప్పు పొందేందుకు ఐఎంఎఫ్ పెట్టిన షరతులకు పాక్ తలొగ్గింది. ఈ క్రమంలో ఇప్పటికే అంగీకరించిన రుణ సదుపాయం కింద నిధులను విడుదల చేయడానికి ప్రపంచ ఆర్థిక సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడానికి అన్ని షరతులను నెరవేర్చినట్లు నగదు కొరత ఉన్న పాకిస్థాన్ ప్రభుత్వ వాదనను ఐఎంఎఫ్ తిరస్కరించింది. షరతులను నెరవేర్చితే 6 బిలియన్ డాలర్లను అందించడానికి ఒప్పందంపై 2019లో సంతకం చేసిన విషయం విదితమే. రుణం పొందాలంటే పాక్ అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేయాలని ఐఎంఎఫ్ పట్టుబట్టింది. అయితే పాక్ ప్రధాని, ఆర్థిక మంత్రి మాత్రం తాము ఒప్పందానికి అసవరమైన అన్ని షరతులను నెరవేర్చామని, రుణాన్ని వాయిదా వేయడానికి ఎలాంటి కారణాలు లేవంటూ పదేపదే చెబుతున్నారు. అయితే పాక్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఐఎంఎఫ్ మాత్రం నిరాకరిస్తూ తాజాగా ప్రకటన వెలువరించింది. ఈ యేడాది జూన్ నాటికి ఫైనాన్సింగ్ అంతరాన్ని పూడ్చేందుకు పాకిస్థాన్‌కు 6 బిలియన్ డాలరులన అవసరమని పాక్ ఆర్థిక మంత్రి చెప్పారు. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, యునైటెడ్, అరబ్ ఎమిరేట్స్ 3 బిలియన్ డాలర్లు అందచేస్తామని ఇప్పటికే దాయాదికి హామీ ఇచ్చాయి. అయితే మిగిలిన రుణాన్ని పొందడానికి ఎలాంటి హామీ లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో రుణాలు, రుణ వడ్డీలకు మాత్రమే పాక్ ఏకంగా 4 బిలియన్ డాలర్లను చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. మరోపక్క విదేశీ మారక నిల్వలు వేగంగా కరిగిపోవడం పాకిస్థాన్‌ను పతనం అంచుకు నెడుతోంది.




## కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, మే 6:** గత మూడు, నాలుగు రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధరలు శనివారం క్షీణించాయి. 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.700, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.760మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,500లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. ఢిల్లీలో 10గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,650గా ఉండగా, 24క్యారెట్లు రూ.61,790గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా ఉండగా, 24క్యారెట్లు రూ.61,640 గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై కోయం బత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరుచ్చి, తిరునవ్వేలలో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.56,920 గా ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ప్రతికూల ప్రభావాల నేపథ్యంలో ఇటీవల కాలంలో బంగారం ధరలకురెక్కలు వచ్చాయి. ఇక ఈ ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.